మ్యాగజైన్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

fb.com/vaartha

ఖమ్మం

30-1-2025 గురువారం సంపుటి: 30 సంచిక: 362 పేజీలు: 8+16 వెల: 6.50

epaper.vaartha.com WWW.VAARTHA.COM

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam





శ్రీహరికోట నుంచి బుధవారం ఉదయం ప్రయోగించిన 100వ రాకెట్ జిఎస్ఎల్‌వి-ఎఫ్15

### ఉషోదయాన నింగిలోకి జిఎస్ఎల్‌వి-ఎఫ్15

### కక్ష్యలోకి ప్రవేశించిన ఎన్‌విఎస్-02 ఉపగ్రహం

### శాస్త్రవేత్తలను అభినందించిన రాష్ట్రపతి, ప్రధాని, రాష్ట్రాల సిఎంలు, మంత్రులు

### శతప్రయోగ విజయంతో షార్‌లో అంబరాన్నంటిన సంబురాలు

**శ్రీహరికోట, జనవరి 29 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో మరోచరిత్ర లిఖితమయింది. బుధవారం ఉదయం 6.23 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంనుంచి జిఎస్ఎల్‌వి-ఎఫ్15రాకెట్ విజయవంతంగా రోదశిలోకి దూసుకెళ్లింది. ఇది శ్రీహరికోట నుంచి ప్రయోగించిన 100వ రాకెట్. కేవలం 19నిమిషాల 10 సెకన్లకు >>2



బుధవారం ప్రయాగ్‌రాజ్‌లో చెల్లాచెదురుగా పడిన బాధితులను మోసుకువస్తున్న సహాయక సిబ్బంది

# 'కుంభ్' విషాదం



### మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌కు తరలివచ్చిన కోట్ల మంది

### ఘాట్‌ల వద్ద బారికేడ్లను తన్నుకుంటూ ముందుకు ఉరికిన భక్తులు

### తొక్కిసలాట స్థలంవద్ద చెల్లా చెదురైన బ్యాగ్‌లు, వస్తువులు, దుస్తులు

### ఊపిరందక పడిపోవడంతో పెరుగుతున్న మృతులు

### ప్రధాని దిగ్భ్రాంతి, బాధిత కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ప్రకటించిన యుపి సిఎం ఆదిత్యనాథ్

## తొక్కిసలాటకు 30 మంది బలి

**మహాకుంభ్‌నగర్, (యుపి), జనవరి 29:** ప్రపంచ వ్యాప్తంగా తరలివచ్చి పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న ఈ మహాకుంభ్‌మేళాలో ఘోరం జరిగిపోయింది. మౌని అమావాస్య సందర్భంగా త్రివేణి సంగమంలోనే పవిత్రస్నానంచేయాలని కోట్లాదిమంది భక్తుల మధ్య జరిగిన తొక్కిసలాట 30 మంది ప్రాణాలను బలిగొంది. తొక్కిసలాట జరగకుండా అక్కడ ఏర్పాటుచేసిన బారికేడ్లను దాటుకుని తోసుకుని వచ్చిన భక్తులకు >>2

## వచ్చేనెల పంచాయతి ఎన్నికలు?

### స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లపై నివేదిక సిద్ధం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 29:** సమగ్ర కుల గణన సర్వే విశ్లేషణ కొలిక్కి వచ్చింది. ఫిబ్రవరి 2 నాటికి నివేదిక సమర్పించనున్నట్లు డెడికేటెడ్ కమిషన్ అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. ముసాయిదా నివేదిక రెండు రోజుల్లో ఇవ్వనున్నట్లు వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక అందిన తర్వాతే పంచాయతీ ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లెక్కన పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరి నెలలో జరిగే అవకాశాలున్నాయి. బుధవారం సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డెడికేటెడ్ కమిషన్ నివేదిక అందిన తర్వాత మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. డెడికేటెడ్ కమిషన్ నివేదిక వచ్చిన తర్వాత మంత్రివర్గ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 16 >>2

# ఇంటింటి సర్వే విజయవంతం

### రెండు రోజుల్లో ముసాయిదా రెడీ

### ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి తుది నివేదిక: సిఎం రేవంత్



బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సిఎం రేవంత్, డి.సిఎం భట్టి, మంత్రి ఉత్తమ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 29:** రాష్ట్రంలో విజయవంతంగా పూర్తయిన సమగ్ర కుల గణన పై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ముఖ్యమంత్రి అన్నారు. జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేపై ప్రశంసలు అందుతున్నాయని చెప్పారు. బుధవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్కమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించిన అధికారులు, ఉద్యోగులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కులగణన ప్రక్రియ సామాజిక సాధికారతతో పాటు, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు ఈ గణాంకాలు ఉపయోగపడుతాయని అన్నారు. సర్వే డేటా ఎంట్రీ పూర్తయిందని, ఒకటి రెండు రోజుల్లో ముసాయిదా నివేదికను సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఫిబ్రవరి 2వ తేదీ లోగా కేబినెట్ సబ్ కమిటీకి తుది నివేదికను అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్ 6వ తేదీన రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే 2024) మొదలైంది. అన్ని జిల్లాల్లో డిసెంబర్ మొదటి వారంలో సర్వే పూర్తయింది. ప్రణాళిక విభాగం అధ్వర్యంలో చేపట్టిన ఈ ఇంటింటి సర్వే మహా యజ్ఞంలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు దాదాపు లక్షమందికి పైగా ఉద్యోగులు పాలుపంచుకున్నారు. రాష్ట్రంలోని దాదాపు 1.16 కోట్ల కుటుంబాలను సర్వేకు గుర్తించింది. ఎన్యుమరేటర్లను ఇంటింటికీ పంపించి వివరాలను సేకరించింది. దాదాపు 96 శాతానికి >>2

## 3 ఎమ్మెల్సీ సీట్లకు ఫిబ్రవరి 27న పోలింగ్

### మార్చి 3న ఓట్ల లెక్కింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 29:** తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ బుధవారం విడుదల చేసింది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. అదేరోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. కాగా ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించనున్నారు. దీంతో బుధవారం నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. తెలంగాణలోని రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలుజరగనున్నాయి. తెలంగాణలో వరంగల్-ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇది ఇలా ఉంటే మెదక్ >>2




## 3 ఎమ్మెల్సీ సీట్లకు ఫిబ్రవరి 27న పోలింగ్

>> -నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతం జీవన్ రెడ్డి(కాంగ్రెస్), మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తం రెడ్డి, వరంగల్ - ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సి రెడ్డి కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది. దీంతో ఈ మూడు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నిక ప్రక్రియను మార్చి 8వ తేదీ వరకు పూర్తి చేయాలని ఈసీ స్పష్టం చేసింది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఆయా జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమల్లోకి వచ్చినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. రాష్ట్రంలో హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ మినహా మిగిలిన ఏడు జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది.

**ఎన్నికల షెడ్యూల్ ఇలా..**

నోటిఫికేషన్ విడుదల - ఫిబ్రవరి 3, నామినే షన్ల దాఖలుకు చివరితేదీ - ఫిబ్రవరి 10, నామి నేషన్ల పరిశీలన - ఫిబ్రవరి 11, నామినేషన్ల ఉపసంహారణకు చివరి తేదీ - ఫిబ్రవరి 13, పోలింగ్ - ఫిబ్రవరి 27 (ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు), ఓట్ల లెక్కింపు - మార్చి 3.

# 'కుంభ్' విషాదం



ప్రయాగ్‌రాజ్ ఘాట్‌ల వద్ద బుధవారం బాధితులను మోసుకువస్తున్న సహాయక సిబ్బంది

>> అప్పటికే ఘాట్‌లవద్ద ఉన్న భక్తులపై తాకిడిపెరగడంతో 30మందికిపైగా చనిపోయారు. మరో 90 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పుణ్యస్నానాలకు ఎటువెళ్లాలో కూడా తెలియక కొందరుభక్తుల్లో అయోయమయం నెలకొంది. దీనితో ఎక్కువమంది ఎక్కడ ఉంటే అటువైపే యాత్రీకులంతా అక్కడకు చేరుకున్నారు. తొక్కిసలాటతర్వాత సంఘటన స్థలంలో బ్యాగ్‌ల కుప్పలు, చెల్లాచెదురుగాపడిన భక్తుల దుస్తులు, పాదరక్షలు దర్శనమిచ్చాయి. మౌని అమావాస్యరోజు పుణ్యస్నానం తెల్లవారుఝామునే చేస్తే పాపాలన్నీ హరించుకుపోతాయన్న భక్తుల ప్రగాఢ విశ్వాసమే అందుకు దారితీసింది. పైగా త్రివేణి సంగమంలో స్నానంచేస్తే ఎన్నో జన్మల పుణ్యఫలం లభిస్తుందన్న భావన ఈ ఘోరం సంభవించేందుకు కారణమయింది. కోట్లాదిమందిభక్తులు ఇదేరోజు పవిత్రస్నానంకోసం వస్తే బారికేడ్లు కూడాధ్వంసం అయ్యాయి. దీనితోభక్తులు ఒకరివెంట ఒకరు పరుగులుతీసారు. రద్దీగా ఉండటంతో భక్తులు ఒకరిపై ఒకరు పడిపోవడం, ఒకరినొకరు తోసుకోవడంతో ఈదుర్ఘటన జరిగింది. మంగళ, బుధవారాల్లోనే రోజుకు ఆరుకోట్లమందికి తగ్గకుండా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని యుపి ప్రభుత్వం ప్రకటించింది. ఇదంతా త్రివేణి సంగమం ప్రధాన ఘాటవద్దనే స్నానంచేయాలన్న ప్రగాఢవిశ్వాసమే ఈ ఘోరవిపత్తుకు దారితీసిందని అధికారులుసైతం చెపుతున్నారు. తొక్కిసలాటలో ఊపిరాడకపోవడంవల్లనే అనేకమంది కిందపడిపోయారని, వీరిపైనుంచి భక్తులు వెళ్లిపోవడంతో ఈ విపత్తు సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. దీనికితోడు కుంభ్‌మేళాలో రెండో అమృతస్నానంగా మౌని అమావాస్యకు పేరుంది. దీనితో బుధవారం తెల్లవారకుండానే స్నానంచేయాలన్న తపనతో భక్తులు దూకుడుగా తోసుకువచ్చినట్లు తెలుస్తోంది.

**తొక్కిసలాటలో 30 మంది మృతి, 90 మందికి గాయాలు**

ప్రయాగరాజ్‌లోజరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయారని, మరో 90 మందికి తీవ్ర గాయాలయినట్లు మహాకుంభ్ డిఐజి వైభవ్‌కృష్ణ తెలిపారు. అర్ధరాత్రి దాటిన తర్వాత తెల్లవారకుండానే త్రివేణి సంగమంలో స్నానంచేయాలన్న ఆతృతతో భక్తులు తోసుకువచ్చారని, తోపులాట తొక్కిసలాటగా మారిందని సుమారు 90 మందికిపైగా గాయపడ్డారని డిఐజి చెప్పారు. బుధవారం కుంభమేళాలోకి విఐపిలు ఎవ్వరినీ అనుమతించడంలేదని తెలిపారు. ప్రస్తుతం సాధారణపరిస్థితి ఉందని, ఇతర వివరాలకోం 1920 హెల్ప్‌లైన్ నంబర ఏర్పాటుచేసామన్నారు. మృతులు 30 మందిలో 25 మందిని గుర్తించారన్నారు. తొక్కిసలాటలో మొత్తం 90మందికిపైగా తీవ్రగాయాలపాలయ్యారని, చికిత్సపొందుతుండగానే 30 మంది మరణించారన్నారు. 36 మందికి ఇప్పటికీ చికిత్స అందుతోందని మిగిలిన వారిని వారి ఇళ్లకు పంపించివేసామన్నారు. ఈ ఘోర దుర్ఘటనతో అఖాడాలు మొత్తం తమ అమృతస్నాన్ కార్యక్రమాన్ని వాయిదావేసారు. అఖిలభారతీయ అఖారాపరిషద్ చీఫ్ రవీంద్రపూజారీ మౌని అమావాస్య స్నానం రీషెడ్యూలుచేస్తామన్నారు. ఆతర్వాత నిర్వాణి అఖారా తన పుణ్యస్నానం, ర్యాలీని కూడా నిలిపివేసి సాధుపుంగవులందరినీ రీకాల్‌చేసింది. అలాగే జునా అఖారా కూడా తన పుణ్యస్నానాన్ని రద్దుచేసుకుంది.

**రూ.25 లక్షలుచొప్పున పరిహారం**

కుంభమేళా తొక్కిసలాటలో మృతులకు యుపి ప్రభుత్వం పరిహారంప్రకటించింది. బాధిత కుటుంబాలకు రూ.25 లక్షలచొప్పున పరిహారం ఇస్తుంన్నట్లు సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. జ్యుడిషియల్‌కమిషన్‌వేసి నిర్ణీత వ్యవధిలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని తెలిపారు. అవసరమైతే ప్రధాన కార్యదర్శి, డిజిపి మరోసారి ప్రయాగరాజ్‌ను సందర్శించి సంఘటన దృశ్యాలు, దారితీసిన అంశాలను పరిశీలిస్తారన్నారు. కాగా మృతుల్లో నలుగురు కర్ణాటకలోని బెళగావికి చెందినవారని గుర్తించారు. ఇద్దరు తల్లీకూతుళ్లుకాగా, మరో ఇద్దరు శెట్టి గల్లి, శివాజీనగర్‌కు చెందినవారనినిర్ధారించారు. మృతదేహాలు తెచ్చేందుకు సీనియర్ అధికారుల బృందాన్ని పంపించామని బెళగావి ఎమ్మెల్యే ఆసిఫ్ సియాత్ వెల్లడించారు. బాధిత కుటుంబాలకు రూ.2 లక్షలచొప్పున కర్ణాటక ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. బెళగావినుంచి సుమారు 300 మందికిపైగా కుంభమేళాకు వెళ్లినట్లు అధికారులు చెపుతున్నారు. కాగా కుంభ్‌మేళా స్థలంలో సుమారు 40కిపైగా అంబులెన్స్‌లు రోగులకు సేవలందిస్తున్నాయి. గాయపడినవారిని మృతులను ఆసుపత్రులకు చేరవేస్తున్నాయి. ఘాట్‌లలో ఉన్న భక్తులందరూ వెంటనే అక్కడినుంచి ఖాళీచేయాలని మైకుల్లోప్రకటించారు. అధికారులు కూడా దగ్గరుండి వారిని వెనక్కిరప్పిస్తున్నారు. ఈ రెండురోజుల్లోనే సుమారు పదికోట్లకుపైగా భక్తులు స్నానమాచరించారని అదికారులు అంచనావేసారు.

**ప్రధానిమోడీ సంతాపం**

ప్రయాగరాజ్‌లో జరిగిన ఘోరసంఘటనపై ప్రధానిమోడీ విచారం వ్యక్తంచేసారు. అంతేకాకుండా వెంటనే సీఎం యోగితో ఫోన్‌లోసంభాషించారు. ప్రతి గంటకు ప్రధాని పరిస్థితిని సమీక్షిస్తూ ఉన్నారనియుపి ప్రభుత్వం వెల్లడించింది. ఉదయంనుంచి మూడుసార్లుసీఎంతో మాట్లాడారని, పరిస్థితిసాధారణస్థితికి వచ్చేంతవరకూ యుపి అధికారులతోమోడీ మాట్లాడుతూనే ఉన్నారని యుపి యంత్రాంగంప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 30-01-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
శుక్ల పాడ్యమి సా.4.11
శ్రవణం ఉ.7.14
వర్జ్యం ఉ.11.00-12.31
దు.ఉ.10.35-11.20, 2) మ.3.07-3.52
శుభసమయం : ఉ.8.30-9.15, సా.3.50-4.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సభ్యులతో సఖ్యత. ప్రయాణాలు లాభిస్తాయి. కొత్త పనులు చేపడతారు.

**వృషభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. ఒక సంఘటన ఆశ్చర్య పరుస్తుంది. ఇంటా బయటా అనుకూలం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి. ఆరోగ్య సమస్యలు చికాకుపెడతాయి.

**కర్కాటకం :** ఆదాయం పెరుగుతుంది. వ్యవహారాలలో పురోగతి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం:** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు.

**కన్య :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అనారోగ్యం, ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** వాహనయోగం. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**మకరం:** శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** ప్రయాణాలు ముందుకు సాగవు. ఆలోచనలు కలిసి రావు. అనారోగ్యం, ఔషధ సేవనం.

**మీనం:** ఆదాయం కంటే ఖర్చులు అధికంగా ఉంటాయి. ఇంటా బయటా ప్రోత్సాహం. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇండ్లు, రేషన్ కార్డులను

# అర్హులైన అందరికి వెంటనే మంజూరు చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాసిన కేంద్ర మంత్రి బండిసంజయ్

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అర్హులందరికీ రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇండ్లు, రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ మేరకు బహిరంగ లేఖ రాసారు. రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ రైతుభరోసా, ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలను జనవరి 26 నుండి అమలు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం అందులో 3 శాతం మందికి కూడా లబ్ధి చేకూర్చకపోవడం అత్యంత బాధాకరం. రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో యేటా 20 వేల కోట్ల రూపాయలను జమ చేస్తామని స్వయంగా హామీ ఇచ్చారన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని 10 లక్షల మంది వ్యవసాయ కూలీల కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో ప్రతి యేటా 12 వేల రూపాయల చొప్పున జమచేస్తామని బహిరంగ సభల్లోనే భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కొత్తగా 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా సన్నబియ్యం కూడా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా ఈ యేడాది నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. ఇవన్నీ జనవరి 26 నుండే అమలు చేస్తామని, ఈ నెలాఖరుకల్లా ఆయా రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులను కూడా జమ చేస్తామని వాగ్దానం చేశారు. కానీ మీరు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేకపోయారు. రాష్ట్రంలో 12,991 గ్రామ పంచాయతీలుండగా, మండలానికి ఒక గ్రామం చొప్పున 561 గ్రామాలను మాత్రమే ఎంపిక చేసి నాలుగు పథకాల లబ్ధి దారులను గుర్తించి వాటికి సంబంధించి మంజూరు పథకాలను మంజూరు చేయడం విస్మయం కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల మంది అర్హులైన రైతులుంటే, నేటి వరకు 4,41,911 మంది రైతుల ఖాతాల్లోనే ఎకరాకు రూ.6 వేల చొప్పున జమ చేయడం బాధాకరం. అట్లాగే వ్యవసాయ భూమిలేని 10 లక్షల మంది కూలీల కుటుంబాల బ్యాంకుల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చిన మీరు నేటి వరకు 20 వేల 336 మంది ఖాతాల్లోనే డబ్బులు జమ చేశారు. మిగిలిన 9 లక్షల 79 వేల మందికిపైగా కూలీలకు రైతు భరోసా పైసలే ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటి వరకు 42 వేల 267 మందిని మాత్రమే గుర్తించడం విస్మయం కలిగిస్తుందన్నారు. అంటే 99 శాతం మంది అర్హులకు నేటికీ రేషన్ కార్డులు అందలేదని మీ గణాంకాలు చెబుతున్నాయి. అట్లాగే రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల కోసం అందిన 70 లక్షలకు పైగా దరఖాస్తుల్లో దాదాపు 40 లక్షల మంది పేదలు ఇండ్లకు అర్హులని తేలింది. వీటిలో గ్రేటర్ హైదరాబాద్ లో 10 లక్షల కుటుంబాలకు, ఇతర ప్రాంతాల్లో 30 లక్షల కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం, నేటి వరకు 72 వేల 406 మందికి మాత్రమే ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. మొత్తంగా పై నాలుగు పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అర్హులుగా తేల్చిన కుటుంబాల్లో 3 శాతం మందికి కూడా నేటి వరకు లబ్ధి చేకూర్చకపోవడం సిగ్గు చేటు. స్వాతంత్రం వచ్చిన తొలినాళ్లలో ముఖ్య మంత్రులు ప్రజలకు ఒక మాట ఇచ్చారంటే అదే శాసనంగా అమలయ్యేది. కానీ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక సిఎం పదవి చేపట్టిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గానీ, ప్రస్తుత ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మీరు గాని ఏనాడూ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోవడం బాధాకరం. ఈ విషయంలో మీరు అనుసరిస్తున్న వైఖరి ముఖ్యమంత్రి పదవికే కళంకం తెచ్చేదిగా ఉంది. సిఎం హోదాలో ఉంటూ మీరు ఇస్తున్న హామీలనే అమలు చేయలేకపోతే, మీ ఆధ్వర్యంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీ తనంతో పనిచేయగలరో ఒకసారి ఆలోచించాలన్నారు. మీ తప్పుడు హామీలను నమ్మి అవి అమలు కాక తెలంగాణ ప్రజలు తీరని ఆవేదనతో ఉన్నారు. పైగా ముఖ్యమంత్రి హోదాలో ఇచ్చిన మాటను తప్పడమంటే మొత్తం తెలంగాణ సమాజాన్నే పలుచన చేయడమే అవుతుందని గుర్తుంచుకోవాలి. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చినా నేటికీ వాటిని అమలు చేయడంలో మీరు దారుణంగా విఫలమయ్యారు. ఆశ్చర్యపోయే విషయాలు ఏమిటంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024-25) ఇండ్ల నిర్మాణం కోసం రాష్ట్రబడ్జెట్ లో రూ.7 వేల కోట్లకుపైగా నిధులు కేటాయించిన ప్రభుత్వం నేటికీ అందులో నయాపైసా ఖర్చు చేయలేదు. ఒక్కటంటే ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హామీలకు, ఆచరణకు పొంతన లేదని, ముఖ్యమంత్రిగా మీరు ఇచ్చిన హామీలన్నీ డొల్ల అని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలో మీరే ఆలోచించాలన్నారు. ఈ విషయంలో మీరు వ్యవహరిస్తున్న తీరు మీకు ముఖ్యమంత్రి పదవికి ఏ మాత్రం వన్నె తెచ్చేది కాదని, ఇకనైనా మీరు 6 గ్యారంటీలతోపాటు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. అట్లాగే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇండ్లను అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈనెలాఖరులోగా అందించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నాం. అట్లాగే లేనిపక్షంలో ప్రజా తిరుగుబాటు తప్పదని, జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని బహిరంగ లేఖలో బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.

# టిటిడి తరహాలో యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డు

## గుట్ట పవిత్రత కాపాడేలా చర్యలు

### భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విధివిధానాల రూపకల్పన: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి29:** తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) తరహాలోనే యాదగిరి గుట్ట దేవస్థానం బోర్డు ఏర్పాటుకు వేగంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ధర్మకర్తల మండలి ఏర్పాటుకు రూపొందించిన ముసాయిదాలో పలు మార్పులను సీఎం సూచించారు. యాదగిరిగుట్ట బోర్డు నియామకపు నిబంధనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. తిరుమలలో మాదిరే యాదగిరిగుట్ట ఆలయం సమీపంలో రాజకీయాలకు తావులేకుండా చూడాలని, ఆలయ పవిత్రత కు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. ధర్మకర్తల మండలి నియామకంతో పాటు ఆలయం తరఫున చేపట్టాల్సిన పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలపై ముసాయిదాలో పేర్కొన్న నిబంధనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు మార్పులు సూచించారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




బుధవారం ఢిల్లీలోని కర్తార్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# ఇంటింటి సర్వే విజయవంతం

>> పైగా కుటుంబాల వివరాలను సర్వే బృందాలు విజయవంతంగా సేకరించాయి. వీటికి సంబంధించిన డేటా ఎంట్రీని పూర్తి చేశాయి. కొన్ని చోట్ల కుటుంబాలు సర్వేకు నిరాకరించటం, కొన్ని ఇండ్లకు తాళాలు ఉండటం, కొన్ని కుటుంబాలు అందుబాటులో లేకపోవటం తదితర కారణాలతో కొన్ని కుటుంబాలు సర్వేలో పాలుపంచుకోలేదదని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. రికార్డు వేగంతో కుల గణఅధికారం చేపట్టిన రెండు నెలల్లోనే ఫిబ్రవరి 4వ తేదీన సీఎం నేతృత్వంలో భేటీ అయిన రాష్ట్ర మంత్రివర్గం ఇంటింటి సర్వే ద్వారా కుల గణన చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 16వ తేదీన ఈ సర్వే చేపట్టేందుకు అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం చేసింది. సెప్టెంబర్ 12వ తేదీన ఇంటింటి సర్వే కుల గణన చేపట్టేందుకు అవసరమైన విధి విధానాలను ఖరారు చేసేందుకు ప్రభుత్వం కేబినేట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సారథ్యంలో ఆరుగురు మంత్రులతో ఏర్పాటయిన సబ్ కమిటీ వివిధ దఫాలుగా సమావేశమైంది. అక్టోబర్ 9వ తేదీన మంత్రి వర్గ ఉపసంఘం ఇచ్చిన సిఫారసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన పేరిట సర్వే చేపట్టాలని, ప్రణాళిక విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా నియమించారు. అక్టోబర్ 10వ తేదీన ప్రణాళిక విభాగం సర్వేకు సంబంధించిన పూర్తి విధి విధానాలతో జీవో నెం.18 జారీ చేసింది.

# వచ్చేనెల పంచాయతి ఎన్నికలు?

>> లక్షల 14 వేల 349 నివాసాల్లో సర్వే చేశారు. నవంబరు 9 నుంచి సుమారు 87వేల మంది 76 ప్రశ్నలతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల సంబ అధ్యయనం చేశారు. కుటుంబ సభ్యుల వారీగా విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం, భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తులు, పొందిన రిజర్వేషన్ ప్రయోజనాలు సంక్షేమ పథకాల లబ్ధి, తీసుకున్న రుణాలు తదితర వివరాలు సేకరించారు. రాష్ట్ర ప్రణాళిక విభాగం చేపట్టిన సమగ్ర సర్వేలో తేలిన గణాంకాలను విశ్లేషించిన డెడికేటెడ్ కమిషన్ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై నివేదిక సిద్ధం చేసింది. రాష్ట్రంలో బీసీలు సుమారు 55 శాతం ఉన్నట్లుగా సర్వేలో తేలినట్లు సమాచారం. పంచాయతీ ఎన్నికలపై బుధవారం సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో అధికారులు వివరాలు తెలిపారు. రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ముఖ్యమంత్రి అన్నారు. సామాజిక సాధికారతతో పాటు ఈ సర్వే భవిష్యత్తులో బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులసర్వేపై జాతీయ స్థాయిలో ప్రశంసలు వస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటీ 16 లక్షల నివాసాల్లో సర్వే చేశారు. కుటుంబ సభ్యుల వారీగా విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం, భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తులు, పొందిన రిజర్వేషన్ ప్రయోజనాలు సంక్షేమ పథకాల లబ్ధి, తీసుకున్న రుణాలు తదితర వివరాలు సేకరించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ ఈ గణాంకాలను వినియోగించుకోనుంది.

# 100వ ప్రయోగం సక్సెస్

>> మూడు దశల రాకెట్ వడివడిగా అంతరిక్ష కక్ష్యకు చేరుకుంది. భారతీయ నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-02ను కక్ష్యలో విడిచిపెట్టింది. ఇస్రో ఛైర్మన్‌గా ఈ ఏడాది ప్రారంభంలోనే బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు వచ్చీరాగానే ఘన విజయం దక్కింది. రాకెట్ ప్రయోగం విజయవంతమైన తర్వాత శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో కొందరు నారాయణన్‌ను కౌగిలింతలు, కరచలనాలతో అభినందించారు. ఉబ్బితబ్బిబ్బయిన ఛైర్మన్ అక్కడి నుంచే మాట్లాడారు.

**నావిగేషన్ సేవలకు మరింత ఊపు**

శ్రీహరికోట నుంచి బుధవారం అంతరిక్ష కక్ష్యకు చేరిన ఎన్‌విఎస్-02 ఉపగ్రహం భారత స్వదేశీ నావిగేషన్ వ్యవస్థకు ఉపయోగపడనుంది. భూ, జల, వాయు మార్గాలలో వాహన చోదకులకు దిక్సూచిగా ఈ నావిక్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగిస్తోంది. ప్రస్తుతానికి ఇటువంటి ఉపగ్రహాలు అంతరిక్షంలో పనిచేస్తున్నాయి. ఎన్‌విఎస్-02 కూడా ఈ జాబితాలో చేరనుంది. ఈ ఉపగ్రహం నావిక్ రెండోతరం ఉపగ్రహం. 2250 కిలోల బరువు ఉన్న ఇది పదేళ్ల పాటు దేశానికి సేవలు అందించనుంది. మూడు కిలోవాట్ల శక్తి నిర్వహణ సామర్థ్యంతో ఎల్1, ఎల్5, ఎస్ బ్యాండ్లలో నావిగేషన్ పేలోడ్లు సి-బ్యాండ్లు ఇందులో ఉన్నాయి. ఎన్‌విఎస్-02 ఉపగ్రహాన్ని బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్లో రూపొందించి షార్‌కు తీసుకొచ్చి ప్రయోగించారు. థర్మావాక్, డైనమిక్ టెస్టింగ్ వంటి కఠినమైన పరీక్షలు నిర్వహించారు. ఈ ఉపగ్రహం స్వదేశీ అనుగడియారాలను కలిగి ఉండటం ద్వారా సమయ ఖచ్చితత్వాన్ని మెరుగుపరుస్తుంది. గతంలో 2023 మే 29న ప్రయోగించిన ఎన్‌విఎస్-01 ఉపగ్రహం ఆధారంగా ఈ ఎన్‌విఎస్-02ను మరింత అభివృద్ధి చేశారు. ఈ ఉపగ్రహాన్ని మోసుకెళ్లిన జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ ఈ సిరీస్‌లో 15వ ప్రయోగం. పూర్తి స్వదేశీ క్రయోజనిక్ దశను కలిగిన 11వ ప్రయోగం. స్వచ్ఛంగా ఇది పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన 8వ రాకెట్.

**ఖచ్చితమైన కక్ష్యలోకి ఉపగ్రహం : వి.నారాయణన్**

బుధవారం ఉదయం ఇస్రో మరచిపోలేని రోజుగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. 100వ రాకెట్ ప్రయోగాన్ని ఇంత విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. ఖచ్చితమైన కక్ష్యలో ఈ ఉపగ్రహం ప్రవేశించిందని ఆయన చెప్పారు. ఇస్రో 1979 లో సతీష్‌ధవన్ ఛైర్మన్‌గా ఎపిజె అబ్దుల్ కలామ్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా తొలి ఎస్ఎల్‌విని ఇదే శ్రీహరికోట నుంచి ప్రయోగించామని గుర్తు చేశారు. మళ్లీ 2025 జనవరి 29న 100వ రాకెట్ జిఎస్ఎల్‌వి-ఎఫ్15ను తాను ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ప్రయోగించడం మరచిపోలేనిదన్నారు. ఈ ప్రయోగ వీక్షణకు నలుగురు ఇస్రో మాజీ ఛైర్మన్లు సోమనాథ్, శివన్, కిరణ్‌కుమార్, రాధాకృష్ణన్ హాజరు కావడం తనకు మరింత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. విక్రమ్ సారాభాయ్ నుంచి ఇప్పటిదాకా ఎందరో శాస్త్రవేత్తలు ఇస్రో అభివృద్ధికి బాటలు వేశారని చెప్పారు. ఆరుజనరేషన్ రాకెట్లను మనంచేశామని నారాయణన్ అన్నారు. ప్రస్తుతం కూడా పిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి, ఎల్‌విఎం3, ఎస్ఎస్ఎల్‌వి సిరీస్‌లు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. 100 రాకెట్ల ద్వారా 546 శాటిలైట్లను పంపించామని, వీటిలో 433 విదేశీ ఉపగ్రహాలు ఉన్నాయన్నారు. మూడుమార్లు చంద్రయాన్ ప్రయోగాలు చేపట్టామని, మూడవ ప్రయోగం చంద్రుని దక్షిణధ్రువంపై సగర్వంగా భారత జెండాను ఎగురవేసిందన్నారు. స్మార్ట్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య-ఎల్1, ఎస్ఆర్ఇ, ఒకేరాకెట్‌తో 104 ఉపగ్రహాలు ప్రయోగించడం ఇస్రో సాధించిన ఘన విజయాలని ఆయన పేర్కొన్నారు. త్వరలో శ్రీహరికోట నుంచి గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ పరిశోధనలు, కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. వీనస్‌తో పాటు చంద్రయాన్-4 ప్రయోగాలు చేపడతామన్నారు.

**శాస్త్రవేత్తలకు జేజేలు**

ఇస్రో శాస్త్రవేత్తలకు బుధవారం దేశంలోని ప్రముఖులు, ప్రజలు కూడా జేజేలు పలికారు. 100వ ప్రయోగాన్ని విజయవంతం చేయడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ, పలువురు కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభినందించారు. 100 సంఖ్యకు చేరుకోవడానికి ప్రధాన భూమిక పోషించిన శ్రీహరికోటలోని శాస్త్రవేత్తలు కూడా సంబరాలు జరుపుకున్నారు. ఒకేచోటు నుంచి కేవలం రెండు ప్రయోగ వేదికల ద్వారా గత 46 ఏళ్లలో 100 రాకెట్లు ప్రయోగించడంతో శ్రీహరికోట పేరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా మార్మోగింది. మంచును సైతం లెక్కచేయకుండా బుధవారం తెల్లవారుజాము నుంచే వీక్షకుల గ్యాలరీలో సందర్శకులు సందడి చేశారు. పలు పాఠశాలల పిల్లలు జాతీయ జెండాలు చేతబట్టి 100వ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించి విజయం సాధించిన తర్వాత కేరింతలు కొట్టారు.

## సంక్లిష్ట ఖనిజనరుల మిషన్‌కు కేంద్రం ఆమోదం

### రూ.16,300 కోట్లతో అమలుకు వస్తున్న కొత్త మిషన్

**న్యూఢిల్లీ, జనవరి 29:** సంక్లిష్టమైన ఖణిజవనరుల రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా నేషనల్‌క్రిటికల్‌మినరల్ మిషన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్రవేసింది. రూ.16,300 కోట్ల వ్యయంతో ఈమిషన్‌ను అమలుచేయనుంది. మనదేశంలో ఆఫ్‌షోర్ ప్రదేశాల్లో కీలకమైన ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడమే లక్ష్యంగాఈ మిషన్‌నుచేపట్టనుంది. ప్రధాని నరేంద్రమోడీ ద్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఆర్థికవ్యవహారాల కమిటీ సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాలను కేంద్ర సమాచార మంత్రి అశ్వినివైష్ణవ్‌వెల్లడించారు. అరుదైన ఖణిజాల దిగుమతులపై ఆధారపడతాన్ని తగ్గించడం ఈరంగంలో స్వావలంబనను సాధించడమే ఈ మిషన్ లక్ష్యం అన్నారు. దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలతో పాటు ప్రైవేటు కంపెనీలు ఈ తరహా వనరులు అధికంగా ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచడంతోపాటు దేశీయంగా అరుదైన ఖనిజనిల్వల్ని అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు సిహెచ్‌వి మొలాసిస్ నుంచి ఉత్పత్తిచేసే ఇథనాల్‌ధర లీటర్‌కు రూ.56.28 నుంచి రూ.57.97కు పెంచేందుకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడించారు. అలాగే బి, హెవి మలాసిస్‌నుంచి ఉత్పత్తిచేసే ఇథనాల్, చెరకురం చక్కెన చక్కెర సిరప్ నుంచి ఉత్పత్తిచేసే ఇథనాల్‌ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులుచేయలేదన్నారు. పెట్రోల్ లో ఇథనాల్‌ను కలపాలన్న లక్ష్యానికి అనుగుణంగానేఈనిర్ణయంతీసుకున్నట్లు తెలుస్తోంది.

## కుంభమేళాలో తొక్కిసలాట ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి29:** ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం, ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం ఆదుకోవాలని, గాయపడినవారికి సరైన వైద్యం అందించాలని కోరారు. రాష్ట్రం నుంచి అవసరమైన సాయం అందించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం తెలిపారు.

# ప్రజా పోరాటాలతో ముందుకు సాగుతాం

**బిజెపి మతోన్మాదాన్ని లౌకికశక్తులతో ఐక్యంగా అడ్డుకుంటాం**

**కాంగ్రెస్ హామీల అమలుపై ఉద్యమాలతోనే సమాధానం చెబుతాం**

**సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**




బుధవారం హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం తెలంగాణ కార్యదర్శి జాన్ వెస్లీ

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సొంతంగా బలపడేందుకు ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీ తెలిపారు. దేశంతోపాటు, రాష్ట్రంలోనూ బీజేపీ మతోన్మాదంతో ముందుకు పోవాలని చూస్తోందని దానిని అడ్డుకునేందుకు లౌకిక శక్తులతో కలిసి ఐక్యంగా అడ్డుకుంటామన్నారు. అలాగే కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు ఉద్యమాలతోనే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. సీపీఎం రాష్ట్ర మహాసభల్లో నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీ బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో మాజీ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతి, మల్లు లక్ష్మి, టి సాగర్, బండారు రవికుమార్, మాజీ ఎమ్మెల్యే చెరుపల్లి సీతారాములతో కలిసి మీడియాతో మాట్లాడారు. నాలుగు రోజులపాటు సంగారెడ్డిలో జరిగిన పార్టీ మహాసభల్లో 49 అంశాలపై తీర్మానాలు చేసినట్లు జాన్ వెస్లీ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావ డానికి అనేక హామీలను ఇచ్చిందని.. వాటిని అమలు చేయాలని.. అలాగే ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం తాము తప్పకుండా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తాము రాష్ట్రంలో సొంతంగా ఎదగ డానికి ప్రజా సమస్యలపై మిలిటెంట్ పోరాటాలను చేస్తామని తెలిపారు. అదే సమయంలో వామపక్ష ఐక్యతతో ఉమ్మడి పోరాటాలను చేస్తామని తెలిపారు. దేశంతోపాటు రాష్ట్రంలోనూ బీజేపీ మతోన్మాద చర్యలతో తమ బలం పెంచుకోవడానికి చూస్తోందన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీని అడ్డుకునేందుకు తమ వంతు ప్రయత్నిస్తూనే లౌకిక శక్తులతో ఐక్యంగా వారి పెరుగుదలను అడ్డుకుంటా మన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ బలం మేరకు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అయితే ఎన్నికల షెడ్యూల్ ఇంకా వెలువడలేదని, వచ్చాక.. తదనుగుణంగా తమ పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. అలాగే గద్దరికి పద్మశ్రీ అవార్డు ఇవ్వడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించారు. పద్మశ్రీ అవార్డులు ఇచ్చేది బీజేపీ కాదని.. బండి సంజయ్ నోటికొచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వామపక్ష భావజాలం ఉన్న అర్బన్ నక్సలైట్లను అంతం చేస్తామని అన్న వ్యాఖ్యలపై సైతం జాన్ వెస్లీ స్పందించారు. అమిత్ షా లాంటి వాళ్లను తొక్కుకుంటూ జనాలు తమను కాపాల్సింది సాధించుకుంటారని తెలిపారు. వామపక్షాలు ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగాలని చాలా మంది కోరుకుంటున్నారని అందుకోసం సీపీఎం సైతం తమ వంతు ప్రయత్నం చేస్తుందని జాన్ వెస్లీ స్పష్టం చేశారు. వివిధ సామాజిక తరగతులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఎసీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చయ్యేలా ఉద్యమిస్తామన్నారు.

## రాధాకిషన్‌రావు మధ్యంతర బెయిల్‌పై ముగిసిన వాదనలు

**తీర్పు రిజర్వుచేసిన హైకోర్టు**

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణ చంచల్‌గూడ జైల్లో ఉన్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు మధ్యంతర బెయిల్‌పై హైకోర్టులో బుధవారం వాదనలు ముగిశాయి. అనారోగ్య కారణాలతో రాధాకిషన్ రావు మధ్యంతర బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా దీనిపై పోలీసుల తరపున్యాయ వాది అభ్యంతరంతెలిపారు. రాధాకిషన్ రావు తరపు న్యాయ వాది తన క్లయింట్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వడంవల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. దీనిపై ఫిబ్రవరి మూడవ తేదీకి విచారణ వాయిదా వేసింది.

## వాష్‌రూమ్‌లు, హోటళ్లు, షాపింగ్ మాల్స్‌లో రహస్య కెమెరాలు

**కెమెరాల క్రయ విక్రయాలను నియంత్రించండి: హైకోర్టులో పిల్ దాఖలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి29:** రహస్య కెమెరాల విక్రయంపై తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన(పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్) పిటీషన్ దాఖలైంది. రహస్య కెమెరాల విక్రయాన్ని సవాలు చేస్తూ హైదరాబాద్ హామ్స్ సొసైటీ వ్యవస్థాపకురాలు వరలక్ష్మి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్,జస్టిస్ రేణుకలతో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. సిక్రెట్ కెమెరాలను మార్కెట్, ఆన్‌లైన్‌లో నేరుగా విక్రయిస్తున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. కొంతమంది వాటిని వాష్‌రూమ్‌లు, హోటళ్లు, షాపింగ్ మాల్స్‌లో, ఎక్స్‌రే గదుల్లో అమర్చుతున్నారని, ఈ కెమెరాల క్రయవిక్రయాలపై ఎలాంటి విధివిధానాలు లేవని, దీనివల్ల విచ్చలవిడిగా దుర్వినియోగం జరుగుతోందని పిటీషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వెంటనే విచారణ జరిపి రహస్య కెమెరాల క్రయ,విక్రయాలను నియంత్రించ దానికి ఆదేశాలు జారీచేయాలని కోరారు. ప్రతి వాదులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను పిటిషన్‌లో చేర్చారు. రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలుచేయగా, కేంద్రం తరపు న్యాయవాది సమయం కావాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈఅంశంపై ఇప్పటికే ఆలస్యమైందని దీనిపై తుదివాదనలు విని తగిన ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఫిబ్రవరి 28వ తేదీ లోపు కౌంటర్ దాఖలు చేయడానికి కేంద్రం తరపు న్యాయవాదికి ప్రధానన్యాయమూర్తి ధర్మాసనం చివరి అవకాశం ఇచ్చింది. తదుపరి విచారణను మార్చి 30వ తేదీకి వాయిదా వేసింది.

# ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతోన్న ముఠా గుట్టురట్టు

**వివరాలు వెల్లడించిన నగర పోలీస్‌కమిషనర్ సివి ఆనంద్**



**హైదరాబాద్ (పంజగుట్ట), జనవరి29 ప్రభాత వార్త:** అమాయకులను టార్గెట్ చేసుకుని ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి ఎనిమిది రాష్ట్రాల్లో ఈ ఆపరేషన్ జరిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. బుధవారం హైదరా బాద్‌లో సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మొత్తం ఐదువందలకు పైగా కేసులు నమోదు కాగా.. వాటిలో తెలంగాణలో డెబ్బయి నాలుగు కేసులు.. హైదరాబాద్‌లో ముప్పయి మూడు కేసులు నమోదు అయినట్లు వివరించారు. ఈ ఆన్‌లైన్ మోసాల కారణంగా రూ. ఎనభై ఎనిమిద కోట్లకు పైగా బాధితులకు నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ఈ కేసుల్లో మొత్తం రూ. దాదాపు రెండుకోట్ల కు పైగా ఫ్రీజ్ చేశామని వెల్లడించారు. ఈ కేసులో ముగ్గురు కీలక సూత్రదారులు ఉన్నారన్నారు. బైకి చెందిన చెందిన జూనైద్ నగదును.. క్రిప్టో కరెన్సికి మారుస్తున్నాడని వివరించారు. ఆ క్రమంలో డిజిటల్ అరెస్ట్ కేసులో ఇద్దరు వైద్యులు మోసపోయారని విశదీకరించారు. చీఫ్ జస్టిస్ సుప్రీంకోర్టు పేరుతో ఫేక్ ఆర్డర్ తయారు చేశారన్నారు. అలాగే మీ కేసు క్లోజ్ చేస్తాం నగదు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేయడంతో.. మూడు కోట్ల ఎఫ్‌డీలను నిందితులకు చెల్లించారని తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇక ఈ వ్యవ హారంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సైతం సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి అన్ని బ్యాంకులకు సంబం ధించిన ఉన్నతాధికారులు సైతం హాజరయ్యా రని వివరించారు. అయితే సైబర్ క్రైం అరిక ట్టడంలో కీలక పాత్ర పోషించాలని బ్యాంకు ఆధికారులకు ఆయన సూచించారు. దీనిపై ఓ కమిటీ ఏర్పాటు చేశామని.. ఆ నివేదిక అందజేసిన వెంటనే చర్యలు చేపడతామని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఇక నిందితులు మూడు రకాల సైబర్ క్రైమ్‌కు పాల్పడ్డారని వివరించారు. ఇందులో యాభైరెండు మంది నిందితులతు ప్రమేయం ఉందన్నారు. అలాగే ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను సైతం అరెస్ట్ చేశామని చెప్పారు. ఫేస్ బుక్ బ్రౌజింగ్‌తో పాటు వాట్సప్ గ్రూప్ ద్వారా నిందితులు ఆకర్షిస్తున్నారన్నారు. ఓ వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని రూ. తొంభై మూడు లక్షల ట్రేడింగ్ ఫ్రాడ్ చేశారన్నారు. మరో బాధితుడు అయితే.. రూ.రెండు లక్షల మేర విడతల వారీగా నగదు కోల్పో యాడన్నారు. అనీషా యాప్ ద్వారా వాట్సప్ గ్రూప్‌లో ఇన్వెస్ట్ చేసి మోస పోయాడరన్నారు. మ్యూల్ అకౌంట్ ఓపెన్ చేసి.. బ్యాంకు అధికారుల సహకారంతో ఫ్రాడ్ చేస్తున్నారని చప్పారు. గుర్తు తెలియని యాప్స్, గ్రూప్స్‌లో చేరవద్దంటూ ప్రజలకు సీవీ ఆనంద్ సూచించారు. ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్‌తో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# సీపీఎస్ రద్దు కోసం పోరాటం

**బీజేపీ కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య**

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పించన్ స్కీమ్ (సీపీఎస్) విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసే వరకూ పోరాటం చేస్తానని కరీంనగర్–ఆదిలాబాద్ –నిజామాబాద్ –మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్ రద్దు చేసి.. ఓపీఎస్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీన స్థానం నుంచి బీజేపీ తరపున పోటీ చేస్తున్న మల్క కొమురయ్యకి కాంట్రి బ్యూటరీ పింఛన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీసీపీఎస్ఈఏ) తమ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల కృష్ణ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ భాస్కర్ తెలిపారు. సోమవారం తమ సంఘం తరపున మద్దతు లేఖను కొమురయ్యకి అందించారు. సీపీఎస్ ఉద్యోగులంతా మల్క కొమురయ్యకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులకి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత సీపీఎస్ రద్దు కోసం పోరాడాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్త యిందని.. ఇప్పటికీ ఆ హామీని నిలబెట్టుకోలేదని ముల్క కొమురయ్య విమర్శించారు. సీపీఎస్ విధానం రద్దు చేసుకునే అవకాశం రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చిందని గుర్తు చేశారు. ఉద్యోగుల జీవితాలకు భద్రత లేని సీపీఎస్ విధానం రద్దు చేయాలని.. లేకపోతే ఎంతటి పోరా టానికైనా సిద్దంగా ఉంటానని స్పష్టం చేశారు.

# కృత్రిమ మేధతో ఇందిరమ్మ ఇండ్ల పథకం



**మంజూరైన ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి**

**ఇందిరమ్మ ఇండ్ల సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి29:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎలాంటి అక్రమాలకు, అవినీతికి తావులేకుండా లబ్ధిదారులకు మేలు చేకూరేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో బుధవారం మంత్రి... అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లబ్దిదారుల ఎంపిక నుండి ఇండ్ల నిర్మాణం పూర్తయ్యే వరకూ కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఎఐ) వాడుకోవాలని నిర్ణయిం చినట్లు వెల్లడించారు. పారదర్శకంగా లబ్దిదా రుల ఎంపిక చేపట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక యాప్‌ను రూపొందించి సర్వే నిర్వహించడం జరిగిందని ఇండ్ల నిర్మాణం, చెల్లింపులలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రోజువారీగా ఇండ్ల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేలా ఏఐని ఉపయోగించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. నిజమైన నిరుపేదలను గుర్తించేందుకు అత్యాధునిక సాంకేతిక విధానాలను అమలు చేస్తున్నామన్నారు. మొబైల్ యాప్ ద్వారా నిర్వహించిన సర్వే వివరాలను క్లౌడ్ ఆధారిత కృత్రిమ మేధస్సు (ఎ.ఐ) టెక్నాలజీతో సరిపోలుస్తూ అనర్హులను గుర్తించి అర్హులను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నాలుగు దశల్లో చెల్లింపులు చేస్తామని, ఈ చెల్లింపుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు చెల్లించేలా ఏఐ టెక్నాలజిని వాడుకోవాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. రాజకీయ ప్రమేయానికి తావు లేకుండా, ఇతర ప్రభావిత విభాగాల జోక్యం లేకుండా లబ్దిదారుల ఎంపిక జరిగేలా ఈ విధానాలు సహకరిస్తాయని, అనర్హులు ఎవరైనా ఉంటే పూర్తిగా గుర్తించే అవకాశాలు ఈ నూతన సాంకేతిక విధానం వలన సాధ్యపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన 4 ప్రతిష్టాత్మక పథకాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ఒకటి. దీనిలో తొలి విడతగా నివాస స్థలం కలిగిన 72 వేల మంది లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందని, ఈ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తొలివిడత ఇండ్ల మంజూరులో అత్యంత నిరుపేదలు, వికలాంగులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## చికాగోలో ప్రమాదం: హైదరాబాద్ వాసి మృతి

**హైదరాబాద్ (పంజగుట్ట),జనవరి 29ప్రభాతవార్త:** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన వాజిద్ అనే యువ కుడు మృతి చెందాడు. నగరంలోని ఖైరతాబాద్ ఎంఎస్ మక్తాకు చెం దిన మహమ్మద్ వాజిద్ ఉన్నత చదువుల కోసం నాలుగేళ్ల క్రితం అమె రికాకు వెళ్లాడు. భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం చికాగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వాజిద్ మృతి చెందాడు. వాజిద్ మృతిపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వాజిద్ గతంలో కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ డివిజన్ యువజన నాయకుడిగా పని చేశాడు. ఎన్నారై కాంగ్రెస్ మైనార్టీ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. సికింద్రాబాద్ ఎంపీ అనిల్ కుమార్, పలువురు నాయకులు అతని కుటుంబాన్ని పరామర్శించారు.

## విద్యుత్ ఉద్యోగుల డిఏ పెంపు

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణలో పని చేస్తున్న విద్యుత్ ఉద్యోగులకు డీఏను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. పెరిగిన డీఏ 2024 జూలై 1 నుంచి అమల్లోకి వస్తుందని అందులో పేర్కొన్నారు. ఈ నెల నుంచే వేతన రూపంలో పెరిగిన డీఏ అందనుంది. ఫిబ్రవరి 1న పెరిగిన డీఏతో ఉద్యోగులు వేతనాన్ని అందుకోనున్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు ఒక డీఏ మాత్రమే (జనవరి 1 నుంచి) పెండింగ్‌లో ఉంది. కాగా గత ఏడాది 11.780 శాతంగా ఉండగా, దీన్ని 14.074 శాతానికి పెంచారు. దాంతో ఉద్యోగులు, పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లకు గత ఏడాది జూలై నుంచి డిసెంబరు వరకూ చెల్లించాల్సిన బకాయిలను జీపీఎఫ్ అకౌంట్‌లలో జమ చేయనున్నారు.

# ఇళ్ల కేటాయింపులపై ఆగ్రహించిన జాతీయ ఎస్సీ కమిషన్

**నెలరోజుల్లో దళితులకు ఇళ్లను కేటాయించకపోతే చట్టపరమైన చర్యలు**

**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డపల్లి రామ్‌చందర్**




జాతీయ ఎస్సీ కమిషన్ ముందు వాదనలను వినిపిస్తున్న స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 29 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని స్వామి వివేకానంద నగర్ బస్తీకి చెందిన 19మంది దళిత కుటుంబాలకు గడువులోగా న్యాయం జరగకపోతే న్యాయపరమైన చర్యలు తప్పవని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డపల్లి రామ్‌చందర్ హెచ్చరించారు. బుధవారం ఈ మేరకు 19 పెద దళిత కుటుంబాల ఇళ్లను రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు అన్యాయంగా కూల్చి ఏడాది గడిచినా కూడా బాధితులకు న్యాయం జరగలేదని ఆరోపిస్తూ బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ప్రోత్సాహంతో బాధితులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డపల్లి రామ్‌చందర్ ముందు తమ వాదనలను వినిపించారు. గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ సహకారంతో బస్తీవాసులు ఢిల్లీలో వడ్డపల్లి రామచందర్ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ మంత్రిత్వశాఖ వాదనలు నిర్వహించింది. సికింద్రాబాద్ ఆర్డీఓ పి.సాయి రామ్ హాజరుకాగా, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ నేతృత్వంలో పిటిషనర్లుగా బస్తి వాసులు ఎం.బి.కృష్ణ, జ్ఞానేశ్వర్,ఆనంద్‌రావు వాదనలకు హాజరయ్యారు. దళితులకు జరిగిన అన్యాయంపై పూర్వాపరాలు పరిశీలించిన కమిషన్ జిల్లా కలెక్టర్ అనిరుధ్ దురిసెట్టి, ఆర్‌డిఓలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్ట్ ఆదేశాలను సైతం పక్కదారి పట్టించి, స్వామి వివేకానంద నగర్ బస్తీలో పేద దళిత కుటుం బాలవారు 65 ఏళ్లకు పైగా ప్రభు త్వానికి పన్ను (ప్రాపర్టీ టాక్స్) చెలిస్తున్నారని, ఇంటి రిజిస్ట్రేషన్‌లు సైతం చేసుకున్న వారిని కనీస న్యాయపరమైన నియమాలను పాటించకుండా పేదల ఇళ్ళను అక్రమంగా కూల్చి, నిరాశ్రయులను చేయడం అధికార దుర్వినియోగం అని ఆగ్రహం వ్యక్తంచేశారు. వాదనలను విన్న కమిషన్ దళిత పెదకుటుంబాలకు జరిగిన అన్యాయానికి బాధ్యత వహిస్తూ,నెల రోజుల గడువులో బాధితులకు ఇళ్లను కేటాయించడంతో పాటు,నష్టపరిహారం చెల్లించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిర్ణీత గడువులోపు బాధితులకు న్యా యం చేయకపోతే సంబంధిత అధికారులపై న్యాయపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి**

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు మండల పరిషత్, జిల్లా పరిషత్, మునిసిపాలిటీల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని బుధవారం హైదర్‌గూడ ఓల్డ్‌ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. టీపీసీసీ ప్రెసిడెంట్‌ను కలిసిన వారిలో పేదల రిజర్వేషన్ పోరాట సమితి(పీఆర్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు గిరగాని భిక్షపతి గౌడ్, టీబీసీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తౌటం సత్యం నేత, మహేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫేస్టోలో ప్రకటించి నట్లుగా.. కాంగ్రెస్ జాతీయ నాయకులు, పార్లమెంట్‌లో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ప్రకటించినట్టుగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని నరేందర్ గౌడ్ కోరారు. సామాజిక న్యాయ సాధన ఆలోచన మేరకు స్థానిక సంస్థల్లో, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మునిసిపాలిటీల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా అమలు చేయాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని.. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు టికెట్స్ కేటాయించాలని కోరారు. మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ ఓవర్సీస్ విద్యానిధి స్కీమ్‌లో గత ప్రభుత్వం నుంచి పెండింగ్ లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేఖలో కోరారు. కాంట్రాక్టుల్లో 42 బీసీ కులాలకు కేటాంచేలా చూడాలని మేకపోతుల నరేందర్ గౌడ్ టీపీసీసీ ప్రెసిడెంట్‌ను కోరారు.

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-02-25) అదిలాబాద్ - ద్వారకా నగర్; PEK4SGL9883682, 9905529, 9978480, 0036512, 0034894, 0053866, 0064776, 0098300. ఆర్మూర్ - అంబేద్కర్ చౌరస్తా; PB56SGL9972745, 0126548, 0128276, 0141591, 0142490. బాన్సువాడ - బస్ స్టాండ్; PCV9SGL10077342. భద్రాచలం - ఆర్‌టిసి బస్ స్టాండ్; PEK5SGL9845911, 0038868, 0099615, 0129964, 0130261, 0141698. బోధన్ - నాందేడ్ మెయిన్ రోడ్; PEJ7SGL9907165, 9967889, 0081922, 0082880, 0129994, 0143268, 0138645. భోంగిర్ - హైదరాబాద్ రోడ్; PCW1SGL10124218. (13-02-25): భూపాల్‌పల్లి - మెయిన్ రోడ్; PCW2SGL9860142. గద్వాల్ - రాజీవ్ మార్గ్; PCW4SGL9846013, 9879670, 9939291, 0023841, 0052697, 0144362, 0154236. గజ్వేల్ - పిడ్చేడ్; PEJ6SGL9557463, 9867911, 9988806, 0002745, 0037113, 0052538, 0078343, 0085914, 0130841. గోదావరిఖని - కల్యాణ్ నగర్; PEK6SGL10049104. హాలియా - దేవరకొండ మెయిన్ రోడ్; PGC7SGL9591357, 9847219, 9965825, 9970495, 0082611, 0147290. హుస్నాబాద్ - అక్కన్నపేట చౌరస్తా; PCW5SGL9904070, 9919052, 9971047, 9990876, 0084213, 0094799, 0141121. (14-02-25) ఇబ్రహింపట్నం - బిజిఎల్; P19WSGL10003733, 0023411, 0085830. జగిత్యాల్ - ధర్మపురి రోడ్; PCW6SGL9919589. జనగాంవ్ - బాలాజీ నగర్; PCW7SGL9968337, 0009322. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; PGM7SGL9892360, 9995615, 0098673. కామారెడ్డి - నిజాంసాగర్ రోడ్; P86QSGL9881745, 9886371, 9922556, 9945239, 9992932, 9995932, 9990938, 0004849, 0005361, 0011541, 0023308, 0034034, 0038122, 0055327, 0051843, 0077413, 0115404, 0127645, 0129078, 0146425, 0145129, 0140674, 0177346, 0173408. కరీంనగర్ - సివిఆర్ఎస్ రోడ్; PCW8SGL9847482, 0125647, 0175230. (17-02-25) ఖమ్మం - గాంధీ చౌక్; PB54SGL9892784, 9968068, 9998484, 0022660, 0033708, 0061835, 0098808, 0099148, 0112047, 0123878, 0144784, 0141584, 0159828. ఖమ్మం - జమ్మిబండ రోడ్; PGG1SGL9631422, 9856249, 9879762, 9922402, 0095676, 0100331, 0117262, 0112856, 0115268, 0145875. కోరుట్ల - బిజిఎల్; PV44SGL10002948. కొత్తగూడెం - మధురా బస్తీ; PEJ5SGL9595138, 9995795, 9993207, 0009080, 0049175, 0104353. మంచెరియాల్ - హైదరాబాద్ రోడ్; PCW9SGL10026501, 0049106, 0130876. మనుగూరు - అశోక్ నగర్; PCX1SGL9588429, 9843409, 9939414, 0064329, 0085217, 0147197, 0153832. (18-02-25) మెదక్ - టివిఎల్ బ్రాంహ్మణ్ స్ట్రీట్; PCX2SGL9857814, 0055238, 0097991. మిర్యాలగూడ - బిజిఎల్; P7B7SGL10131634, 0169725. నాగర్‌కర్నూల్ - బిజిఎల్; P21DSGL9871319, 9882456, 9880735, 9993681, 0006754. నల్గొండ - బిజిఎల్; P558SGL9881578, 9942059, 9997654, 0024102, 0067949, 0158028. నర్సంపేట - జై శ్రీ థియేటర్; PCX3SGL10085486, 0158082. నిర్మల్ - గంగా కాంప్లెక్స్; PCX4SGL9788417, 9872716, 9977942, 0032045, 0114030. (19-02-25) నిజామాబాద్ - కపిలా హోటల్ రోడ్; PB94SGL9843776, 9917250, 9980643, 0006799, 0068022, 0110707, 0143385, 0169350. నిజామాబాద్ - వినాయక నగర్; PCX5SGL9980191, 9990155, 0087561. పెద్దపల్లె - సుభాష్ నగర్; PEO3SGL9856742, 9922016, 9972526, 0033083, 0047751, 0145938. సదాశివపేట - రాచయ్య నగర్; PCX6SGL9614811, 9880732, 9945804, 0009003, 0037892, 0049782, 0076780, 0115999. సత్తుపల్లి - సూపర్ మార్కెట్; PCX8SGL10131378, 0147858, 0142440, 0156166. (20-02-25): శంషాబాద్ - బిజిఎల్; PY30SGL10099762. సిద్దిపేట - మెదక్ రోడ్; PGM8SGL9929892, 0012271, 0017213, 0083824, 0082040, 0116642, 0152942. సిరిసిల్ల - మెయిన్ రోడ్; PB66SGL9859798, 9895243, 9894979, 9978871, 0034724, 0112110, 0114267, 0130962, 0159918. తాండూర్ - ఇందిరా చౌక్; PDA6SGL9842425, 9977095. వనపర్తి - రాజీవ్ చౌక్; PCX9SGL10087915. వరంగల్ - కెయు క్రాస్ రోడ్; PGP7SGL9428113, 0096119, 0112404, 0156543, 0175421. (21-02-25) వరంగల్ - స్టేషన్ రోడ్; P04ISGL10050133, 0095721. వరంగల్ - సుబేదారి; PB55SGL9567138, 9905228, 9935014, 9970082, 0007329, 0052723, 0101325, 0130171. యెల్లందు - బుగ్గవాగు; PGC4SGL9588702, 9922303, 9977513, 0131716, 0176164. జహీరాబాద్ - ఆర్‌టిసి బస్ స్టాండ్; PER4SGL10053151, 0079222, 0139835.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


> అందరితో మర్యాదగా ఉండాలి. కాని సన్నిహితంగా కొందరితోనే ఉండాలి.
>
> న-వి.జాన్సన్

# హృదయవిదారకం..

శ్రవణా నక్షత్రంలో మోని అమావాస్య రావడంతో ప్రయాగ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద కుంభమేళాకు ఇసుకేస్తే రాలనంత మంది భక్త కోటి విచ్చేసారు. ఈ సందర్భంగా బుధవారం తెల్లవారుఝామున సంగం ఘాట్ వద్దజరిగిన తొక్కిసలాటలో కనీసం 30 మంది భక్తులు దుర్మరణం పాలైన విషాద ఘటన యావత్ భక్తుల మనసులనుకలచివేసింది. నిజానికి బుధవారం జరిగిన సంఘటనకు భాష్యాలు చెప్పడం కష్టతరం. త్రివేణి సంగమం ప్రాంతంలో కుంభ మేళాలు కొత్తేమీ కాదు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయడంలోనూ, అక్కడి ప్రభుత్వాలకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయి. కుంభమేళా మరో నెల రోజుల పాటు జరుగుతున్నప్పటికీ మోని అమావాస్య రోజున అమృత పుణ్యస్నానం చేయాలని భక్తజనులు ఆత్రుత పడుతుంటారు. అందుకు తగ్గట్టుగా ముందుగానే అన్నీ ఏర్పాట్లు చేసుకుంటారు. ఈ పుణ్య స్నానాలకు దాదాపు పది కోట్లమంది వస్తారని అంచనాతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భారీ స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేసింది. కుంభమేళా మొదలైనప్పటినుంచి యావద్భారత దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఎంతోమంది భక్తులు త్రివేణి సంగమ స్నానానికి తరలి వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఆ ప్రాంతంలో ఎన్నో వందల స్నాన ఘట్టాలు కూడా ఏర్పాటు చేసారు. గంగానది పొడవునా ఉండే ఈ ఘాట్‌లలో ఎక్కడ్డినా స్నానం ఆచరించేలా జరిగిన ఏర్పాట్ల గురించి భక్తులకు తెలుసు. కానీ పరమ పవిత్ర దినం రోజున త్రివేణి సంగమంలో స్నానం మోక్షాన్ని కలిగిస్తుందనే నమ్మకంతో ఎక్కువ మంది అమృత పవిత్ర స్నానాలు ఆచరించేందుకు వచ్చారు. అక్కడ పుణ్యస్నానం చేస్తే సకల పాపాలూ తొలగిపోయి పుణ్యం లభిస్తుందని అభిలషించారు. స్నానాలలో పాటు దానధర్మాలుచేయడం వలన శుభఫలితాలు, పుణ్యం ప్రాప్తిస్తుందని భక్తుల విశ్వాసం. పితృ తర్పణాలు కూడా ప్రతీతి గత పది రోజుల్లో 15కోట్ల మంది పుణ్యస్నానాలు చేయగా, ఈఒక్క రోజునే భక్తకోటి తరలివచ్చారు. సాధు సంతులు, అఖాడాలు, బాగా సాధువులు, కిన్నెరలు తరలి వచ్చారు. సామాన్యులు అదే తపనతో సామాన్యులు వచ్చారు. తెల్లవారుఝామునే పుణ్య స్నానాలు చేసి, దానధర్మాలు, పితృకార్యా లు ఆచ రించుకోగలిగితే రద్దీని తట్టుకోవచ్చునని భక్తులు భావించా రు. ముందు రోజు రాత్రే స్నానఘట్టాలు చేరి అక్కడేఇసుక తిన్నెలపై విశ్రాంతి తీసుకున్నారు. వారు మేలుకునే సరికి బయటి ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఒక్కసారిగా దూసుకురావడం, అప్పటికే ఉన్న వారు మేలుకొని వారి ప్రయాణ సామాగ్రి శ్రద్ధ చేసు కోలేక జరిగిన తొక్కిసలాటలో దుర్మరణం పాలయ్యారు. ఎన్నో ఘాట్లున్నా త్రివేణి సంగమ ప్రాంతంలో ఉన్న సంఘం ఘాట్ వద్దకే అందరూ చేరుకున్నారు. ఇక్కడ స్నానం చేస్తేనే పుణ్యఫలం దక్కుతుందనే ఉద్దేశంతోఅధిక సంఖ్యలో భక్తులు ఈ ఘాట్‌కి చేరుకున్నారు. అఖాడాలు, సాధు సంతులు ఉదయం పూట రెండుసార్లు స్నందకు చేయాల్సి వస్తుంది. జరిగిన దుర్ఘటనతో వారినిసాయంత్రం వరకు కదలీ రావద్దని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిలిపివేసి భక్తుల రాకపోకలు నియంత్రించడంలో మరింత పెద్ద ప్రమాదాన్ని తప్పించారు. 1954 లో ఫిబ్రవరి 3న నిర్వహించిన తొలి కుంభమేళాలో దాదాపు 800 మంది భక్తులు ప్రణకు అనంత వాయువుల్లో కలిసి పోయారు. భక్తి పారవశ్యంలో రద్దీని సైతం లెక్కచేయ కుండా తీర్థయాత్రలకు వచ్చే భక్తులకు ఇలాంటి సందర్భాలు ఎదురవుతుంటాయి. నిన్నగాక మొన్న తిరుపతిలో వైకుంఠ ద్వారదర్శనం సందర్భంగా టోకెన్‌ల క్యూ కోసం పరుగులు తీయడంతో తొక్కిసలాట జరిగింది. అదికేవలం అధికారుల మధ్య సమన్వయం లేక మానవ తప్పిదం కారణంగా జరిగింది. ఈసారి అలా కాదు ఒకేరోజు పుణ్య స్నానాలు చేయాలన్న తలంపుతో చిక్కుకున్నారు. నిన్ననే జరిగిన మరో సంఘటన కూడా ఈ కోవలోదే. అయితే ఆ సంఘటనలో ఏడుగురు దుర్మరణం చెందారు. జైనుల కొలిచే ఆదినాథ్ దేవుని అభిషేకం కార్యక్రమానికి వచ్చిన భక్తులు సామర్థ్యానికిమించి అక్కడ ఏర్పాటు చేసిన వేదిక పైకెక్కి కిందపడి నలిగిపోయారు. 2003 ఆగస్టు 27న మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో కుంభమేళా పవిత్ర స్నానాల సమయంలో జరిగిన తొక్కిసలాటలో 39మంది మృతిచెందారు. 2005 లో రాష్ట్రంలోని సతారాం జిల్లాలో మంధర్ దేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 350 మంది భక్తులు మృతిచెందారు. రాజస్థాన్‌లోని చాముండా ఆలయంలో 2008 సెప్టెంబరు 30న జరిగిన తొక్కిసలాటలో 250 మంది మృతిచెందారు. అదే సంవత్సరం హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 162 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంతకన్నా దారుణమై తొక్కిసలాట వదంతిని నమ్మి భక్తులు వంతెన మీద నుంచి ఇటూ అటూ పరుగెత్తడం వల్ల జరిగింది. 2013 అక్టోబరు 13న మధ్యప్రదేశ్‌లోని దాటియా జిల్లాలోని రతన్‌గఢ్ ఆలయం వద్ద వంతెన కూలబోతోందన్న వదంతి 115మందిని బలితీసుకొంది. మరికొన్ని తొక్కిసలాటల్లోనూ పదుల కొద్దీ జనం మృతిచెందారు. భక్తుల రద్దీతో జరిగిన తొక్కిసలాటల గురించి చెప్పుకోవాలంటే గతంలో గోదావరి నది పుష్కర సమయంలో 27 మంది చనిపోయారు. పాలకులు అన్నీ జాగ్రత్తలు తీసుకున్నా, ఎక్కడి కొన్ని లోటుపాట్లు కారణంగా ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తాయి. తాజాగా జరిగిన తొక్కిసలాట కేవలం చీకటి రాత్రులు కావడం, ఒకే ఘాట్‌లో స్నానం చేస్తే పుణ్యం వస్తుందనే భక్తి భావనతో అందరూ ఒకే చోటకు



> సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధపడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.
>
> సెనెకా



> గౌరవం అన్నది పదవులు హోదాలు పొందడంలో లేదు. పదవులు, గౌరవాదులకు మనం అర్హులం అనే భావనలోనే గౌరవం ఉంటుంది.
>
> అరిస్టాటిల్

# శత ప్రయోగాల వేదిక శ్రీహారికోట

***వందవ ప్రయోగం జిఎస్ఎల్వీఎఫ్15 ద్వారా ఎన్విఎస్ 02 నావిగేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగి లోకి ప్రవేశపెట్టడంతో శ్రీహారికోట రికార్డులకెక్కింది. 1979 ఆగస్ట్ 10న ఎస్ఎల్వి 3ఇ1 రాకెట్‌ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్‌ని మొదటిసారిగా ప్రయోగించింది. 2024 డిసెంబర్ చివరి వారంలో స్పేడెక్స్ మిషన్‌లో భాగంగా ప్రయోగించిన పిఎస్ఎల్విసి 60 షార్ నుంచి చేసిన 99వ ప్రయోగం. తొలి ప్రయోగం చేసిన 46 ఏళ్లలోనే ఈ ప్రగతి సాధించడం విశేషం. ఈ ప్రయోగంలో పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరూ అభినందనీయులే! ఇది ప్రతీ భారతీయుని విజయం.***

**డి జె మోహన రావు**

శ్రీహారికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్లోని రెండో లాంచ్ ప్యాడ్ నుంచి నుండి జనవరి 29న తన వందవ ప్రయోగం జిఎస్ఎల్వీఎఫ్15 ద్వారా ఎన్విఎస్ 02 నావిగేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగి లోకి ప్రవేశపెట్టడంతో శ్రీహారికోట రికార్డులకెక్కింది. 1979 ఆగస్ట్ 10న ఎస్ఎల్వి 3ఇ1 రాకెట్‌ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్‌ని మొదటిసారిగా ప్రయోగించింది. 2024 డిసెంబర్ చివరి వారంలో స్పేడెక్స్ మిషన్‌లో భాగంగా ప్రయోగించిన పిఎస్ఎల్విసి 60 షార్ నుంచి చేసిన 99వ ప్రయోగం. తొలి ప్రయోగం చేసిన 46ఏళ్లలోనే ఈ ప్రగతి సాధించడం విశేషం. ఈ ప్రయోగంలో పాలుపంచుకున్న ప్రతీఒక్కరూ అభినందనీయులే! ఇది ప్రతీ భారతీయుని విజయం. ఈ సందర్భంగా ఒకసారి మన అంతరిక్ష విజయ పరంపరను పునరావలోకనం చేసుకుందాం. స్వాతంత్రం వచ్చిన తొలి నాళ్లలోనే దేశరక్షణ అవసరాలు, అభివృద్ధికి అంతరిక్ష పరిజ్ఞాన అవసరాన్ని గ్రహించిన భారత ప్రభుత్వం అంతరిక్ష పరిశోధనా వ్యవస్థను ఏర్పరిచేందుకు సన్నాహాలు మొదలు పెట్టింది. భారత అంతరిక్ష పరిశోధనావ్యవస్థకు పితామహుడైన విక్రం సారాభాయ్ 1957లో రష్యా మొట్టమొదటి ఉపగ్రహం స్పుత్నిక్‌ను ప్రయోగించిన తరువాత మనదేశానికి కూడా ఉపగ్రహ అవసరాన్ని నాటి ప్రధాని నెహ్రూకు తెలియజేసి సాంకేతిక పరిజ్ఞాన్ని సామాన్యులకుఅందుబాటులోకి తీసుకొచ్చేటప్పుడే మన దేశంలోని ఎన్నో సమస్యలను పరిష్కరించవచ్చని ఒప్పించి, 1962లో భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడయిన హోమీ బాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్‌రీసెర్చ్ (ఇన్‌కోస్పార్)ను ఏర్పరిచారు. భవిష్యత్తులో ఇతర దేశాలు ఉపగ్రహానికి కావలిసిన సకల పరికరాలను అందించకపోవచ్చని ముందుగానే ఊహించిన సారాభాయ్ అవసరమయిన అన్ని భాగాలనూ దేశీయంగానే తయారు చేసేదిశగా ప్రయత్నం చేసారు. 1969లో ఇన్‌కోస్పార్ ఇస్రోగా రూపొందింది. ఉపగ్రహాలను తయారు చేయడంతోపాటు వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగిఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన సారాభాయ్‌శాటిలైట్ లాంచ్ వెహికిల్ (ఎస్ఎల్వి) ఉపగ్రహ వాహకనౌక రూపకల్పనకు నాంది పలికారు. మొదటి నుండి ఉపగ్రహాల నిర్మాణాన్నే దృష్టిలో పెట్టుకొని దానికి అవసరమైన భూ ఉపరితల లక్షణాలను అధ్యయనం చేసేందుకు కేరళలో త్రివేండ్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెలకొల్పి అమెరికా, రష్యాలనుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరితలాన్ని అధ్యయనం చేయడం మొదలు పెట్టారు. కానీ దీని చుట్టూ జనసంచారం ఎక్కువగా ఉండడం, పైగా ఆ కేంద్రం మినీ రాకెట్ ప్రయోగాలకే పరిమితం కావడం కారణాన్న భవిష్యత్తులో చేయబోయే భారీ రాకెట్ ప్రయోగాల దృష్ట్యా భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం మరోచోట రాకెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అనువైన రాకెట్‌ప్రయోగ కేంద్ర స్థలం కోసం అన్వేషణలో అన్నిప్రాంతాలనూ పరిశీలిస్తూ రాగా శ్రీహారికోట దీవి ఆయన కంటపడింది. రాకెట్ ప్రయోగ కేంద్రం భూమధ్య రేఖకు ఎంత దగ్గరగా ఉంటే భూమ్యాకర్షణను అధిగమించి పైకి వెళ్లేందుకు రాకెట్‌కు అంత తక్కువ ఇంధనం ఖర్చౌతుంది. శ్రీహారికోట భూమధ్య రేఖకు దగ్గరగా ఉండడం ఇస్రో ఈస్థలాన్ని ఎంచుకోవడానికి ఒక కారణం. భౌగోళికంగా సాంకేతికంగా, ప్రపంచంలోనే



ప్రథమ స్థానంలో ఉన్న ఫ్రెంచి గయానాలోని కౌరు రాకెట్ ప్రయోగ కేంద్రం భూమధ్య రేఖకు కేవలం ఏడు డిగ్రీల అక్షాంశంలోనూ, ఎంతో గొప్పదిగా చెప్పుకునే అమెరికాలోని కేఫ్ కెన్నెడీ రాకెట్ ప్రయోగ కేంద్రం భూమధ్య రేఖకు 28 డిగ్రీల అక్షాంశంలోనూ ఉండగా శ్రీహారికోట 13డిగ్రీల 43 సెకండ్ల అక్షాంశం మీద ఉంది. భూమధ్య రేఖకు అత్యంత దగ్గరగా ఉన్నకేంద్రాల్లో ప్రపంచంలో రెండోస్థానంలో ఉంది. ఇంకా రాకెట్ ప్రయోగ దిశలో భూభాగాలేవీ లేకపోవడం, ఒకవేళ ప్రయోగమేదైనా విఫలమైనా రాకెట్ శకలాలు సముద్రంలో పడిపోయేందుకు వీలుండడం లాంటి కారణాలు కూడా కలిసి రావడం దీనిప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. 1969 లో శ్రీహారికోట రాకెట్ కేంద్రంగా ఎంపికైంది. ఇక్కడ నుంచి 1979 ఆగస్ట్ 10న ఎస్ఎల్వి 3ఇ1 రాకెట్ ద్వారా రోహిణి టెక్నాలజీ పేలోడ్‌ని ప్రయోగించింది. కానీ ఈ ప్రయోగం సఫలం కాలేదు. షార్‌నుంచి ఇస్రో జరిపిన 99ప్రయోగాల్లో 9 మాత్రమే విఫలమయ్యాయి. విజయవంతమైన ప్రయోగాల్లో 129 స్వదేశీ ఉపగ్రహాలను, 433విదేశీ ఉపగ్రహాలను, రెండు ప్రైవేట్ ఉపగ్రహాలను, ఒక గగనయాన్ టెస్ట్ వెహికిల్ డీ వన్, 18స్టూడెంట్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించింది. 2008 లో చంద్రయాన్1 , 2014లో మంగళ్‌యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలి పరీక్ష, 2016లో ఒకేరాకెట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం, 2017లో ఒకే రాకెట్టుతో 104 ఉపగ్రహాల ప్రయోగంతో ప్రపంచ రికార్డు, 2017లోజిఎస్ఎల్‌వి మార్క్3 ప్రయోగం, 2023లో చంద్రయాన్ 3విజయవంతమయ్యాయి. దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను కూడా విజయవంతమైంది. నావిగేషన్ విత్ ఇండియన్ కాన్స్టెలేషన్ (ఎన్విఎస్) అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్. ఇది మనదేశంలోని వినియోగదారులకు అలాగే భారతభూభాగానికి మించి1500 కి.మీ విస్తరించి ఉన్న ప్రాంతానికి కచ్చితమైనస్థానం, వేగం, సమయ (పివిటి) సేవలను అందించడానికి రూపొందించబడింది. ఇది రెండురకాల సేవలను అందిస్తుంది. అవి ఒకటి స్టాండర్డ్ పొజిషనింగ్ సర్వీస్ (ఎస్పీఎస్), రెండు రిస్ట్రిక్టెడ్ సర్వీస్ (ఆర్ఎస్). ఎస్పీఎస్ 20 మీటర్ల కంటే మెరుగైన స్థాన ఖచ్చితత్వాన్ని, సేవా ప్రాంతంలో 40నానోసెకెన్‌కంటే మెరుగైన సమయ కచ్చితత్వాన్ని అందిస్తుంది. రెండో తరం ఉపగ్రహాల్లో మొదటిదైన ఎన్వీఎస్01ను 2023 మే 29న జీఎస్ఎల్వీఎఫ్ 12 ద్వారా ప్రయోగించారు. తొలిసారిగా ఎన్వీఎస్01లో స్వదేశీ అణు గడియారాన్ని ప్రయోగించారు. ఎన్వీఎస్ సిరీస్లోని రెండో ఉపగ్రహం ఎన్వీఎస్02ను ఎల్1, ఎల్5, ఎస్‌బ్యాండ్లలో నావిగేషన్ పేలోడ్తో కాన్ఫిగర్ చేయడంతో పాటు సీబ్యాండ్లోని పేలోడ్ను దాని మునుపటి ఎన్వీఎస్01 మాదిరిగానే రూపొందించారు. ఇది 2250 కిలోల లిఫ్ట్‌ఆఫ్ ద్రవ్యరాశి, 3కిలోవాట్ల పవర్ హ్యాండ్లింగ్‌సామర్థ్యంతోస్టాండర్డ్ 2కె బస్ ప్లాట్ఫామ్ పై కాన్ఫిగర్‌చేయబడింది. ఐఆర్ ఎన్ఎస్ఎస్ 1ఈ స్థానంలో 111.75 డిగ్రీల ఉష్ణోగ్రతను అమర్చనున్నారు. ఎన్వీఎస్02 కచ్చితమైన సమయ అంచనా కోసం స్వదేశీ, సేకరించిన పరమాణు గడియారాల కలయికను ఉపయోగిస్తుంది. ఎన్వీఎస్02 ఉపగ్రహాన్నిఇతర ఉపగ్రహ ఆధారిత వర్క్ సెంటర్ల సహకారంతో యుఆర్ శాటిలైట్ సెంటర్ (యుఆర్ఎస్సి)లో రూపొందించి అభివృద్ధి చేసి, ఇంటిగ్రేట్ చేశారు. ఉపగ్రహం వివిధదశల్లో దాని పనితీరు సమ్మతి సమగ్ర ప్రీషిప్‌మెంట్ సమీక్ష డిసెంబర్ 27, 2024న పూర్తయింది. ఈ ఉపగ్రహాన్ని 2025 జనవరి 05న భారత ప్రయోగ కేంద్రం ఎస్డీఎస్సీ షార్కు పంపారు. ఇది విజయవంతం అయింది. జై భారత్ ! జై భారత్! •

# ట్రంప్ టారిఫ్ ఆంక్షల బెదరింపులు

**బి.మధుపాళి**

డెబ్భైఎనిమిదేళ్ల డొనాల్డ్ ట్రంప్ అమెరికా 47వ అధ్యక్ష ఎన్నికల్లో ప్రచారం నుంచి మొదలుకొని జనవరి 20, 2025 రోజుల ప్రమాణ స్వీకారం చేసే వరకు సంచనాలకు తెరలేపుతూనే ఉన్నారు. అమెరికాలో తిష్టవేసిన అక్రమ వలసదారులంటూ కొందరిని గుర్తించి, అమానవీయంగా వారి కాళ్లకు, చేతులకు బేడీలువేసి, అంతర్జాతీయ నేరస్తుల వలె వారివారి దేశాలకు అమెరికన్ మిలటరీ విమానాల్లో తరలించడం లేదా డిపోర్టేషన్ కూడా చూస్తున్నాం. ఏ దేశమైనా తమ పౌరులను వెనక్కి తీసుకోవడానికి నిరాకరిస్తే ఆ దేశాల వస్తు దిగుమతులకు భారీగా టారిఫ్‌లు లేదా సుంకాలు విధిస్తామంటూ ఆంక్షల కొరడాతో తన అతితెలివిని ప్రదర్శించి ఒప్పిస్తున్నారు. అమెరికా ఫస్ట్ అంటూనే యూఎస్‌కు బంగారు భవిష్యత్తు ఇస్తానని, తన దేశ పౌరులను అధిక ధనవంతులుగా మార్చుతానని పలుమార్లు ప్రకటనలు కుమ్మరించారు. కాళ్లకు, చేతులకు బేడీలు వేసి అమానవీయంగా, అమెరికాకు నష్టం కలిగించే అన్ని దేశాల మెడలపై అధిక సుంకాల కత్తులను జులుపుతానని, భారత్‌తో సహా ఏ దేశాన్ని వదలనని బెదిరిస్తున్నారు. విదేశీ వస్తు దిగుమతులపై అధిక సుంకాలను విధిస్తూ, అమెరికన్ పౌరులపై పన్నుభారాన్ని పూర్తిగా తగ్గిస్తానని, అసలు ఆదాయ పన్నువిధానాన్ని తొలగిస్తానని తన వీరప్రతాపం చూపిస్తున్నారు. డిపోర్టేషన్ చేస్తున్న సైనిక విమానాలను అనుమతించేది లేదని అడ్డుకునే ప్రయత్నాలుచేస్తున్న బ్రెజిల్, మెక్సికొలంబియా, గ్వాటెమారా, హోండూరస్, ఎల్‌సాల్వడార్ లాంటి దేశాలను టారీఫ్ ఆంక్షల బెదిరింపులతో లొంగదీసుకోవడం జరుగుతుంది. చైనా వస్తువులపై కనీసం 10 శాతం సుంకం విధించడంతోపాటు మెక్సికో, కెనడా దిగుమతులపై 25శాతం సుంకాలు విధిస్తామని నిర్ణయించడంతో ట్రంప్ టారిఫ్ సంక్షోభంతో ప్రపంచ దేశాలు గజగజవణుకుతున్నాయి. నిజానికి ఒక దేశ వస్తు దిగుమతులపై విధించే టారిఫ్ లేదా సుంకం అనేది దేశీయ పన్నుగా మాత్రమే పరిగణించబడుతుంది. విదేశాల నుంచి అమెరికాకుచేరే ప్రతి వస్తువుపై దిగుమతి సుంకం లేదా టారిఫ్ అనే పన్నును అమెరికన్ వినియోగదారులు మాత్రమే చెల్లిస్తారని విశ్లేషిస్తున్నారు. అందుకే కాబోలు, అమెరికన్ పౌరులకై పన్నుల భారాన్ని తగ్గించేందుకు సుంకాలను పెంచుతున్నామని ట్రంప్ ప్రకటనలు చేస్తున్నారు. ఉదాహరణకు చైనాలో తయారై అమెరికాకు దిగుమతి అయిన ఒక కారు ఖరీదు 50,000 అయితే దానిపై 12,500 సుంకాన్ని దిగుమతి చేసుకున్న అమెరికన్ కంపెనీ మాత్రమే చెల్లిస్తుందని తెలుసుకోవాలి. ఇదే కారును అమెరికన్ వినియోగదారుడు కనీసం 70,000 చెల్లించి కొనాల్సి వస్తుంది. అనగా 50,000 ఖరీదైన కారును సుంకం విధించడంతో 70,000లకు అమెరికా వినియోగదారుడే కొనడం వల్ల ట్రంప్ పెంచిన టారిఫ్ భారం దిగుమతిచేసిన దేశంపై (చైనా)కాకుండా దిగుమతి చేసుకున్న దేశంపై (అమెరికా) మాత్రమే పడుతుందని గమనించాలి. అనగా ట్రంప్ పెంచనున్నా టారిఫ్ ఆర్థికభారం అమెరికా వినియోగదారులపై మాత్రమే పడడంతో నేటి ట్రంప్ అమెరికన్లపై పన్నుల భారం ఉండదని తన పిడివాదాన్ని వినిపిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లను పెంచడం వల్ల ఆయా వస్తువుల ధరలు అమెరికాలో చుక్కలను చూస్తాయని, కొన్నవారికి పరోక్షంగా టారిఫ్ ఆర్థికభారం వాతలు పడతాయని హెచ్చరిస్తున్నారు. అమెరికా ఎగుమతి చేసే వస్తువులకు ఆ దేశాలు సుంకాలను పెంచవద్దని, ఆ హక్కు తమకు మాత్రమే ఉందని నేరుగానే ట్రంప్ చెబుతున్నారు. గెలిచినా, ఓడినా తానదే పైచేయిగా ఉండాలనేతత్వం ట్రంప్‌ది మాత్రమేకాదు. అమెరికన్లదికూడా అని గత చరిత్ర రుజువు చేసింది. ప్రస్తుత ట్రంపరితనం చేస్తున్నది. అమెరికన్ డాలర్‌ను అంతర్జాతీయ ద్రవ్యంగా గుర్తించకపోతే లేదా అలాంటి ఆలోచనలు చేస్తే ఆ దేశాల అంతుచూస్తానని ఆర్థికంగా ట్రంప్ ఆవేశపడుతున్నాడు. మేం ఏంచేసినా ప్రపంచదేశాలు తలవంచుకొని వినాల్సిందేఅంటూ ప్రత్యక్షంగానే హెచ్చరిస్తున్నారు. మేధో వలసలతో అన్ని దేశాల నుంచి సర్వోన్నత మేధావులను ఉచితంగా తమ దేశానికి రప్పించుకొని, పౌరసత్వం ఇస్తూ తను అగ్రరాజ్యంగా వెలు గొందుతున్న అమెరికా, ఒకవేళ వారందరినీ డిపోర్టేషన్ చేస్తే ట్రంప్ అమెరికా చుట్టు అజ్ఞానపు చీకట్లు కమ్ముకుంటాయని డొనాల్డ్ మరిచిపోయారు కాబోలు. •



# ప్రజావాక్కు

## జమిలి ఎన్నికలు నష్టమే!

ఇకపైదేశంలో జరిగేసార్వత్రికఎన్నికలు జమిలి ప్రాతి పదికపై జరిపేందుకు కేంద్రప్రభుత్వం సమయాత్తమవుతోంది. అయితే జమిలీఎన్నికలు మనదేశానికి నష్టమని, లౌకిక విలువలు, రాజ్యాంగమూలాలకువిఘాతం కలిగిస్తుందని, రాజ్యాంగ బద్ధమే కాదని, అమలులో అసాధ్యమని, రాజకీయ సంక్లిష్ట సంక్షోభాలకు దారితీస్తుందని మేధావులు, విశ్లేషకులు భావిస్తున్నారు. విదేశీ పాలకుల నియంతృత్వం తట్టుకోలేకస్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకోసంపోరాడి ప్రజాస్వామ్య పాలన ఏర్పరుచుకున్నాం. దీన్ని బలహీనపరచడం మంచి చర్యకాదు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే ఎంతఖర్చు అవుతుందనే విషయంపై సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ గత ఏడాదిలోనే అంచనాలను విడుదలచేసింది. ఒకేసారిఎన్నికలు నిర్వహిస్తేరూ.10 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసింది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్ర అసెంబ్లీకి ఎమ్.ఎల్.ఎ.గా ఎన్నికయిన తరువాత సెషన్సు జరుగుతున్నంత కాలం హాజరు అవ్వాలి. వీరికి అత్యధిక జీతాలు ప్రజల సొమ్మునుండి చెల్లింపబడుతున్నాయని తెలుసుకోవాలి. నియోజకవర్గ సమస్యలను సభకునివేదించి పరిష్కారాలనుసూచించాలి. అంతేకాని సభకు హాజరు కాకుండా బయట నుండి విమర్శలు చేయడం సబబుకాదు. ఏవో కొన్ని విపత్కర పరిస్తుతులలో హాజరు కాకపోవచ్చు. అదివేరేసంగతి. తెలంగాణాలోప్రతిపక్ష నాయకుడు చంద్రశేఖర్‌రావు ఆంధ్రప్రదేశ్‌లో మాజీముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తమకు అసెంబ్లీకిరావడం ఇష్టం లేకుంటే రాజీనామాలు చేసి మరొకరికి అవకాశం ఇవ్వాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## రిజర్వేషన్ గడువు పెంచాలి

రైల్వే రిజర్వేషన్ ఇంతకుముందు మూడు నెలల ముందు చేసుకునే సౌకర్యం ఉండేది. కాని ఇప్పుడు రెండు నెలలకు కుదించారు. జనప్రయాణ రద్దీ దృష్ట్యా మళ్లీ 90 రోజులు పెడితే బాగుంటుంది. మామూలు ప్రయాణాలు కాకుండా తిరుమల సేవా, దర్శన టిక్కెట్లు, రైలు టిక్కెట్ల సమన్వయం కాకుండా ఉంది. అందువలన కూడా 90 రోజుల ముందు రిజర్వేషన్ సౌకర్యంగా ఉంటుంది.

-తిరుమల దేవి, హైదరాబాద్

## కేసులు రోజు వారీ విచారించాలి!

జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల్లో రోజువారీ విచారణ జరపాలని సిబిఐ కోర్టును సుప్రీంకోర్టు తాజాగా ఆదేశించింది. గతంలో కూడా సుప్రీంకోర్టు ఎం.పి.ల, ఎమ్మెల్యేల కేసులను సత్వరం విచారణజరిపి పరిష్కరించమనిఆదేశించినా అమలుకు నోచుకోలేదు! ఇప్పుడుకూడా రోజువారీ విచారణ చేపట్టామన్నారుకానీ నిర్దిష్టకాలంలో పరిష్కారంచేయమనిచెప్పలేదు? అలాగే మరి ఇతర ప్రజా ప్రతినిధుల కేసుల మాటేమిటి? సుప్రీంకోర్టు ప్రజా ప్రతినిధుల కేసుల విషయంలో మరింత స్పష్టమైన ఆదేశాలుఇవ్వాలి. జడ్జీలకు నాట్ బిఫోర్‌మి సౌలభ్యాన్ని రద్దు చేయాలి. అలాగే విచారణ మధ్యలో జడ్జీలను బదిలీ చేయడం సరికాదు! న్యాయ కోవిదులు వీటిపై చొరవ చూపాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ట్రంప్ చేతిలో చిన్నదేశాలు

అమెరికా గ్రేట్ అగైన్ నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్ తనవిధాన నిర్ణయాలతో అమెరికాకు ఉన్న నాయకత్వ స్థానాన్ని పక్కకు తప్పించేట్టుఉన్నారు. కంచెలతో అల్పాదాయా దేశాలను తన గుప్పిట్లో పెట్టుకోవాలి అనిచూడడం ఎంతవరకు సమంజసం. ఇప్పుడు ఒక్కటిమాత్రం స్పష్టంయూరప్ తన ప్రాభవాన్ని కోల్పోతున్నది. ఇక ఆసియా ప్రపంచ రారాజు కాబోతోంది. ఎందుకని భారత్ లాంటి దేశాలను ఇవ్వాళ ప్రపంచ విదేశాంగ విధానాలను ప్రభావితం చేస్తున్నాయ్‌మరి. ఇకపోతే ఇండో పసిఫిక్‌గా మారడమే దీనికి పెద్ద నిదర్శనం. అవుతే ఇక ప్రపంచ వాతావరణ ఒప్పందం 2015 నాటి పారిస్ ఒప్పందం నుండి బయటికి వచ్చి అమెరికా లాంటి దేశాలు మరింత బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ మరింతప్రభావాన్ని కోల్పోతున్నాయి.

-భారత అవినాష్, జనగామ

## అధికారులను నియమించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య అభివృద్ధికి ఎక్కువగా కృషి చేస్తుంది. టీచర్స్, లెక్చరర్స్, నియామకాలనుచేపట్టడం జరిగింది. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారులను కూడా నియమించాలి. ప్రతి జిల్లాలో చాలా తక్కువమంది మండల విద్యాశాఖ అధికారులుండడం వలన ఇతర మండలాలను ఇన్చార్జిగా అదనపు విధులను నిర్వహించడం వలన పరిపాలన పర్యవేక్షణ ఇబ్బందులున్నాయి. మండల పరిధిలో ఉన్న ప్రతి పాఠశాల విద్యార్థులకు విద్య అభివృద్ధికి కృషి చేయాలి. నియామకాలు పూర్తి అయ్యేవిధంగా ప్రభుత్వం కృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

**మనవి** **ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఉద్యోగ కల్పనతోనే దేశాభివృద్ధి సాధ్యం

**డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు**

ప్రజలచే ఎన్నుకున్న మన పాలకులు ప్రజల క్షేమం కోసం పెట్టుబడిదారుల్లాగా ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి ఉద్యోగ కల్పన కల్పిస్తే అప్పుడు దేశం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. అయితే మన పాలకులు మేము పాలించే వాళ్లమే కానీ పెట్టుబడిదారుల్లాగా పెట్టుబడులు పెట్టలేమంటారు. డెమోక్రసీ దేశంలో ప్లూటోక్రసీగా మారింది. దీనిని ఆసరాగా చేసుకుని మన కార్పొరేట్లో పెట్టుబడిదారులు ఉద్యోగ కల్పన చేసేందుకు ఎన్ని రాయితీలు కల్పించిన ఉద్యోగ కల్పన అంతంత మాత్రంగానే ఉంది. అంతేకాకుండా పనిచేస్తున్న ఉద్యోగస్తుల పనిగంటలుపెంచి దేశాన్ని అభివృద్ధి చేస్తామని వారివాదన. పెట్టుబడిదారులకు లాభాలు పెరిగేందుకు పని గంటలు పెంచుతారని 150సంవత్సరాల క్రితమే కార్ల్‌మార్క్స్ అన్నారు. యువజనులు సుదీర్ఘ గంటలపాటు చేసే ఉత్పాదక కృషి ఒక వర్తమాన దేశాన్ని ధనిక దేశంగా మారుస్తుందని యువతరం మనసుల్లో నాటుకునేందుకే వారానికి 70 లేదా 90గంటల పాటు పనిచేయాలని నారాయణమూర్తి సుబ్రహ్మణ్యం చెప్పారు. వారి ఆ వ్యాఖ్యలు నేటి యువతరాన్ని జాతి నిర్మాణానికి పురిగొలిపే పిలుపులు అని భావించవచ్చు కానీ యువత నిరుద్యోగాన్ని తగ్గించేది ఎట్లా? యువతలో నిరుద్యోగత 2011-12లో ఆరుశాతం ఉండగా 2022-23లో 11 శాతానికి పెరిగింది. లక్షల్లో నిరుద్యోగ యువత ఉంటే వేలల్లో కూడా ఉద్యోగాలు నేడు దేశంలో లేవు. ఇక పనిగంటలు పెంచి ఉన్న యువ ఉద్యోగుల ద్వారా పనిచేయిస్తే కొత్తగా ఉద్యోగాలు అసలే ఉండవుకదా? మన యువతకు సాంకేతిక పరిజ్ఞానం లేదని అసలు ఉద్యోగాలు లభించని ఈ రోజుల్లో ఈ ఆలోచన విధానం సరైనదేనా? మరొకవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేడు సాంకేతిక రంగాని శాసించే పరిస్థితి వచ్చింది. యువతకు ఈ సాంకేతిక పరిజ్ఞానం లభించినదే కొత్త ఉద్యోగాలు కల్పనకు. కానీఉన్న ఉద్యోగాలు పోయే పరిస్థితి రాబోయే రోజుల్లో జరుగుతుందని ఈ ఏఐతో 9 కోట్లకు పైగా ఉండే ఉద్యోగాలు పోతాయని, 40శాతం పైగా కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకుంటాయని, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఉద్యోగులపై ఈ ప్రభావం ఉంటుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తాజా నివేదిక తెలియజేసింది. ఈ నేపథ్యంలో పని గంటలు పెంచడం నిరుద్యోగాన్ని నిర్మూలించడం ఆర్థిక అభివృద్ధిని సాధించడం అభివృద్ధిబాటలోయువత అడుగులు వేయడం సాధ్యమేనా? ముందుగా యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి. నిరుద్యోగంతో విదేశాలకు పోయేవారు 2011నుంచి నేటివరకు 16 లక్షల మంది భారతదేశ పౌరసత్వం వదులుకున్నారు. మరొకవైపు విద్యార్థులు కూడా దేశంలో తగిన విద్యా ఉపాధి సౌకర్యాలు లేక విదేశీ విద్యకు ఉపాధికి పరిగెడుతూ అక్కడే స్థిరపడిపోతున్నారు. 2024 నాటికి భారతీయ విద్యార్థులు 8.5 బిలియన్ డాలర్లకు విదేశీ విద్యపై ఖర్చు పెడుతున్నారంటే మన



దేశం ఎటుపోతున్నది అర్థం చేసుకోవచ్చు. అభివృద్ధి అంటే అందరి వృద్ధి అంతేగాని కొందరి వృద్ధి కాదని గాంధీజీ అన్నారు. దేశ ఆదాయం ఎంత అనేది ముఖ్యం కాదు, ప్రజలకు కనీస అవసరాలు తిండి వసతి విద్యా వైద్యం మేరకు జరుగుతున్నది అనేది ముఖ్యం. దేశ ప్రజల స్వయం పోషకత్వం ఉద్యోగ కల్పనతోనే సాధ్యం. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత ప్రతిష్టంగా ఉందో నిర్ణయించడంలో కీలక అంశం నిరుద్యోగమే. ఉత్పత్తి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొంటే ఆదాయాలు పెరిగి వస్తు సేవలకు గిరాకీ ఏర్పడి వస్తు సేవల ఉత్పత్తి అవసరం ఇంకాపెరిగే, ఉద్యోగ కల్పన జరిగే అవకాశాలు మెరుగవుతాయి. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుందనేది తెలిసిందే. జనాభాలో పని చేసే వయసులో ఉన్న వారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగాపాలు పంచుకునేది దేశాన్ని మునుముందుకు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఈదేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిరక్ష్యం చేస్తున్నందున యువతి జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లేకదా? యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి వారి శ్రమే. అయితే శ్రమ ఒకటే సరిపోదు. వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. అంతకుముందు అక్షరాస్యత తప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నా రని బహుళ జాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవదూరంకాదు. ఇంతవరకు దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతి యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించిపోతున్నారు. ఇప్పుడు బహుళ జాతి కంపెనీల యజమానులు కూడా పని గంటలు పెంచి ఉన్న ఉద్యోగుల ద్వారా పనిచేయించాలనుకోవడం దీర్ఘంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. దీని వల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురి కాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్బర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతతో దేశం మెరిసిపోతుంది. మొత్తం శ్రామికులలో కేవలం 4.69శాతం మాత్రమే శ్రామికులకు ఎంతో కొంత నైపుణ్యం కలిగిఉన్నారు. మొత్తం శ్రామికులలో చైనాలు 24శాతం, అమెరికాలో52శాతం, యునైటెడ్ కింగ్డమ్ 68శాతం, జర్మనీలో 75శాతం, జపాన్‌లో 80శాతం, సౌత్ కొరియాలో 96శాతం శ్రామికులకు పూర్తి నైపుణ్యాలతోఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. నేడు మౌలిక వసతుల కల్పనకోసం ప్రభుత్వాలు భారీగా ఉద్యోగకల్పనతో ఆర్థికాభివృద్ధి జరిగి ప్రజల ఆదాయాలు, డిమాండు

# అందరికి ఆరోగ్యం.. రూ. 25 లక్షల బీమా



## ఢిల్లీ ఎన్నికలకోసం కాంగ్రెస్ మేనిఫెస్టో

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశరాజధాని అసెంబ్లీ ఎన్నికలంటేనే అన్ని రాజకీయపార్టీలకు ప్రతిష్టాత్మకం అవుతుంది. ఎవరికి వారు హామీల వర్షం కురిపిస్తున్నారు. బిజెపి అయితే రెండు మేనిఫెస్టోలు విడుదలచేసింది. ఇక అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ అయితే రోజుకొక కొత్త హామీ వినిపిస్తోంది. అన్ని పార్టీలతోను పోలిస్తే చివరికి కాంగ్రెస్ పార్టీకూడా తన మేనిఫెస్టో రెండోసారి విడుదలచేసినట్లే భావించాలి. అందరికీ ఆరోగ్యం పథకం కింద రూ.25 లక్షల వరకూ ఆరోగ్య బీమా కల్పిస్తామంటూ ముందుకువచ్చింది. కీలకంగా ఐదు గ్యారంటీలతో కూడిన మేనిఫెస్టోతో ముందుకువచ్చింది. మహిళలకు ప్రతినెలా రూ.2500 ఆర్థికసాయం ఇస్తామని వెల్లడించింది. మెహంగై ముక్తియోజన కింద సిలిండర్‌కు రూ.500 చప్పున వంటగ్యాస్; ఉచితరేషన్ కిట్, సీనియర్ సిటిజన్లు, వితంతువులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, నిరుపేదలకు నెలకు ఐదువేల చొప్పునపింఛన్ ఇస్తామని ప్రకటించింది. యువతకోసం ప్రైవేటు లేదా ప్రభుత్వరంగంలో ఒక ఏడాది అప్రెంటిస్‌షిప్ నెలకు రూ.8500 భృతి కల్పిస్తామని వెల్లడించింది. ప్యారీదీదీ కింద మహిళలకు ప్రతినెల రూ.2500 ఆర్థికసాయం చేస్తామని ప్రకటించింది. 300 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలు హస్తం పార్టీప్రకటించింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరామ్‌రమేష్ పార్టీ అధ్యక్షుడు దేవేంద్రయాదవ్ బుధవారం ఈమేనిఫెస్టోను విడుదలచేసారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఢిల్లీప్రజలకోసం ఐదు గ్యారెంటీలుప్రకటించారు.

గ్యారంటీ అంటే పౌరుల హక్కు. అర్థం. ఆప్ ,బిజెపిలు ఢిల్లీ కాలుష్యాన్ని కట్టడిచేయలేక పోతున్నాయని విమర్శించారు. ఇక ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే కులగణన నిర్వహిస్తామని పూర్వాంచల్ వాళ్లకోసం ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని దేవేంద్ర యాదవ్ తెలిపారు. కాగా ఫిబ్రవరి ఐదున ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆప్ బిజెపి, కాంగ్రెస్‌లు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి.



సెంచరీ కొట్టేశాం.. రాకెట్, ఉపగ్రహ నమూనాలు చూపిస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు

# ఇస్రో, నాసా సంయుక్త ఉపగ్రహం
# నిసార్ ప్రయోగం త్వరలోనే

## ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్

**శ్రీహరికోట (తడ), జనవరి 29 ప్రభాతవార్త:** ఇస్రో, నాసాలు కలిసి సంయుక్తంగా నిసార్ ఉపగ్రహాన్ని శ్రీహరికోట నుంచి త్వరలో ప్రయోగిస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. జిఎస్ఎల్వి-ఎఫ్16 రాకెట్‌ద్వారా ఈ ప్రయోగం ఉంటుందన్నారు. బుధవారం ఆయన షార్‌లోని మీడియా సెంటర్లో సహచర శాస్త్రవేత్తలతో కలిసి మాట్లాడారు. రాకెట్ ప్రయోగం జరుగుతున్నంత సేపు నూతన సారథి నారాయణన్ కొంత ఉద్విగ్నతతో కనిపించారు. మూడు దశలు రాకెట్ ప్రయోగం ముగిసిన తర్వాత ఆయన ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. పక్కనే ఉన్న షార్ డైరెక్టర్ తదితరులను హత్తుకొని ఆనంద భాష్పాలు కార్చారు. బుధవారం తమిళులకు అత్యంత ఇష్టమైన తైఅమావాస్య కావడంతో పక్కా తమిళవాసి నారాయణన్‌కు అదేరోజు తొలి విజయం లభించింది. అనంతరం మీడియా సెంటర్లో ఆయన సహచర శాస్త్రవేత్తలతో కలిసి ఉపగ్రహం, రాకెట్ నమూనాలు ప్రదర్శించారు. భవిష్యత్ ప్రయోగాల గురించి ఆయన మాట్లాడుతూ గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శ్రీహరికోటలో మూడవ ప్రయోగ వేదిక శంకుస్థాపన కోసం ప్రధాని నరేంద్రమోడీని ఆహ్వానిస్తున్నామని, త్వరలోనే కార్యక్రమాల వివరాలు అందుతాయన్నారు. నాలుగవ ప్రయోగ వేదిక తమిళనాడులోని కులశేఖరపట్టణంలో నిర్మాణంలో ఉన్న సంగతిని గుర్తుచేస్తూ అక్కడ మరో రెండేళ్ల తర్వాత మాత్రమే రాకెట్ ప్రయోగాలు ఉంటాయని చెప్పారు. మిషన్ డైరెక్టర్ థామస్ కురియన్ మాట్లాడుతూ ఖచ్చితమైన ప్లేస్‌కి నావిక్ ఉపగ్రహం ప్రవేశించినట్లు చెప్పారు. వెహికల్ డైరెక్టర్ ధన, అసోసియేట్ వెహికల్ డైరెక్టర్ మేరీ మాథ్యూ, శాటిలైట్ డైరెక్టర్ కార్తీక్‌తోపాటు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ కున్నికృష్ణన్, యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ శంకరన్, శాట్ డైరెక్టర్ నీలేష్ దేశాయ్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ మోహన్, ఇశాక్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్ఆర్ఎస్‌సి డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్, హెచ్ఎఫ్ఎఫ్‌సి డైరెక్టర్ టికె సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# సౌదీలోని జిజాన్‌లో రోడ్డు ప్రమాదం
## తొమ్మిదిమంది భారతీయులు మృతి

**దుబాయి, జనవరి 29:** సౌదీ అరేబియా పశ్చిమప్రాంతంలోని జిజాన్ సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో తొమ్మిది మంది భారతీయులు మరణించడంపట్లసౌదీ విదేశాంగశాఖ తీవ్ర విచారం వ్యక్తంచేసింది. జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్‌కు పూర్తిసమాచారం ఇచ్చామని, పూర్తిసహకారం అందిస్తోందని అధికారులు చెప్పారు. భారత్‌లోని అధికారులు, బాధితకుటుంబాలతో టచ్‌లో ఉన్నామని, ఈఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలనికోరుకుంటున్నట్లు జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం ఎక్స్‌లో పోస్టుచేసింది. మృతులు ఏప్రాంతానికి చెందినవారనేది ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ఈఘటనపై కేంద్ర విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ స్పందించారు. ప్రమాదంలో భారత పౌరుల మరణవార్త తనను తీవ్రంగా కలిచివేస్తోందన్నారు. బాధిత కుటుంబాలతో సంప్రదింపులు జరుపుతున్న జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం అధికారులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకుంటున్నట్లు తెలిపారు.

# 30 లక్షల ఉద్యోగులకు ట్రంప్ ఉద్వాసన!

## ఖర్చు ఆదా పనిలో ట్రంప్ సర్కార్



**వాషింగ్టన్, జనవరి 29:** అమెరికాలోప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బై ఔట్‌ను ప్రకటించింది. ఆఫీస్ ఆఫ్ పర్సనల్‌మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో కూడా జారీ అయింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈనిర్ణయం తీసుకున్నట్లుతెలిపారు. ఈ మేరకు ఒక ఈమెయిల్ 20 లక్షలమంది ఉద్యోగులకు పంపించారు. స్వచ్ఛందంగా ఉద్యోగాలు వదులుకుంటే ఎనిమిదినెలల జీతం ఇస్తారని అందులో ఉంది. ఫిబ్రవరి ఆరవతేదీలోపు తమ నిర్ణయం వెల్లడించాలని స్పష్టంచేసారు.

ఉద్యోగాలు మానేద్దామని అనుకుని ఆగిపోయిన వారు ఈ విధానంఎంచుకోవచ్చని కొవిడ్ తర్వాత చాలా మంది ఉద్యోగులు రిమోట్ విదానంలో పనిచేస్తున్నారని, తాజాగా వారు వారానికి ఐదురోజులు ఆఫీసులకు రావాలని ట్రంప్ సర్కారు తేల్చిచెప్పింది.విధులకు హాజరుకావడం ఇష్టలేని ఉద్యోగులు ఈకొత్తపద్దతి ఎంచుకోవచ్చని చెపుతున్నారు.పదినుంచి 15శాతం మంది ఈ కొత్త వ్యవస్థను ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఇది విజయవంతం అయితే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్లవరకూ తగ్గుతాయనిఅంచనా. ఓవైపు ఫెడరల్ నిధులు రుణాలను నిలిపివేసిన వేళ ఈ వార్త వెలుగులోకి రావడం ఇపుడు సర్వత్రా చర్చనీయాంశం అయింది. స్థానిక సంస్థల ప్రభుత్వాలు, లాభాపేక్షలేని సంస్థలపై ఈప్రభావం ఎక్కువ ఉంటుంది.

2023 చివరినాటికి సుమారు 30 లక్షలమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెపుతున్నాయి. దేశం మొత్తం ఉద్యోగుల్లో 1.9శాతానికి సమానం. ప్యూ రీసెర్చి కేంద్రం లెక్కలప్రకారం ఒక్కో ప్రభుత్వ ఉద్యోగి సగటున 12 ఏళ్లపాటు పనిచేస్తాడు. తాజాగా ట్రంప్ ఆఫర్‌ను కొద్దిశాతం మంది ఆమోదించినా అది ప్రభుత్వపాలన ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావంచూపుతుంది. అనుభవం ఉన్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, నీటిపరీక్షల విభాగం వైమానిక రంగం నిత్యావసర వస్తువుల రక్షణకు సంబంధించిన ఉద్యోగుల సంఖ్య తగ్గవచ్చని అంచనా. మరోవైపు అమెరిన్ ఫెడరేషన్ ఆఫ్‌గవర్నమెంట్ ఎంప్లాయీస్ అధ్యక్షుడు ఎవరెట్ కెల్లీమాట్లాడుతూ వలంటరీ బైఔట్‌గానే చూడాలని డిమాండ్‌చేస్తున్నారు.

# కాంగ్రెస్, ఆప్‌ల పాలనలో చితికిన ఢిల్లీ ప్రజల బతుకులు

## ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశరాజధానిలో వచ్చేనెల 5వ తేదీ తర్వాత ఆప్ సర్కారు పోయి బిజెపి ప్రభుత్వం వస్తుందని, ఈమాట తాను చెప్పడంలేదని యావత్ ఢిల్లీప్రజలంతా ఆదే అంటున్నారని ప్రధానిమోడీ అన్నారు. ఢిల్లీ ప్రజలు ఇంటింటికీ నల్లానీళ్లు కావాలని ట్యాంకర్ మాఫియానుంచి విముక్తికల్పించాలని కోరుకుంటున్నారని ప్రధానిచెప్పారు. గత 11 ఏళ్లుగా అదికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ వారి ఆశలను నెరవేర్చడంలో విఫలం అయిందని విమర్శించారు. ఆప్ అబద్ధపు ఆహామీలను ఇపుడు ఢిల్లీప్రజలు నమ్మేపరిస్థితిలో లేరని, ప్రజలు డంబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఈసభకు హాజరయిన జనసంఖ్యే చెపుతోందన్నారు.

ఢిల్లీ బిజెపి విడుదలచేసిన మేనిఫెస్టోను ప్రధాని ప్రశంసించారు. అన్ని వర్గా లకు సంక్షేమఫలాలు అందించేలా మానిఫెస్టో ఉందన్నారు. 21వ శతాబ్దంలో ఢిల్లీని కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్లు, ఆప్ 11 ఏళ్లు పాలించాయని, అయినా ఢిల్లీప్రజల బతుకుల్లో చెప్పుకోదగిన మార్పులు రాలేదని ప్రధాని విమర్శించారు. నిత్యం ట్రాఫిక్ జామ్‌లు పేలవమైన మౌలిక సదుపాయాలుడ్రైనేజి వ్యవస్థ కాలుష్యం మురుగునీరు తదితర సమస్యలు ఢిల్లీప్రజలను వేధిస్తున్నాయన్నారు.

కాగా సుమారు 27 ఏళ్లుగా ఢిల్లీలో అధికారానికి దూరమైన బిజెపి ఈసారి కచ్చితంగా అదికారంలోకి రావాలని పట్టుదలగా ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ కూడా పూర్వవైభవాన్ని సంతరించుకునేందుకు ప్రయత్నిస్తోందని మళ్లీ అధికారం తమదేనని ఆప్‌కూడా ధీమాతో ఉంది. పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో ఢిల్లీ నియోజక వర్గాల్లో ప్రధానిమోడీ తన ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ప్రధానితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, పార్టీ అధ్యక్షుడు జెపినడ్డా తదిత రులు కూడా ప్రచారంలో తమ జోరుహోరును కొనసాగిస్తున్నారు. మోడీ తన ప్రచారం మొత్తం కాంగ్రెస్, ఆప్‌లపైనే ఎక్కుపెట్టారు. హర్యానా యమునానదిని కలుషితం చేస్తోందని విష పూరితంచేస్తోందని ఆరోపించడంపై మోడీ మండి పడ్డారు.

హర్యానా ఢిల్లీలో నివసించేప్రజలు ఒకరు కాదా అని హరియానా ప్రజల బంధు వులు ఢిల్లీలోలేరా, తమ సొంతప్రజలు తాగే నీటిని హర్యానా విషపూరితంచేస్తుందా అని ప్రశ్నించారు. హర్యానాపంపిస్తున్న నీటిని ఢిల్లీలో ప్రతి ఒక్కరు వాడుకుంటున్నారని, అందులో ఈ ప్రధాని కూడా ఉన్నారనికేజ్రీవాల్ వ్యాఖ్యలను ప్రధాని తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో ట్రాఫిక్ జామ్‌లు, నీళ్ల నిలవడం కాలుష్యం అన్ని సమస్యలు అలాగే ఉన్నాయని, మీ ఓటుమాత్రమే వీటికి విముక్తి కల్పిస్తుందని అన్నారు.



# కేజ్రీవాల్‌పై హర్యానా ప్రభుత్వం కేసునమోదు

**న్యూఢిల్లీ,జనవరి 29:** ఆమ్ ఆద్మీ పార్టీఅధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై హరియాణాప్రభుత్వం కేసునమోదుచేస్తున్నట్లు మంత్రి విపుల్‌గోయల్ వెల్లడించారు. యమునా నదిని బిజెపి ప్రభుత్వం విషపూరితంచేస్తోందని కేజ్రీవాల్ చేసిన అసంబద్ధమైన ఆరోపణల నేపథ్యంలో ఈచర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కేజ్రీవాల్ మా ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల హర్యానా ఢిల్లీప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆయన నిరాధార ఆరోపణలు చేస్తుంటే మేం ఊరికే విడిచిపెట్టమని దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని కేజ్రీవాల్‌మాటలు అవాస్తవమని నిరూపిస్తామని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేసారు. హర్యానాలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యమునానదిలోకి కావాలనే పారిశ్రామిక వ్యర్థాలను వదులుతోందని కేజ్రీవాల్ సోమవారం ఆరోపించారు.

నదిలో విషం కలపడంద్వారా ప్రజలను హత మార్చాలని చూస్తోందన్నారు. ఉద్దేశ పూర్వకంగానే పారిశ్రామిక వ్యర్థాలను డంప్ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇదే అంశంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశి విలేకరులతో మాట్లాడుతూ యమునను కలుషితంచేయడం జల ఉగ్రవాదం అని అభివర్ణించారు. హరియాణా నుంచి ఢిల్లీకి ప్రవహిస్తున్న యమునా నదిలో అమ్మోనియం స్థాయిలు ఆరురెట్లు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాగా కేజ్రీవాల్‌చేసిన ఆరోపణలను ఢిల్లీ జల్‌బోర్డు కొట్టిపడేసింది. ఈ ఆరోపణల్లో నిజం లేదని ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని ఢిల్లీ జల్‌బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి హితవుపలికారు. ఈ అంశాన్ని ఎల్జీదృష్టికి తీసుకెళ్లాలని ఛీఫ్ సెక్రటరీని కోరారు.

# లోక్‌సభలో మెజారిటీ లేకున్నా బిజెపికే అధికారం..

## అందుకు కాంగ్రెస్ పార్టీనే కారణం! : మమతా బెనర్జీ



**కోల్‌కతా, జనవరి 29:** గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి అధికారం రావడానికి కాంగ్రెస్సే కారణమంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ పుస్తక ప్రదర్శన సందర్భంగా బంగ్లార్ నిర్బచోన్ ఒ అమ్రా పేరుతో తాను రాసిన మూడు పుస్తకాలను ఆమె విడుదల చేశారు. ఆ పుస్తకంలో 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై లోతైన విశ్లేషణ చేశారు. అయితే బిజెపి గెలుపుకు కాంగ్రెస్ కారణమని అందులో దీదీ పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ఓటమి లక్ష్యంగా ప్రతిపక్షాన్నీ ఓ కూటమిగా ఏర్పడ్డాయి. అన్ని కార్యక్రమాలను ఉమ్మడిగా ముందుకు తీసుకెళ్లాయి.

కానీ నాయకత్వం కోసం కూటమి లోని అభ్యర్థులు పరస్పరం పోటీకిదిగారు. తృణమూల్ కాంగ్రెస్ శాయశక్తులా కృషి చేసి నప్పటికీ కాంగ్రెస్ వైఫల్యం కారణంగా ఇండియా కూటమికి గెలుపు దక్కకుండా పోయింది. మెజారిటీ రాకపోయినా బిజెపి అధికారం దక్కింది. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన సీట్లు కూడా మిత్రపక్షాల మద్దతు వల్లే దక్కాయి. ఇండియా కూటమికి ఎక్కువ మద్దతు రావడానికి తృణమూల్ కాంగ్రెస్ కారణం. మా ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా ప్రజా మద్దతు లభించింది. రాష్ట్రంలో సిపిఎం నేతృత్వంలోని వామపక్షాలతో కాంగ్రెస్ సీట్ల పంపకాల ఒప్పందం చేసుకున్నప్పటికీ టిఎంసికి వ్యతిరేకంగా తీవ్రంగా పనిచేసింది. బిజెపితో రహస్య ఒప్పందం చేసుకుంది అని ఆమె ఆరోపించారు.

గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే 240 స్థానాలు గెలుచుకుని భారీ విజయం సాధించింది. మూడోసారి అధికారం చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే.మరోవైపు, ఇండియా కూటమి కూడా గట్టిపోటీ ఇచ్చింది. అయినప్పటికీ అధికారం సొంతం చేసుకోలేక పోయింది. దీనికి కాంగ్రెస్ అతివిశ్వాసమే కారణమంటూ భాగస్వామ్య పార్టీలన్నీ విమర్శలు చేస్తున్నాయి. తాజాగా టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ తన పుస్తకంలో లోక్‌సభ ఎన్నిలపై లోతుగా విశ్లేషణ చేశారు.

# మహాకుంభ్‌కు ప్రత్యేకరైళ్లను నిలిపివేసిన రైల్వేశాఖ

**మహాకుంభ్‌నగర్, జనవరి 29:** మౌని అమావాస్య సందర్భంగా కుంభమేళాలో విపరీతమైన రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో దీనదయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్‌నుంచి ప్రయాగరాజ్‌కు వెళ్లడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక రైళ్లను నిలిపివేసినట్లు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రైల్వే డివిజన్ కమర్షియల్ మేనేజర్ మనీష్ కుమార్ తెలిపారు. అధికారులనుంచి మళ్లీ ఉత్తర్వులు వచ్చేంతవరకూ సాధారణ రైళ్లు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు త్రివేణి సంగమం ఘాట్‌కు భక్తులు వస్తున్న వాహనాలు బస్సులను ప్రయాగరాజ్ సరిహద్దుల్లో 24 గంటలపాటు నిలిపివేసామన్నారు. కుంభమేళాప్రాంతంలో ఇప్పటికే పదికోట్లమంది ప్రజలు ఉన్నట్లు అదికారులు అంచనావేస్తుండటంతో 24 గంటలపాటు ఇతరులను అనుమతించడంలేదని జిల్లామేజిస్ట్రేట్ దినేశ్‌చంద్ర అన్నారు.

మరోవైపు ఇతరప్రాంతాలనుంచి ప్రయాగరాజ్‌కు వస్తున్న రైలు సదుపాయాలను ఆపివేయలేదని భారతీయ రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాగరాజ్‌నుంచి భక్తులను తిరిగి తీసుకువెళ్లేందుకు అదనంగా 360 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసామన్నారు. రైల్వేస్టేషన్‌లో రద్దీని ఎప్పటికప్పుడు నివారించడానికి తగిన చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రజలు భద్రతా నియమాలు పటించి తమతో సహకరించాలని కోరారు. ప్రయాగరాజ్‌లో కొనసాగుతున్న మహాకుంభ మేళాకు మౌని అమావాస్య సందర్భంగా కోట్ల మందిప్రజలు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో కనీసం 20 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. మరో 100 మందికిపైగా గాయపడినట్లు సమాచారం త్రివేణిసంగమం ప్రధానకేంద్రం వద్దకు రాకుండా సమీపంలోని ఘాట్లవద్ద పుణ్యస్నానాలు ఆచరించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. అయితే మరణాల సంఖ్యపైయూపి సర్కారు ఇంకా అదికారిక ప్రకటన మాత్రంచేయలేదు.

# శిశువు కడుపులో పిండం..

## మహారాష్ట్రలోని బుల్దానా ఆసుపత్రిలో చోటు చేసుకున్న ఘటన..

**ముంబయి, జనవరి29:** మహారాష్ట్రలో ఓ అరుదైన ఘటన వెలుగు చూసింది. ఓ గర్భిణి కడుపులో పెరుగుతున్న శిశువు కడుపులో పిండం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర బుల్దానా జిల్లాలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో 32 ఏళ్ల గర్భిణి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఆ పరీక్షల్లో గర్భస్థ శిశువు కడుపులో పిండం ఉన్నట్లు బయటపడింది. దీన్ని ఫీటస్ ఇన్ ఫీటుగా పిలుస్తుంటారని వైద్యులు తెలిపారు. కవలలు ఏర్పడే క్రమంలో అడ్డంకులు కలిగి ఇలాంటివి జరుగుతాయట. ఇలాంటి అరుదైన కేసులు ప్రపంచవ్యాప్తంగా 200 నమోదు కాగా భారత్‌లో 15,20 కేసులు వెలుగచూశాయని అక్కడి డాక్టర్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యంగానే ఉన్నారని ఆమెకు సాధారణ కాన్పు అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. అయితే పుట్టిన వెంటనే ఆ బిడ్డకు ప్రత్యేక సంరక్షణ అవసరమన్నారు.

# వైట్‌వౌస్‌లోకి ఇక న్యూమీడియా ఎంట్రీ

**వాషింగ్టన్, జనవరి 29:** శ్వేతసౌధంలో రెండోసారి అధ్యక్షుడిగా పగ్గాలుచేపట్టిన డొనాల్డ్‌ట్రంప్ కొత్త ఒరవడికి నాంది పలుకుతున్నారు. వైట్‌హౌస్‌లో సాంప్రదాయ మీడియాతోపాటు ఇన్‌ఫ్లుయెన్సర్లు, పాడ్‌కాస్టర్లు, కంటెంట్ క్రియేటర్లకు చోటు కల్పించినట్లు మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ మీడియాకు వెల్లడించారు.

లక్షలమంది అమెరికన్లు యువత సాంప్రదాయేతర మీడియాపై ఎక్కువ ఆధారపడుతున్నారని అందుకే స్వతంత్ర పాత్రికేయులు, పాడ్‌కాస్టర్లు, సోషల్‌మీడియి ఇన్‌ఫ్లూయెన్సర్లు, కంటెంట్‌క్రియేటర్లకు వైట్ హౌస్‌లో అవకాశం కల్పిసున్నామని, ఇది అధ్య క్షుడు ట్రంప్ సందేశాలు వీలైనంత ఎక్కువ మందికి చేరేలా చేస్తుందని అదే మా బృందం కర్తవ్యంకూడా అని లీవిట్ తెలిపారు. సాంప్రదా యంగా వస్తున్న మీడియా బ్రీఫింగ్ రూమ్‌లో ప్రెస్ సెక్రటరీ సిబ్బందికి రిజర్వుచేసిన మొదటి ముందువరుస సీటును న్యూమీడియా సీటుగా మారుస్తున్నట్లు వెల్లడించారు. యాక్సియోస్, బ్రెయిట్ బార్ట్ వంటి ఔట్‌లెట్లకు రోజూ శాశ్వత సీటు కల్పిస్తామని హామీఇచ్చారు. గతపాలనలో రద్దయిన 400 మంది జర్నలిస్టుల ప్రెస్ పాస్‌లను తిరిగిపునరుద్ధరిస్తామన్నారు.

# సెర్బియా సంక్షోభంలో ప్రధాని రాజీనామా!

**బెల్‌గ్రేడ్, జనవరి 29:** సెర్బియాలోని నోవీసాడ్ నగరంలో గత ఏడాది నవంబరులో రైల్వేస్టేషన్ ముఖద్వారం పైకప్పు కూలి 15 మంది మరణించినప్పటినుంచి విద్యార్థులుచేపట్టిన అవినీతి నిర్మూలన ఉద్యమం ఉధృత రూపం దాల్చింది. ఉద్యమ తీవ్రతకు తలొగ్గిన ప్రధాన మంత్రి మిలోస్ వుచెవిచ్ రాజీనామాచేసారు. అయినా దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ ఉచిచ్ నిరంకుశ పాలనపై ప్రజల ఆగ్రహం చల్లారడం లేదు. ప్రధాని వుచెవిచ్‌తో రాజీనామా చేయిస్తే అంతమాత్రాన సమస్య పరిష్కారం అవుతుందని ఉచిచ్‌భావిస్తే అంతకంటే పెద్దపొరపాటు మరోటి ఉండదని బెల్‌గ్రేడ్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు బ్రానిమిర్ జొవానోవిచ్ అన్నారు. సెర్బియాలో నియంతృత్వం నశించాలంటే సంపూర్ణ రాజకీయ మార్పులు రావాలని ఆయన ఉద్ఘాటించారు. అవినీతినిర్మూలనకు విద్యార్థులుచేపట్టిన ఉద్యమానికి మేధావులు, న్యాయమూర్తులు, రైతులు, న్యాయవాదులు నటులు కూడా మద్దతు తెలుపుతున్నారు.

ప్రభుత్వ అవినీతివల్లే రైల్వేస్టేషన్ ముఖద్వారా పైకప్పు కూలిందని ఆరోపిస్తూ విశ్వవిద్యాలయ విద్యార్థులు సోమవారం రాజ ధాని బెల్‌గ్రేడ్ వీధుల్లో 24 గంటలపాటు రవాణాను స్తంభింపచేసారు. వీరికి మద్దతుగా అన్ని రంగాలవారూ వీధుల్లోకి వచ్చారు. ప్రధానివుచెవిచ్ రాజీనామాను సెర్బియా పార్లమెంటు 30 రోజుల్లో ఆమోదించి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయడమాలేక మధ్యంతర ఎన్నికలు జరిపించడమా అన్ని తేలాల్సి ఉంది. మంత్రివర్గంతో అధ్యక్షుడు ఇదే విషయమై చర్చలు జరుపుతున్నారు.

# గుండెపోటుతో ఆసుపత్రికి వచ్చిన మహిళ..
# పట్టించుకోని డాక్టర్, వైద్యం అందక మృతి!

**లక్నో, జనవరి 29:** ఓ వైద్యుడి నిర్లక్ష్యం కారణంగా మహిళ మృతిచెందిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని మైన్‌పురిలో చోటుచేసుకుంది. గుండెపోటుతో బాధపడుతున్న మహిళను కుటుంబసభ్యులు ఆసుపత్రికి తీసుకువచ్చినా వైద్యులు సరైన సమయంలో వైద్యం అందించకపోవడంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైన్‌పురి జిల్లాకు చెందిన ప్రవేశ్‌కుమారి(60) అనే మహిళకు ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబసభ్యులు ఆమెను వెంటనే సమీపంలోని మహారాజా తేజ్‌సింగ్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న డాక్టర్ ఆదర్శ్ సెంగార్‌ను సంప్రదించగా బాధితురాలి వద్దకు నర్సులను పంపి ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చూస్తూ కూర్చున్నాడు. మహిళ కుటుంబ సభ్యులు వైద్యం చేయాలని అడిగినా పట్టించుకోలేదు. అయిదు నిమిషాల పాటు బాధతో విలవిలలాడిన బాధితురాలు సరైన వైద్య సహాయం అందకపోవడంతో ప్రాణాలు కోల్పోయింది. ఆగ్రహించిన మృతురాలి కుటుంబసభ్యులు డాక్టర్‌పై దాడి చేశారు. దీంతో ఆసుపత్రికి సిబ్బందికి మధ్య వివాదం నెలకొంది. వైద్యం చేయమని పదే పదే అడిగినా తమ తల్లి ప్రాణం పోయేదాకా డాక్టర్ రీల్స్ చూస్తూ కూర్చున్నాడని మృతురాలి కుమారుడు గురుశరణ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.

తమ తల్లికి ఎందుకు వైద్యం చేయలేదని ప్రశ్నించినందుకు వైద్యుడు తమపై దాడి చేశాడని పేర్కొన్నాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వైద్యుడిపై కేసు నమోదు చేశారు. చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సిసిటివిని పరిశీలిస్తున్నామని, ఆరోపణలు నిజమైతే వైద్యుడిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

# ప్రభుత్వానికి వ్యవసాయం అత్యంత ప్రాధాన్యం

## వ్యవసాయ రంగానికి రూ.50 వేలకోట్ల ఖర్చు: అగ్రివర్సిటీ విద్యార్థులతో ఇష్టాగోష్టిలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



బుధవారం ఇష్టాగోష్టి కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**అత్తాపూర్ జనవరి29,ప్రభాతవార్త:** ప్రభుత్వానికి వ్యవసాయం అత్యంత ప్రాధాన్యతాంశమని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, వడ్లకు బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో పథకాలని అమలు చేస్తున్నామని వివరించారు. ఏడాదికి వ్యవసాయ రంగానికి సుమారు 50వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని తెలిపారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఆయన సందర్శించి విద్యార్థులతో ఇష్టాగోష్టి కార్యక్రమంలో ప్రసం గించారు. తన సొంత జిల్లాలో ఉన్న ఈ విశ్వవిద్యాలయం అంటే తనకెంతో అభిమా నమన్నారు. అలాగే తన జిల్లా పరిధిలోని తాండూర్ కందికి భౌగోళిక గుర్తింపు లభించి అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించడం సంతోషదాయకం అని స్పీకర్ అన్నారు. ఈ గుర్తింపు వెనక పిజెటీఏయూ కృషి ఎంతో ఉందన్నారు. సమర్థుడు, మేధావి అయిన ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య నేతృ త్వంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆకాంక్షి ంచారు. విశ్వవిద్యాలయం భూ ములు మరియు ఆస్తుల పరిర క్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అందుకు తాను పూర్తిగా సహ కరిస్తానన్నారు. విశ్వవిద్యాలయానికి సంబంధించి నిధులు, నియామకాలు, బోధన బోధనేతర సమస్యల గురించి స్థానిక శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్, ఉపకుల పతిని తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తామని హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయ సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. రైతుల కళ్ళల్లో కొత్త వెలుగులు తీసుకురా వడానికి కృషి చేస్తామని ఆల్దాస్ జానయ్య వివరించారు. స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామ్యం కుదుర్చుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాల యానికి నిధులు పెంచాలని, నియామకాలు చేప ట్టాలని, కొత్త వసతి గృహాలు నిర్మించాలని విద్యార్థులు కోరారు. అలాగే పరిశో ధనలకి నిధులు అత్యధికంగా కేటాయించాలని, ఖాళీ పోస్టుల్ని భర్తీ చేయాలని, హెల్త్ కార్డులు, మెడికల్ రీయింబర్స్ నిధులు మంజూరు చేయాలని బోధన, బోధ నేతర సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వవి ద్యాలయం అధికారులు, బోధన, బోధనేతర

# కొత్త విస్తరణ పద్ధతులను అభివృద్ధి చేయాలి

## ఐకార్-క్రిడా ఆధ్వర్యంలో వర్షాధార వ్యవసాయంపై అంతర్జాతీయ సదస్సు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జన వరి29:** వర్షాధార రైతులను ఆదుకోవడానికి, వ్యవసాయ ఆదాయాన్ని పెంచడానికి విధాన మద్దతు ఎంతో అవసరం ఉందని ఐకార్-క్రిడా ఆధ్వర్యంలో వర్షాధార వ్యవసాయంపై జరిగిన అంతర్జాతీయ సదస్సు అభిప్రా యపడింది. కొత్త విస్తరణ పద్ధతులను అభివృది చేయడానికి కృషి చేయాల్సి ఉందని పేర్కొంది. వర్షాధార వ్యవసా యంపై స్థితిస్థాపకత, స్థిరమైన జీవనోపాధి కోసం మార్గాలను నిర్మించడం అనే అంశంపై ప్రధానంగా చర్చించారు. బుధవారం హైదరాబాద్ లోని క్రిడా(సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డ్రైలాండ్ అగ్రికల్చర్) పరిశోధనా కేంద్రంలో ఈ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన 750మందికి పైగా ప్రతినిధులు, రైతులు, స్వచ్ఛంద సంస్థ అధికారులు, వివిధ వ్యవసాయ ఇన్‌పుట్‌లతో వ్యవహరించే ప్రైవేట్ రంగ అధి కారులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐకార్ డైరెక్టర్ జనరల్ హిమాంశు పాటక్ సదస్సు కార్యక్రమాలను వివరించారు. ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎఐసిఆర్‌పిడిఏ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ జెవిఎన్ఎస్ ప్రసాద్, ఐఎస్‌డిఏ ప్రతినిధులు,



బుధవారం జరిగిన సదస్సులో అవార్డులను ప్రదానం చేస్తున్న దృశ్యం

విశిష్ట ప్రముఖులందరికీ స్వాగతం పలికారు. క్రీడా డైరెక్టర్ డాక్టర్ జురీ సింగ్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థకు వర్షాధార వ్యవసాయం ప్రాము ఖ్యత గురించి సభకు తెలియజేసారు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.కె. చౌదరి మాట్లా డుతూ వర్షాధార వ్యవసాయంలో ఎదురవుతున్న వివిధ ఒత్తిళ్లు, సమస్యలను అధిగమించడంలో రైతు సమాజానికి సహాయపడే సాంకేతికతలు, సిఫార్సులు మరియు విధాన క్లుప్తాలను తీసుకురావాలని ప్రతినిధులను కోరారు. ఇక్రిసాట్ డైరెక్టర్ జనరల్ డ్రైల్యాండ్స్ వ్యవసాయంపై క్రీడా చేస్తున్న అందిస్తున్న సహకారాన్ని ప్రస్తావించారు. ఐకార్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు మాట్లా డుతూ వర్షాధార వ్యవసాయం ఉత్పాదకతను పెంపొం దించడానికి స్థితిస్థాపకతను తీసుకు వచ్చినందుకు పరిశోధకులను అభినం దించారు. ఈ సదస్సు విస్తారిత సారాంశాలు సమావేశానికి సంబంధించిన ఇతర ప్రచురణల సంగ్రహాన్ని ప్రముఖులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైలాండ్ అగ్రికల్చర్‌కు చెందిన ప్రముఖులకు అవా ర్డుల ప్రదానోత్సవం జరిగింది. ఎస్‌డిఏ కోశా ధికారి డా.పి.కె.పంకజ్ ధన్యవాదాలతో కార్యక్ర మం ముగిసింది. ప్రారంభోత్సవం అనంతరం ఎగ్జిబిషన్ స్టాల్‌ను ప్రారంభించారు.

# మతత్వశక్తులను ఓడించడానికి లౌకికశక్తులు కలిసిపోరాడాలి

## సిపిఎం రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లీకి మహేష్‌కుమార్‌గౌడ్ అభినందనలు

**హైదరాబాద్,జనవరి 29 ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో మతతత్వ శక్తులను అవినీతి పరులను నియంతలను ఓడించేందుకు లౌకికభావ సిద్ధాం తాలలో కలిసి పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ కొత్తగా ఎన్నికైనా రాష్ట్రసిపిఎం కార్యదర్శిని కోరారు. నూతంగా ఎన్నికైన కార్యదర్శికి జాన్‌వెస్లీకి మహేష్‌కుమార్‌గౌడ్ అభినందనలు తెలిపారు. బుధవారం ఫోన్‌చేసి తాను నమ్మిన సిద్ధాతంను నిబద్ధతతో ఆచరిస్తూ ప్రజలను పోరాటాలకు సమీకరించడంలో అద్వితీయమైన పాత్రను పోషి స్తువచ్చారని అదేవిధంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలను సమీకరించడానికి మీ కార్యదర్శి పదవి తోడ్పాటు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సిపిఎంలో సామన్య కార్యకర్తగా అంచెలం చెలుగా ఎదిగిన వెస్లి ప్రజలను పోరాట్లో సమీక రిస్తూ ఇంకా ఉన్నత నాయకుడిగా ఎదుగాలని అభినందిస్తూ టిపిసిసి చీఫ్ హర్షం తెలిపారు.

# కుంభమేళా బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,జనవరి 29,ప్రభాతవార్త:** కుంభమేళా తొక్కిసలాటలో చనిపోయిన బాధిత కుటుం బాలకు కేంద్రప్రభుత్వం,ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం బాసటగా నిలువాలని అన్ని విధాలుగా వారిని ఆదుకోవాలని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ అధ్య క్షులు మహేష్‌కుమార్‌గౌడ్ డిమాండ్‌చేశారు. కుం భమేళా తొక్కిసలాటలో భక్తులు మృతి చెందిన సంఘటనపై మహేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

మౌని అమావాస్య కావడంతో దేశవ్యా ప్తంగా భక్తులు కోట్లమంది తరలివచ్చారని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భద్రత చర్యలు చేపట్టాల్సి ఉండాల్సిందని అన్నారు.

# బిజెపిది గాడ్సేఆలోచన..కాంగ్రెస్‌ది మహాత్మాగాంధీ విధానం

## రేవంత్ ప్రజాయజ్ఞంకు అడ్డుపడుతున్న బిజెపి, బిఆర్ఎస్‌లు: నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి

**హైదరాబాద్,జనవరి 29,ప్రభాతవార్త:** బిజెపిది గాడ్సే ఆలోచన కాంగ్రెస్‌ది మహాత్మాగాంధీ ఆలో చన విధానం రాహుల్‌గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం చేస్తుండని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రి చేయడానికి సిఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు భుజాన వేసుకోవాలని ఆయన కోరారు. బిజెపి, మోడీ ప్రభుత్వం అంబెద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని విమర్శించారు. అమిత్‌షా రాజ్యసభలో అంబెద్కర్‌ను అవమా నించాడని అన్నారు. అమిత్‌షాను లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్ప మన్నాడు కానీ చెప్పలేదు.రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్‌గాంధీ పోరాటం చేస్తున్నాడని అన్నారు. రేవంత్‌రెడ్డిని సవ్యసాచి అని అందరు పిలుస్తున్నారని రాజకీయాలు చేస్తూనే ఆయన అభివృద్ధి సంక్షేమం తెలంగాణలో పరిగెత్తి



స్తున్నారని అన్నారు. దేశనేతగా జాతీయనేతగా ఎదుగుతున్నాడని పేరును అనతికాలంలోనే తెచ్చుకున్నాడని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికోట్లు రూపాయలు ఇచ్చిందో చర్చకు కెటిఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు.హరీష్‌రావు, కెటిఆర్ బిఆర్ఎస్ పార్టీ క్యాడర్‌కోసం మాట్లాడితే కాంగ్రెస్ ప్రజల కోసం మాట్లాడుతోందని ఆయన అన్నారు.కాంగ్రెస్ పేద రైతులను ఆదుకొంటున్నదని పదేళ్ళలో భూమి లేనివారిని మీరు ఆదుకోలేదని ఆయన అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రజల కోసం యజ్ఞం చేస్తూంటే బిజెపి,బిఆర్ఎస్ నాయకులు చెడగొ డుతున్నారని ఆవేదన చెందారు. తెలంగాణలో ఫెడరల్ వ్యవ స్థకు వ్యతిరేకంగా బిజెపి నాయకులు మాట్లా డుతున్నారని ఆరోపించారు. మేం ఇందిరమ్మ ఇళ్ళు కేవలం కాంగ్రెస్‌పార్టీకి మాత్రమే ఇవ్వడం లేదని అన్నారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గద్దర్‌కు అవార్డు ఇవ్వాలని కోరారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రధానం చేయడం స్వాగతిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌కు ప్రపం చవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చి దావోస్‌లో లక్షా త78వేల కోట్లు పెట్టుబడులు ముఖ్యమంత్రి తీసుకొచ్చారని చెప్పారు.

# ఉపాధ్యాయ వృత్తిలో లేని వారిని గెలిపించొద్దు

## టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫిబ్రవరి 27న జరగనున్న నల్గొండ, కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్ని కల్లో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, వై అశోక్ కుమార్ లను గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ సంఘాలు ఉపాధ్యాయ లోకానికి విజ్ఞప్తి చేశాయి. రెండు సంఘాల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులతో కలిసి సంఘాల నాయ కులు బుధవారం టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యా లయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సమా వేశంలో టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ రవి, సిహెచ్ అనిల్ కుమార్, ఎ వెంకట్, ఎన్ తిరుపతి, ఎమ్మెల్సీ అలు గుబెల్లి నర్సిరెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఫిబ్రవరి 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యా య నియోజకవర్గం నుండి ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్‌కరీంనగర్ ఉపాధ్యాయ నియోజక వర్గం నుండి టిపిటిఎఫ్ మాజీ అధ్యక్షుడు వై అశోక్ కుమార్‌ను గెలిపించాలని టిఎస్ యుటి ఎఫ్, టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీలు పిలుపుని చ్చాయి. రెండు సంఘాల తరపున పోటీ చేస్తున్న నాయకులు మూడు దశాబ్దాలకుపైగా ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేసి, నిబద్ధతతో వ్యవహరించారని తెలిపారు. 2019 మార్చిలో నల్లగొండ నియో జకవర్గం నుండి ఎన్నికైన నర్సిరెడ్డి గత 6 సంవత్సరాలుగా ఆదర్శవం తమైన పనితీరు కనబరిచారని తెలిపారు. వై అశోక్ కుమార్ టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్ పిసి) స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా అనేక పోరా టాలకు నాయకత్వం వహించారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం సమయంలో టిజెఎసి నాయకునిగా ప్రొఫెసర్ కోదండరామ్‌తో కలిసి పనిచేశారని గుర్తు చేశారు.

# విద్యతోనే వికాసం: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** జీవితంలో అన్నిటికంటే ఉత్తమమైనది విద్య అని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం లకిడికాపూల్‌లోని ఫిక్కి కార్యాలయంలో విద్యాదన్ స్వచ్ఛంద సంస్థ స్కాలర్‌షిప్‌ల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరు అయ్యారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యతోనే వికాసం సాధ్యపడుతుందన్నారు. మాజీ ప్రధాని మన్మో హన్ సింగ్ ప్రభుత్వం విద్యా హక్కు చట్టం తెచ్చి 6-14 సంవత్సరాల మధ్య పిల్లలకు నిర్బంధ విద్యను ప్రవేశపెట్టిందని, విద్యను ఎవరు దోచు కోలేరు, విద్య పంచుకుంటేనే విజ్ఞానం పెరు గుతుందన్నారు. ఆ ఉద్దేశంతో విద్యదన్ ఫౌం డేషన్ పనిచేయడం అభినందనీయం అన్నారు. మీ ప్రయత్నాలకు మా ప్రభుత్వం అండగా ఉం టుందన్నారు. విద్య ద్వారానే నా లైఫ్ ఈ స్థా యికి వచ్చిందన్నారు. నేను టెన్త్ క్లాస్ వరకు చదు వుకున్నానని, తర్వాత పదేళ్లపాటు అజ్ఞాత జీవి తం గడిపానన్నారు. బయటకొచ్చిన తర్వాత తిరిగి విద్యార్థిగా చదువును కొనసాగిం చానని అన్నారు.



బుధవారంవిద్యాదన్ స్వచ్ఛంద సంస్థ స్కాలర్‌షిప్‌ల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క

చదువుకోవాలి అన్న పట్టుదలతో ఎల్.ఎల్.బి, ఎంఎ, పిహెచ్‌డి పూర్తి చేశానని, ఎమ్మెల్యేగా మం త్రిగా ఉన్నా విద్యను ఆపలేదన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా ఎంఏ కోర్సును జాయిన్ అవ్వాలనుకుంటున్నానని అన్నారు. అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం గొప్పది, జ్ఞానాన్ని లక్షల మందికి పెంచడం ద్వారా సమాజ అభి వృద్ధికి కృషి చేసిన వాళ్లమ వుతామన్నారు. విద్య, అభివృద్ధిలో నేటికీ అంత రాలు కొనసాగుతు న్నాయన్నారు. మానవ విలువలను, సంబం ధాలను పటిష్టం చేసే విద్యను ప్రోత్సహించాల న్నారు. పేదలకు విద్య అందించే విద్యాధన్ ఫౌండేషనుకు మా ప్రభుత్వ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు.

# సంజయ్ నువ్వు కార్పొరేటర్ కాదు..కేంద్రమంత్రివి

## జిఎస్‌టి నిధులు రాబట్టడంలో పదేళ్లలో బిఆర్ఎస్ విఫలం: ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 29,ప్రభాతవార్త:** బిజెపి నాయకుడు బండి సంజయ్‌కుమార్ కార్పొరేటర్ కాదని కేంద్రమంత్రి అని గుర్తు పెట్టుకోవాలని భువగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లా డుతూ పద్మ అవార్డుల విషయంలో బండి సంజయ్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని విమర్శించారు.పద్మశ్రీ అవార్డుల విషయం పార్లమెంట్‌లో జిరో అవర్‌లో లేవనెత్తుతామని అన్నారు.తెలంగాణ ప్రజలు ఎనిమిది మంది బిజెపి ఎంపిలను గెలిపించారు విభజన హామిల గురించి మాట్లాడాలని ఆయన డిమాండ్ ఇచ్చారు.కేంద్రం బీహార్,ఏపికి ఇచ్చిన ప్రాధాన్యత తెలంగాణకు ఇవ్వట్లేదు అందుకే బడ్జెట్‌లో మొండి చేయిచూపిస్తున్నారని అని అన్నారు. కిషన్‌రెడ్డి దావోస్ పర్యటనను, కంపెనీలపై నెగెటివ్ ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రం కోసం సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్ళారో కెటిఆర్‌ను అడిగితే వ్యంగనయంగా చెప్పాడు. ఆదిలాబాద్‌లో సిఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీని రాష్ట్రానికి పెద్దన్నలాగా ఉండమన్నారు హైదరాబాద్ త్రిపుల్ ఆర్ రోడ్డుకోసం కేంద్రమంత్రి గడ్కారిని సిఎం రేవంత్‌రెడ్డి కలిశారు. హైదరాబాద్ లైఫ్‌లైన్‌కు 45వేల కోట్లు అవసరం అని తెలిపారు. నల్లగొండ జిల్లా రైతులు ఎవ్వరు కూడా కెటిఆర్ ధర్నానుపట్టించుకోలేదని ఆయన వివరించారు. మూసి ప్రాజెక్టుకోసం తెలంగాణ ఎంపిలు కలసికట్టుగా పార్లమెంట్‌లో కొట్లాడాలని ఆయన కోరారు. మహారాష్ట్రకంటే మనరాష్ట్రం కేం ద్రానికి ఎక్కువ జిఎస్‌టి కడుతోందని పదేళ్ళలో రావాల్సిన నిధులు రప్పించడంలో బిఆర్ఎస్ విఫలమైందని ఆయన అన్నారు.హరీష్‌రావు ముందు కెసిఆర్ ప్రజలకు దర్శనం ఇవ్వమని చెప్పు అని ఆయన కోరారు

# అభివృద్ధి, సంక్షేమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలి: మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి29:** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభి వృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కోసం, తద్వారా లబ్ధిపొందడం కోసం విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సమాచార పౌర సంబంధాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రూపొందించిన 2025 సంవ త్సర నూతన క్యాలెండరును మంత్రి హైదరా బాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్, డి.యస్. జగన్, డిప్యూటీ డైరెక్టర్ మధు సూదన్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్యలు లేకుండా చర్యలు

## ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు సమ్మర్ స్పెషల్ డ్రైవ్: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క అధికారులను ఆదే శించారు. బుధవారం ఎర్రమంజిల్‌లోని కార్యాల యంలో మిషన్ భగీరథపై మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు సమ్మర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారు. మిషన్ భగీరథ పం పులను, నల్లా పైపులను తనిఖీ చేయాలన్నారు. ఏదైనా సమస్యతో మిషన్ భగీరథ సరఫరాలో సమస్యలు తలెత్తినా ఇతర పద్ధతిలో నీరు సర ఫరా చేసేలా ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. వచ్చే ఐదు నెలల కోసం మిషన్ భగీరథ సిబ్బంది ప్రణాళిక రూపొందిం చుకోవాలని, వేసవి ముగిసే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రతి మనిషికి 100 లీటర్ల నీటిని ప్రతిరోజు అందించాల్సిందే అన్నారు. గ్రామ స్థాయిలో మండల స్థాయిలో కమిటీ వేసుకోవా లని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవడంతోపాటు, మిషన్ భగీరథ నీళ్లపై నమ్మకం కలిగించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథపై వేల కోట్లు ఖర్చు చేసినా, ప్రజలు ఎందుకు ఆ నీటిని పూర్తిస్థాయిలో విని యోగించడం లేదో అధ్యయనం చేయాలన్నారు. ఎంతమంది మిషన్ భగీరథ నీరు తాగునీటి కోసం వినియోగించడం లేదో సర్వేలు చేపట్టాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంత మేర మిషన్‌భగీరథ తాగునీరు సరఫరా చేస్తు న్నాము? ఎన్నిగృహాలకు నీరు అందటంలేదు వంటి వివరాలను ఎమ్మెల్యేలకు అందజేయాల న్నారు.

ఈసందర్భంగా తెలంగాణ గ్రామీణ తాగు నీటి సరఫరా ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీని మంత్రిఆవిష్కరించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డి, ఇతర ఉన్న తాధికారులు పాల్గొన్నారు.

# 2004 నుంచి 2014 వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై విచారణ జరగాలి

## సిఎంకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** ఇళ్లులేని బీదలకు ఇళ్లను నిర్మించి ఇచ్చే ఉద్దేశంతో సర్కారు తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం బాగానే వున్నా ఇందులో అ వినీతికి తావులేకుండా చూడాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కోరింది. ఉమ్మడి ఎపి హయాంలో 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా ఇదే రీతిన నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భారీగా అక్రమాలు జరిగాయని దీనిపై వెంటనే విచారణ చేసి వాస్తవాలను నిగ్గు తేల్చాలని సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి బుధవారం లేఖ రాశారు. 2004 నుంచి 2014 మధ్యన 33.4 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అప్పటి సర్కారు మంజూరు చేసిందని ఇందులో 20.49 లక్షల ఇళ్లు పూర్తి అయినట్లు ప్రభుత్వం చెప్పిందని ఆయన తెలిపారు. కానీ ఇందులో సగం వరకు ఇళ్లు నిర్మాణ దశలోనే ఆగిపోగా, మరికొన్నింటి పనులు మొదలు పెట్టలేదని, ఇంకొన్ని నిర్మాణం కాకుండానే జరిగినట్లు చూపారని, మరికొన్ని ప్రాంతాలలో ఇదివరకే నిర్మాణం అయిన ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లుగా చూపారని ఇలా జరగడానికి కొందరు స్థానిక నాయకులు, అధికారులు కారణమని పద్మనాభ రెడ్డి తెలిపా రు. కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక తెలంగాణలో 2004 నుంచి 2014 వరకు జరిగిన ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సిఐడి విచారణకు ఆదేశించారని ఆయన తెలిపారు. సిఐడి విచారణలో అనేక విషయాలు వెలుగు చూశాయని, వీటిలో ముఖ్యమైనది లక్షల సంఖ్యలో పూర్తి కాని ఇళ్లతో పాటు అక్రమాలు వున్నాయని ఆయన వెల్లడించారు. ఇక తెలంగాణలో కొత్త సర్కారు పూర్తికాని ఇందిర మ్మ ఇళ్లను పక్కనపెట్టి కొత్తగా డబుల్ బెడ్‌రూంల నిర్మాణం చేబట్టిందని ఆయన తెలిపారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణంలో అక్రమాలపై సిఐడి విచారణ సవ్యంగా సాగలేదని, రాష్ట్రంలో 12 వేల గ్రామాలు వుండగా కేవలం 36 గ్రామాలను సందర్శించిన అధికారులు తూతూ మంత్రంగా విచారణను పూర్తి చేశారని ఆయన విమర్శి ంచారు. దీనివల్ల అవినీతి అధికారులు చెలరేగి పోతున్నారని ఆయన తెలిపారు.

ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేబట్టిందని, ఇది నిజమైన లబ్దిదారులకు చేరాలంటే అధికార యంత్రాంగం కచ్చితంగా పనిచేయాలని ఆయన కోరారు. 2004 నుంచి 2014 వరకు జరిగిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జరిగిన వేల కోట్ల రూపాయల అవినీతిపై విచారణ చేబట్టి దోషులను శిక్షించాలని, దీనివల్ల ప్రస్తుతం జరిగే ఇళ్ల నిర్మాణం సవ్యంగా సాగే వీలుందని ఆయన తెలిపారు.

# ప్రాక్టికల్ పరీక్షలకు సెంటర్లను ఇవ్వలేం

## నేడు డిఐఇఒలకు వినతిపత్రాలు

## టిపిజెఎంఎ రాష్ట్ర కార్యవర్గ తీర్మానం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రం లోని ప్రైవేటు జూనియర్ కాలేజెస్ అసోసియేషన్ తమ కాలేజీల్లో ప్రాక్టికల్ పరీక్షలకు, థియరీ పరీక్షలకు సెంటర్లను ఇవ్వలేమని తెగేసి చెప్పా యి. ఇదే విషయాన్ని తెలియజేస్తూ రాష్ట్రం లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారుల(డీఐఈవో)కు వినతిపత్రాలు ఇవ్వనున్నట్టు అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు రాష్ట్రంలో ప్రాక్టికల్ పరీక్షలకు షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన విషయాలను తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజెస్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(టీపీజేఎంఏ) రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్ తెలిపారు. రాష్ట్రంలో కొన సాగుతన్న ప్రైవేటు జూనియర్ కాలేజీల యాజ మాన్యాలతో బుధవారం హైదరాబాద్‌లో అసోసి యేషన్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వ హించినట్టు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం విష్ణు వర్ధన్ రెడ్డి, గౌర వాధ్యక్షులు ఏ వర దారెడ్డితోపాటు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్య దర్శులు, కార్యవర్గ సభ్యులు హాజరైనట్టు తెలి పారు. సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు తెలిపారు. తమకు 2014 నుంచి ఇప్పటి వరకు పెంచని ట్యూషన్ ఫీజు బకాయిలను ఇప్పించేలా బోర్డు సెక్రటరీ చర్యలు తీసుకో వాలన్నారు. ఇంటర్ బోర్డు ఉన్నతాధి కారులు ప్రజా ప్రభు త్వంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు.ఈ ప్రజా ప్రభు త్వంలో ముఖ్యమంత్రే విద్యాశాఖను పర్యవేక్షిస్తు న్నందున వీటిపై తగిన నిర్ణయాలు తీసుకొని ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు జూని యర్ కాలేజీలు కొనసాగేలా చూస్తారని ఆశిస్తు న్నట్టు గౌరి సతీష్ తెలిపారు.

# చార్మినార్ జోన్‌లో 163 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఎఎస్ఐలుగా పదోన్నతులు

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు విభాగంలోని చార్మినార్ జోన్‌లో సుధీర్ఘ సర్వీసు కలిగిన 163 మంది హెడ్ కానిస్టేబు ళ్లకు ఏఎస్ఐలుగా పదోన్నతులు కల్పిస్తూ మల్టీ జోన్ 2 ఐజిపి వి.సత్యనారాయణ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పదోన్నతులు పొందిన వారు ఇప్పుడు పనిచేసే పోలీసు స్టేషన్లలోనే ప నిచేయాల్సి వుంటుంది. త్వరలోనే వీరికి కొత్త చోట పోస్టింగులు ఇస్తారు.

# ఎఐ సాయంతో సమగ్ర హెల్త్ ప్రొఫైల్

## ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా రూపకల్పన

## రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** కృత్రిమ మేధ(ఏఐ)ను ఉపయోగించి రాష్ట్రంలోని ప్రతి పౌరుడి హెల్త్ ప్రొఫైల్‌ను సమగ్రంగా తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడిం చారు. బుధవారం జూబ్లీహిల్స్‌లో ఒక హాస్పిటల్ సర్వీసెస్ రూపొందించిన ఎండిఆర్.మై డిజి రికార్డ్ మొబైల్ యాప్‌ను మంత్రి లాంఛనంగా ప్రారం భించారు. ఇటీవలి కాలంలో వ్యాధిగ్రస్తులు ముం దుగా ఒక ఆసుపత్రికి వెళ్తున్నారు. అన్ని వైద్య పరీక్షలు చేయించుకుని, చికిత్స తీసుకుంటు న్నారన్నారు. నమ్మకం కుదరక మళ్లీ ఇంకో ఆస్పత్రికి వెళ్తున్నారు. అక్కడ కూడా మళ్లీ అన్ని వైద్య పరీక్షలను చేయించుకోవాల్సి వస్తుంది. ఫలితంగా ఆర్థికంగా ఇబ్బంది పడు తున్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ అందు బాటులోకి వస్తే రోగులపై పడే అదనపు భారం తగ్గుతుంది. వేగంగా మెరుగైన వైద్యం అందిం చేందుకు వైద్యులకు సాయపడుతుంది. భవిష్య



బుధవారం హైదరాబాద్‌లో ఎండిఆర్.మై డిజి రికార్డ్ మొబైల్ యాప్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

త్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను ముందు గానే గుర్తించడానికి వీలవుతుంది అని అన్నారు. హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనను అత్యంత ప్రతిష్టా త్మకంగా తీసుకున్నాము. ఏఐ లాంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, అన్ని రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా రూపొం దిస్తామని వివరించారు. ఆరోగ్య సమా చారాన్ని కచ్చితత్వంతో అందించేలా ఏఐ ఆధారిత మొబైల్ యాప్‌ను రూపొందించిన యాజమా న్యాన్ని ఆయన అభినందించారు. మారుతున్న పరిస్థి తులకు అనుగుణంగా ఆరోగ్య రంగంలో ఇలాంటి తరహా ఆవిష్కరణలు మరిన్ని రావాలని ఆకాక్షిం చారు.

కార్యక్రమంలో టిపిసిసి అధ్య క్షుడు బి.మహేష్ కుమార్‌గౌడ్, మాద్యూర్ హాస్పి టల్స్ సర్వీసెస్ చైర్మన్ మోటూరి కృష్ణప్రసాద్, సిఈవో డాక్టర్ సరోజ్ గుప్తా, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ డాక్టర్ క్రిస్ హంప్రెయ్స్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశీయులను ఆకర్షించేలా టూరిజం పాలసీ

**వచ్చే నెల 10లోగా పాలసీని సిద్ధం చేయాలి**

**పర్యాటకశాఖపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి29:** వచ్చే నెల 10వ తేదీలోగా టూరిజం పాలసీని సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యాటక శాఖపై అధికారులతో బుధవారం సీఎం సమీక్ష నిర్వహించారు. దేశ,విదేశాల్లోని బెస్ట్ పాలసీలను అధ్యయనం చేసి పాలసీని రూపొందించాలని సూచించారు. దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా తెలంగాణ టూరిజం పాలసీ ఉండాలని చెప్పారు. ఎకో, టెంపుల్ టూరిజంపై ఎక్కువగా దృష్టి పెట్టాలని సిఎం సూచించారు. సమ్మక్క సారలమ్మ జాతర జరిగే సమయంలో భక్తులు, పర్యాటకులను ఆకర్షించేందుకు రెవెన్యూ, ఫారెస్ట్, టూరిజం డిపార్ట్‌మెంట్స్ సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతరతో పాటు సమీప పర్యాటక ప్రాంతాలు, ఆలయాలను కలుపుతూ ఒక సర్క్యూట్‌ని అభివృద్ధి చేయాలన్నారు. ఆదిలాబాద్, వరంగల్, నాగార్జున సాగర్ లాంటి ప్రాంతాల్లో ఎకో టూరిజాన్ని మరింత అభివృద్ధి చేసేలా ప్రణాళికలుండాలన్నారు. సింగపూర్ తరహా ఎకో టూరిజం విధానాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. వచ్చే గోదావరి, కృష్ణా పుష్కరాలకు దేశవ్యాప్తంగా భక్తులు, పర్యాటకులను ఆకర్షించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎకో టూరిజంకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలని చెప్పారు. హుస్సేన్ సాగర్ పరిసరాల్లోని సంజీవయ్య పార్క్, ఎన్టీఆర్ పార్క్, ఇందిరా పార్క్‌లను కలుపుతూ టూరిజం సర్క్యూట్‌ని అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. పర్యాటక అభివృద్ధితో రాష్ట్రానికి మరింత గుర్తింపుతో పాటు ఆదాయం వచ్చేలా పాలసీని రూపొందించాలని సిఎం రేవంత్ సూచించారు. సిఎం వద్ద జరిగిన పర్యాటక శాఖపై సమీక్షకు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సిటీ సైబర్ పోలీసుల ఘనత

# 2024లో 511 సైబర్ నేరగాళ్ల అరెస్టు

## రూ.41.34 కోట్లు బాధితులకు అందజేత

**హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు సైబర్ నేరగాళ్ల భరతం పట్టడంలో కొత్త రికార్డు సృష్టించారు. గత ఏడాది అంటే 2024 లో మొత్తం 354 కేసులను ఓ కొలిక్కి తేగా ఈ సందర్భంగా 511 మంది నేరగాళ్ళు అరెస్టయ్యారు. వీరిలో కీలకమైన నేరగాళ్ళు 300 మంది వుండగా ఇందులో ఆరు గురు మహిళలు వున్నారు. సైబర్ నేరగాళ్ళ బారినపడి డబ్బులు పోగొట్టుకున్న బాధితులకు 41 కోట్ల 34 లక్షల 77 వేల 454 రూపాయలను అందించారు. దీంతో పాటు దేశ వ్యాప్తంగా గల బ్యాంకుల్లో 41 లక్షల 22 వేల మూడు వేల 795 రూపాయలను వివిధ కేసులకు సంబంధించి జప్తు చేశారు. ఇదే సమయంలో దర్యాప్తు అ ధికారులు విచారణలో భాగంగా ఆయా బ్యాంకుల్లో వున్న 80 కోట్ల 16 లక్షల 412 వేల 871 రూపాయలను నిలుపుదల చేశారు. కాగా సైబర్ నేరాల పెరుగుదలలో ట్రేడింగ్ ఫ్రాడ్, డిజిటల్ ఫ్రాడ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, డాటా థెఫ్ట్ ఫ్రాడ్, సోషల్ మీడియా ఫ్రాడ్, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్, ఎపికె ఫైల్ ఫ్రాడ్, యుఎస్‌డిటి పర్చేస్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, టిఫిన్‌ఫ్ ఫ్రాడ్‌లు ఎక్కువగా వున్నాయి.

మ్యూల్ ఖాతాలు తెరవడంలో బ్యాంకు అధికారుల పాత్ర

ఇదిలావుండగా సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న అమాయకపు వ్యక్తుల కరెంట్ ఖాతాలు తెరవడం లో బ్యాంకుల అధికారుల పాత్రను పోలీసు అధికారులు నిర్ధారించారు. కరెంట్ ఖాతాలతో పాటు మ్యూల్ ఖాతాలు తెరవడంలో బ్యాంకుల్లో కీలక హోదాల్లో పనిచేస్తున్న అధికారులు కమీషన్లకు కక్కుర్తి పడి నేరగాళ్ళకు సహకరించడం గమనార్హం. ఈ తరహా నేరాలకు పాల్పడినందుకు కర్నాటకలోని బెంగళూరుకు చెందిన ఆర్‌బిఎల్ బ్యాంకు డిప్యూటీ మేనేజర్ శరత్ కుమార్ ఝూ, ధార్వాడ్‌లోని యాక్సిస్ బ్యాంకు ఉపాధ్యక్షుడు హరుణ్ రషీద్ ఇమానుద్దీన్, హైదరాబాద్‌కు చెందిన కోటక్ మహీంద్ర బ్యాంకు సేల్స్ మేనేజర్ కాటా శ్రీనివాసరావును సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఇంతకు ముందు హైదరాబాద్‌లో ఓ జాతీయ బ్యాంకుకు చెందిన మేనేజర్‌ను ఇదే నేరానికి అరెస్టు చేయడం సంచలనం రేపింది.

# కరెంటు చార్జీలు పెరగవు: పాతవే అమలు

**ఆదాయం రూ.45,698కోట్లు**
**వ్యయం రూ.65,849 కోట్లు**
**నష్టం రూ.20 వేల కోట్లు**
**సర్కార్ సబ్సిడీపై ఆశలు**
**ఈఆర్సీకి 2025-26 టారిఫ్ సమర్పించిన డిస్కంలు**

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** వచ్చే 2025-26 ఆర్థిక సంత్సరానికి తెలంగాణలో కరెంట్ చార్జీలను ప్రత్యక్షంగా పెంచకుండా ఉండాలని రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) నిర్ణయించాయి. విద్యుత్ టారిఫ్‌ను యధాతధంగా కొనసాగిస్తూనే, మరోపక్క హెచ్‌టీ (హై టెన్షన్) కేటగిరీ వినియోగదారులకు గ్రిడ్ సపోర్ట్ చార్జీలతో పాటు, స్టాండ్ బై చార్జీలు, క్రాస్ సబ్సిడీ సర్‌ఛార్జీలను మాత్రం సవరించాలని స్పష్టం చేస్తున్నాయి. ఇది పోను ఆదాయ, వ్యయాల మధ్య ఏర్పడే మిగిలిన అంతరానికి సంబంధించిన తేడా సొమ్మును సర్కార్ నుండి సబ్సిడీగా వస్తుందని ఆశతో ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం అమలు చేస్తున్న చార్జీలనే వచ్చ కూడా వసూలు చేయాలని నిర్ణయాన్ని వచ్చాయి. దీనికి సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు (టిజీఈఆర్సీ) ఆర్థిక సంవత్సరం ఆదాయ, వ్యయాలు తదితర వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాయి. పంపిణీ సంస్థల ఆదాయ, ఖర్చుల మధ్య ఈ ఏడాది రూ.20 వేల కోట్లకు పైగా లోటు ఉండనుందని అంచనా వేస్తున్నాయి. డిస్కంల అంచనాల ప్రకారం 2025-26లో రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేసేందుకు అన్ని రకాల ఖర్చులు కలిపి మొత్తం రూ.65,849 కోట్ల వ్యయం కానుందని లెక్కకట్టాయి. అందులో విద్యుత్ కొనుగోళ్లకే రూ.50,572 కోట్ల వ్యయం కానుండగా, నిర్వహణ, పర్యవేక్షణ ఖర్చులు, ఉద్యోగుల జీతాలు కలిపి మిగిలిన వ్యయం కానుంది. అయితే, ప్రస్తుత చార్జీలతో రూ.45,698 కోట్ల ఆదాయం మాత్రమే రానుంది. దీంతో విద్యుత్ చార్జీలు పెంచకపోయినట్లయితే రూ.20,151 కోట్ల నష్టాలను మూటగట్టుకోనున్నట్లు అంచనా వేశాయి. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.6,744.75 కోట్ల నష్టాలు వచ్చాయి. ఇందులో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు రూ.4,909.53 కోట్లు, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు రూ.1,835.22 కోట్లు చొప్పున నష్టాలు వచ్చాయి. అలాగే విద్యుత్ కొనుగోలు నిమిత్తం పంపిణీ సంస్థలు దాదాపు 54,120 కోట్ల రూపాయల మేర వ్యయం చేశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో ఇది రూ.56 వేల కోట్లకు మించి ఉంటుందని అంచనా వేస్తున్నాయి. 2024-25లోని చివరి 5 నెలల్లో 1,200 కోట్ల రూపాయల చొప్పున విద్యుత్ చార్జీలు పెంచేందుకు ఇటీవల పంపిణీ సంస్థలు ప్రతిపాదించగా, దాన్ని నియంత్రణ కమిషన్ ఆ మేరకు అనుమతించకుండా కేవలం 30 కోట్ల రూపాయలను పెంచేందుకు మాత్రమే అనుమతించింది. అయితే దీన్ని అధిక మించేందుకు 11,494 కోట్ల రూపాయలకు సబ్సిడీగా ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. కాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను ఈ నెలలో వార్షిక ఆదాయ అవసరాల వివరాలతో కూడిన ప్రతిపాదనలను విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు తెలంగాణ పంపిణీ సంస్థలు సమర్పించాల్సి ఉంది. గత ఏడాది గడువు లోగా వార్షిక ఆదాయ వివరాల నివేదికను సమర్పించకపోవడంతో తెలంగాణ విద్యుత్ పంపణీ సంస్థలకు 1.50 కోట్ల రూపాయల జరిమానాను నియంత్రణ కమిషన్ విధించింది. ఈ నేపథ్యంలో ఈ సారి ప్రతిపాదనలు సకాలంలో సమర్పించాయి.

# వరంగల్‌లో ఉగ్ర కదలికలు..?

## చెన్నై ఎయిర్ పోర్టులో పోలీసుల అదుపులో జక్రియా

**వరంగల్ క్రైమ్ , ప్రభాత వార్త:** వరంగల్ లో ఉగ్రవాదుల కద లికలు ఉన్నట్లు తెలుస్తోంది ఇన్నాళ్లు ఈ విషయాన్ని నిఘా వర్గాలు గుర్తించాయా? పోలీసులకు తెల్సి ఈ విషయంపై ఎందుకు మోనం వహించారు? నక్సల్స్ కదలికలపై కన్నేసిన ఇంటిలిజెన్స్ విభాగంకు ఉగ్రవాదులు కదలికలపై ఎందుకు దృష్టిని సారించలేదు. వరంగల్ లోని వారికి ఉగ్రవాదులతో లింకులు పెట్టుకొనే నెట్ వర్క్ లేదనుకొన్నారా? ఇలాంటి ఎన్నో శేష ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. వరంగల్ కు చెందిన జక్రియాను చెన్నై ఎయిర్ పోర్ట్ లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం తెలుస్తోంది. దీనితో వరంగల్ జాతీయ స్థాయిలో మరోసారి చర్చనీయాంశంగా మారింది. అంతే గాక వరంగల్ నగరంలో కలకలం రేపుతోంది. పాకిస్తాన్ తీవ్రవాదులతో సంబంధాలు ఉన్నాయనే అనుమానంతో వరంగల్ లోని జానిపీరీలకు చెందిన జక్రియా చెన్నై ఎయిర్ పోర్ట్ లో పోలీసులు అదుపులోకి తీసుకోవడం హాట్ టాపిక్ గా మారింది. జక్రియా కొంత కాలంగా వరంగల్ నగరంలోని శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. తీవ్రవాదులతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న జక్రియా ఈనెల 25న శ్రీలంక కు వెళుతుండగా పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. జక్రియాకు కొన్నేళ్లుగా పాకిస్తాన్ తీవ్రవాదులో సంబంధాలు పెట్టుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా జక్రియకు శ్రీలంకకు పోవాల్సిన అవసరమేంటి ? అక్కడకు వెళ్లి ఎవ్వరిని కలువాలనుకొన్నాడు. ఎం పని మీద వెళ్ళాడు. తిరిగొచ్చి ఎం చేశా వాడు అనే అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాగా, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# విద్యుత్ మీటర్లలో తగ్గిన సాంకేతిక లోపాలు

## ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) పరిధిలో అంతర్గత సామర్థ్యం పెరగ్గా, అదే సమయంలో విద్యుత్ మీటర్లలో సాంకేతిక లోపాలు భారీగా తగ్గుముఖం పట్టాయి. నిరంతర పర్యవేక్షణ, క్రమం తప్పకుండ లైన్ల నిర్వహణ, పునరుద్ధరణ చర్యలు చేపట్టడంతో పాటు వినియోగదారులు తమ విద్యుత్ వాడకానికి తగ్గట్టుగా లోడ్ సామర్ధం పెంచుకునే విధంగా వారిని ప్రోత్సహించడం వలన కాలిపోయిన విద్యుత్ మీటర్ల సంఖ్య గణనీయంగా తగ్గిందని ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో సంస్థ పరిధిలోని 15 జిల్లాల్లో 93,46,952 బిల్డ్ సర్వీసులు ఉండగా, 2023లో లూజ్ కాంటాక్ట్, ఓవర్ లోడ్, ఎర్తింగ్ లోపం కారణంగా గృహాలు, వాణిజ్య సముదాయాల్లో 2.04 శాతం మీటర్లు కాలిపోయాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని 2024లో అనేక విద్యుత్ నెట్వర్క్ పునరుద్ధరణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. వాటిలో విద్యుత్ మరియు పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ మధ్య ప్రధాన వ్యత్యాసం 60 నుండి 70 శాతం లోడ్ వద్ద గరిష్ట సామర్ధ్యం పెంపు, కొత్త లైన్ల విస్తరణ, దెబ్బ తిన్న పోల్స్ ఇతర పనులు చేపట్టటం వలన కాలిపోయిన మీటర్ల సంఖ్య 1.21 శాతానికి తగ్గాయని వెల్లడించారు. అంటే 2023 తో పోల్చుకుంటే 2024 లో మీటర్లలో తలెత్తే సాంకేతిక సమస్యలు 40.3 వరకు తగ్గుదల చోటు చేసకుందని చెప్పారు. వచ్చే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ లోపాన్ని పూర్తిగా అధిగమించి మరింత మెరుగైన సరఫరా అందజేస్తామని తెలిపారు. వినియోగదారులు సైతం తమ గృహాల్లో, వాణిజ్య సముదాయాల్లో కనెక్టెడ్ లోడ్‌కు తగ్గట్టు ఇంటర్నల్ వైరింగ్, ఎర్తింగ్, జాయింట్లు లేని వైర్లు మరియు ఎంసీబీలు ఏర్పాటు వంటి భద్రతా చర్యలు తీసుకోవాలని సిఎండి ముషారఫ్ ఫరూఖి సూచించారు.

# విద్యుత్ సలహా మండలి పునర్వ్యవస్థీకరణ

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్‌కు సంబంధించి రాష్ట్ర సలహా మండలి (ఎస్ఏసీ)ని పునరుద్ధరించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా గెజిట్‌ను విడుదల చేసింది. విద్యుత్ రంగం విషయంలో రాష్ట్ర పంపిణీ సంస్థలు (డిస్కమ్‌లు) రూపొందింప చేసే పాలసీలపై నిరంతరంచర్చించడం, క్షేత్రస్థాయిలో నాణ్యమైన కరెంటును సరఫరా చేయడంతో పాటు, సంబంధిత సేవలు, వినియోగదారుల ప్రయోజనాలపై ఈ సలహా మండలి దృష్టిసారించనుంది. ప్రధానంగా ఆయాఅంశాలపై తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఈఆర్సీ)కి సూచనలు అందించడానికి వీలుగా, రాష్ట్ర సలహా మండలిని పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు తెలంగాణ ఈఆర్సీ వెల్లడించింది.

# రిజర్వ్ బ్యాంక్ వద్ద రూ.2,800 కోట్ల రుణం

## 2024-25లో మరో రూ.7,500 కోట్లకే అవకాశం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రిజర్వు బ్యాంకు నుండి తెలంగాణ ప్రభుత్వం మరో రూ.2,800 కోట్ల రుణాన్ని సమీకరించింది. ఇందుక గాను రూ.1000 కోట్ల విలువైన రెండు ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను 22 సంవత్సరాలు, 24 సంవత్సరాలకు, అలాగే మరో రూ.800 కోట్ల విలువైన బాండును 25 ఏండ్ల కాలానికి ఆర్థికశాఖ రిజర్వ్ బ్యాంక్‌కు సమర్పించింది. బహిరంగ మార్కెట్‌లో రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో ఈ సెక్యూరిటీ బాండ్లను వేలం వేసి 2,800 కోట్ల రుణం పొందింది. ఇక ఈ నెల 7న నిర్వహించిన సెక్యూరిటీ బాండ్ల వేలంలో రూ.3 వేల కోట్ల రుణాన్ని సేకరించింది. కాగా ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌బీఎం) పరిమితిని కేంద్రం 49,255 కోట్లకు విధించగా, ఇప్పటికే రాష్ట్ర సర్కార్ డిసెంబరు నెలాఖరు నాటికి మూడు త్రైమాసికాల్లో తీసుకున్న రుణం రూ.41,759 కోట్లకు చేరింది. దీంతో కేంద్రం అనుమతించిన అప్పులో ఇంకా రూ.7,500 కోట్ల వరకు రుణాలు చివరి త్రైమాసికంలో తీసుకొనే అవకాశం ఉన్నది. అయితే చివరి త్రైమాసికంలో జనవరి నుండి మార్చి నెలాఖరు వరకూ రూ.30 వేల కోట్ల రుణానికి ప్రభుత్వం ఇటీవలే ఇండెంట్ ఇచ్చింది. అయితే ఎఫ్ఆర్‌బిఎంకు మించి అదనపు రుణాన్ని ఇచ్చే అవకాశం లేదని కేంద్రం స్పష్టం చేసినట్లు సమాచారం.

# పడిపోతున్న ధరలతో అల్లాడుతున్న మిర్చి రైతులు

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** సరైన ధరలు లేక మిర్చి రైతులు అల్లాడుతున్నారు. పంట దిగుబడులు మార్కెట్‌కు వస్తున్న కొద్దీ ధరల్లో క్షీణత చోటుచేసుకుంటోంది. ఏటా మిర్చిరేట్లు పడిపోతుండగా ఈ సీజన్‌లో నెలనెలా పతనం అవుతున్నాయి. రాష్ట్రంలోని పేరుమోసిన మిర్చి మార్కెట్లు వరంగల్, ఖమ్మంలో మూడేండ్ల క్రితం తేజా రకం మిర్చిధరలు రికార్డు స్థాయిలో క్వింటాల్ రూ.25 వేలకు పైగా ధర పలికాయి. 2022లో వరంగల్ మార్కెట్‌లో చపాట రకం మిర్చి ధర ఏకంగా రూ.96వేల రికార్డు స్థాయి ధర పలికింది. 2023 మార్చిలో తేజా రకం మిర్చి ధర ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో రూ.25,550 నమోదైంది. నాటి నుంచి క్రమేణా క్షీణిస్తున్నాయి. 2023ఏప్రిల్‌లో రాష్ట్రంలోని పలు మార్కెట్లలో క్వింటాల్ రూ.23వేలకు పైగా పలికిన మిర్చిధరలు, 2024లో మరింతగా తగ్గాయి. 2024 అక్టోబర్ 3వ తేదీన రూ.20వేలకు పైన ఉన్న మిర్చి ధరలు నెలనెలా తగ్గుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా తేజా రకం మిర్చి ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో మాత్రమే ఎక్కువగా సాగుచేస్తారు. గతేడాది సీజన్‌లో క్వింటాకు రూ.22వేలు పలికిని మిర్చిధర ఈ ఏడాది సీజన్ ప్రారంభం నాటికి గణనీయంగా పడిపోయింది. దీంతో పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

# వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం

## మిగిలిన రైతులకు మార్చిలోగా రైతు భరోసా: మంత్రి నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విశ్వసించే ప్రభుత్వం తమదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. అందుకే వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో 35 శాతం అంటే రూ. 72 వేల కోట్ల నిధులను వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు కేటాయించామన్నారు. అస్తవ్యస్తంగా తయారైన వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు, రైతును రాజును చేసేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. తాము నిజమైన రైతులకు మరింత భరోసా ఇవ్వాలనే ఉద్దేశంతో ఉన్నామని వివరించారు. గతంలో రూ. 10 వేలు ఇస్తే దాన్ని 20 శాతం పెంచి ఎకరానికి రూ.12 వేల రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ పథకాన్ని మొదలు పెట్టిన 24 గంటల్లోపే ఎకరాలతో నిమిత్తం లేకుండా రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జయా అయ్యాయని పేర్కొన్నారు. సాగు భూముల సర్వేను పూర్తి చేసి మార్చి 31లోగా మిగిలిన రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేస్తామని స్పష్టం చేశారు. ఇచ్చిన మాట మేరకు భూమి లేని నిరుపేద రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇచ్చే పథకాన్ని అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగా 18,180 మంది వ్యవసాయ కూలీల ఖాతాల్లో రూ. 6 వేల చొప్పున రూ.10 కోట్ల నిధులను జమ చేశాం. మిగతా వారికి మార్చి 31లోపు పూర్తి చేస్తామన్నారు. సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, పరికరాలు అందించే పథకాన్ని పునరుద్ధరించి, రైతులకు సబ్సిడీపై యంత్రాలను అందిస్తున్నాము. పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించి, రైతు వాటా ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లించే ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రూ.7 లక్షల కోట్ల అప్పు ఉన్న కూడా ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ రైతులకు ఇచ్చిన మాట మేరకు ఏడాది లోపు 25,35,964 మందికి రూ.20,616.89 కోట్ల రుణ మాఫీ చేయడం జరిగింది. పెండింగ్‌లోని 3,13,896 మంది రైతులకు తర్వాత రూ.2,747.67 కోట్లు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. వరికి బోనస్ రూపంలో రైతులకు రూ.1154.40 కోట్లు అందజేశామన్నారు.

ఆయిల్ పాం సాగులో మొదటి స్థానంలో ఉంచాలి

ఆయిల్ పాం సాగులో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఈ ఏడాది 16,729 ఎకరాలలో ఆయిల్ పాం సాగు చేపట్టగా, మార్చిలోగా 19,271 ఎకరాలలో ఆయిల్ పాం సాగయ్యేటట్టు చర్యలు తీసుకొని, లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.

ఆయిల్ పాం గెలల ధర కూడా పెరిగినందున రైతులను ఆయిల్ పాం సాగు వైపు ప్రోత్సహించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టలన్నారు. నర్మెట్టలో యూనిట్‌లో జూన్‌లో ఆయిల్ పాం ప్రాసెసింగ్ చేపట్టాలని ఆదేశించారు. బీచ్‌పల్లి, కల్లూరు గూడంలలో ప్రాసెసింగ్ ప్యాక్టరీల నిర్మాణానకి టెండర్ల ప్రక్రియ చేపట్టి, పనులు ప్రారంభించాలన్నారు.

# దేశచరిత్రను చాటిన మాతృభూమి వైభవం సాహిత్య రూపకం




కార్యక్రమంలో విశ్వనాధపాత్రధారి ఆచార్య వేణు ప్రసంగిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 29 ప్రభాతవార్త :** కమలాకర మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు, జాతీయ సాహిత్య పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోఠిలోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో భారతదేశ, స్వాతంత్రోద్యమం, సమర యోధుల పరాక్రమాలను చాటిచెబుతూ మాతృభూమి వైభవం సాహిత్య రూపకం అత్యంత అద్భుతంగా ప్రదర్శించారు. ఈ రూపకంలో ప్రముఖ పాత్రల్లో భరత మాతగా సింగపురం శిరీష, రాయప్రోలు సుబ్బారావుగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, దాశరథిగా డా. వడ్డూరి ఆంజనేయరాజు, విశ్వ నాథగా డా. ఆచార్య వేణు, జాషువగా కృష్ణాగౌడ్, యల్లాప్రగడ సీతాకు మారిగా కంచర్ల జయనేశ్వరి, సంగం లక్ష్మీబాయిగా డా. బేరి సునీతా రామ్మోహన్, కరుణశ్రీ మావుడూరు సూర్యనారాయణ, దుర్గా భాయి దేశ్‌ముఖ్‌గా లలితా పరమేశ్వరిలు ఆయాపాత్రల్లో జీవించి అద్భుతంగా పోషించి విచ్చేసి విశే షప్రేక్షకుల ప్రశంసలందుకున్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు భారతీ కమలాకర్ నిర్వహణలో శంకర నారాయణ సభాధ్యక్షతన జరిగిన సభాకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జస్టిస్ శేషశయనారెడ్డి డా. సి.ఎన్.గోపినాథరెడ్డి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా. కె.వి. కృష్ణకుమారి, డా. పి.ఎస్.మూర్తి తదితరులతో కలిసి సాహిత్య రూపకంలో ఆయా పాత్రలను పో షించిన కళాకారులను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణపై మాట తప్పిన రేవంత్

**సుప్రీంకోర్టు తీర్పు వచ్చినా ఎందుకు అమలు చేయడం లేదు**

**మాదిగలే రేవంత్ సర్కార్‌ను కూలదోస్తారు**

**ఫిబ్రవరి 7న జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల దరువు సభకు లక్షలాదిగా తరలిరండి: కృష్ణమాదిగ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 29 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై తీర్పు ఇచ్చిన పది నిమిషాల్లోనే నిండు అసెంబ్లీ లో మొదటగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణను అమలు చేస్తామని చెప్పి నేటి కూడా అమలు చేయకుండా మాట తప్పుతున్నారని ఇప్పటికే రాష్ట్రంలోని పంజాబ్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ పై నిర్లక్ష్యం చేస్తున్నారని రాష్ట్రంలో 70 ఉన్న మాదిగలే రేవంత్ సర్కార్ ను కూలదోస్తారని మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని చంద్ర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి వెయ్యిల గొంతులు...లక్ష డప్పుల దరువు సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటగా జడ్చర్ల న్యూ బస్టాండ్ నుండి ర్యాలీగా వచ్చి సిగ్నల్ గడ్డ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అక్కడి నుండి ర్యాలీగా డప్పుల దరువు వేస్తూ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ ఉద్దేశించి మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల దరువు సభతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చెవులు దద్దరిల్లాలని అందుకు రాష్ట్రంలోని నలుమూలల మాదిగలు తమ పిల్లల భవిష్యత్తుకై డప్పులతో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

# చేనేత అభయ హస్తం పథకాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలి

## వినియోగదారులకు సెస్ నాణ్యమైన సేవలు అందించాలి

## చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 29, ప్రభాతవార్త:** చేనేత అభయ హస్తము పథకాన్ని ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని వ్యవసాయ,సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. సెస్, చేనేత శాఖ అధికారులతో బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సహకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్, సిరిసిల్ల (సెస్)నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను రైతులకు, పవర్ లూమ్ పరిశ్రమకు అందించాలని సెస్ అధికారులను మంత్రి ఆదేశించారు. అదనంగా ట్రాన్స్ ఫార్మర్లను అందుబాటులో ఉంచుకొని, సమస్య వచ్చిన వెంటనే మార్చి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ నియమాల ప్రకారం సంస్థను నడిపించాలన్నారు. సంస్థ సిబ్బంది ప్రజాప్రతినిధులను కలుపుకొని వారి సూచనల మేరకు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. చేనేత జౌళి శాఖ చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్దంగా అమలు చేయాలన్నారు. ఈ పథకమును త్వరితగతిన అమలు చేయుటకు నేత కార్మికులకు అవగాహన కార్యక్రమములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మరమగ్గాల యూనిట్లకు 25 హెచ్‌పి వరకు 50 విద్యుత్ సబ్సిడీ అమలు చేయాలని, యారన్ డిపో ద్వారా ఆసాములకు మాత్రమే నూలు పంపిణీ చేయాలని తుమ్మల ఆదేశించారు. ఆసాములకు నూలుకు అవసరమగు పెట్టుబడిని బ్యాంకుల ద్వారా అందజేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. తద్వారా ఆసాములు ఇతరుల మీద ఆధారపడకుండా స్వయంగా నూలు కొనుగోలు చేయడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. యారన్ డిపోలో నూలు స్టాకులను పెంచి నూలు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు.

జిఓఎంఎస్ నంబర్ 1, 18.03.2024 ప్రకారము ఏ ఏ శాఖలు ఇప్పటిదాకా తమకు కావాల్సిన వస్త్ర ఇండెట్లు టెస్కోకు సమర్పించడం లేదో ఆయా శాఖలు మీద చర్యలు తీసుకొనుటకు,చేనేత సహకార సంఘాలకు మరియు పవర్ లూమ్ సంఘాలకు టెస్కో ద్వారా చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సిరిసిల్ల సెస్ మరియు చేనేత అంశాలపైన మంత్రికి సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి వినతి పత్రం అందించారు. ఈ సమావేశాలలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, వ్యవసాయశాఖ సెక్రటరీ రఘు నందన్ రావు , సహకారశాఖ డైరెక్టర్ ఉదయ్ కుమార్ , హార్టికల్చర్ డైరెక్టర్ శ్రీమతి యాస్మిన్ బాషా, సెస్ అధికరాలు,ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 13నెలలు ప్రతిపక్షనేత అసెంబ్లీకి రాకపోడం ఘోరం

## అణగారిన ప్రజల కోసం గజ్జెకట్టి పాటలతో ఉద్యమించిన గద్దర్: మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,జనవరి29,ప్రభాతవార్త:** ప్రతి పక్ష నాయకుడు పదమూడు నెలలు అసెంబ్లీకి రాకపోవడం ఘోరం నాపై మాట్లాడటానికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు కూడా నైతికహక్కులేదని ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. గాంధీ భవన్‌లో మంత్రులతో ముఖాముఖికార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కేటీఆర్ నల్గొండ ధర్నాకు మా మీటింగ్ లో పల్లి గింజలు, ఐస్ క్రీమ్ లు అమ్ముకునేంత మంది వచ్చిండ్రు ఆ మందితో ఎందుకు ధర్నా పెట్టిండు అని ఎద్దేవా చేశారు. కేటిఆర్ ఏ మొఖం పెట్టుకుని వచ్చిండు. పదేండ్ల లో ఫ్లోరైడ్ పెంచి పోషించిండు అని ఆరోపించారు. పదేండ్లు మంత్రులుగా ఉండి మహాత్మా గాంధీ యూనివర్సిటీకి పోలేదని దుయ్యబట్టారు. అధికారం పోగానే నీతులు చెప్తున్నారుని అన్నారు. బిఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు నా కాలి గోటికి కూడా సరిపోరు అని అన్నారు. కెసిఆర్ పేరు చెప్పుకుని మంత్రివి అయ్యావని కెటిఆర్‌నుద్దేశించి విమర్శించార. నీతి నిజాయితీ కి మారు పేరు వెంకటరెడ్డినాకు ఎక్కడైనా అవినీతి మరక ఉన్నదా...?అని ఆయన అన్నారు. నాపై మాట్లాడినికి కెసిఆర్ కి నైతిక హక్కు లేదు. కెటిఆర్ బచ్చ వాళ్ళ దగ్గర ఏముంది కార్‌రేస్ అవినీతి తప్ప అని అన్నారు. కేవలం డబ్బు లక్షల కోట్లు ఉంది. నాకు లక్షల కోట్లు లేవు. ప్రజల అండ దండలు ఉన్నాయని తెలిపారు. అమెరికాలో చదువుకుని ఇష్టం ఉన్నట్లు మాట్లాడుతున్నారు. నేను తిడితే వాళ్ళ తలకాయ పగిలి పోతది అనిహెచ్చరించారు. జైలు కి పోయిన లాలు ప్రసాద్ నయ్యం కెసిఆర్ జైలు కి పోకుండానే ఒక్క సారి అసెంబ్లీ కి రాలేదని మంత్రి అన్నారు. మామ చాటు అల్లుడు.. హరీష్ రావు. తండ్రి చాటు కొడుకు కేటీఆర్.. నల్లగొండలో కెటీఆర్ విమర్శల గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ పనికి రాని మాటల గురుంచి మాట్లాడితే టైం వెస్ట్అని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ అంచాలంచెలుగా ఎదిగి టిపీసీసీ చీఫ్ అయ్యాడు అప్పటి నుంచి పీసీసీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ప్రజలు ఎక్కడికి వచ్చి అయిన వాళ్ళ సమస్యలు చెప్పుకోవచ్చుని అన్నారు. గద్దర్ పై బండి సంజయ్ వ్యాఖ్యల గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ తెలంగాణా ఉద్యమంలో గద్దర్ ఉన్నడు బండి సంజయ్ ఉన్నడా? అని ప్రశ్నించారు. అణగారిన ప్రజల కోసం గజ్జె కట్టి పాట పాడి ఉద్యమం చేసిండు అని గద్దర్ గురించి గుర్తుచేసుకొండు. కేంద్ర మంత్రిగా బండి సంజయ్ అట్లా మాట్లాడం కరెక్ట్ కాదు అని అన్నారు.

# 'తండేల్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, స్టార్ హీరోయిన్ సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం 'తండేల్'. 'కార్తికేయ2' లాంటి బంపర్ హిట్ కొట్టిన డైరెక్టర్



చందూ మొండేటి దర్శకత్వంలో సక్సెస్‌ఫుల్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్ ఓ రేంజ్‌లో చేస్తున్న చిత్ర యూనిట్ తాజాగా ట్రైలర్‌ను వైజాగ్‌లోని రామా టాకీస్ రోడ్డులోని శ్రీరామ పిక్చర్ ప్యాలెస్‌లో నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్‌లో లాంచ్ చేసింది. అభిమానుల మధ్య ఎంతో ఉత్సాహంగా జరిగిన ఈ వేడుకకు మెగా నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు హీరో అక్కినేని నాగచైతన్య హాజరయ్యారు. నాగచైతన్యకు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ట్రైలర్ విషయానికి వస్తే.. లవ్ స్టోరీ తర్వాత జంటగా వచ్చిన నాగచైతన్య, సాయిపల్లవి స్క్రీన్‌పై అదరగొట్టేశారు. నాగ చైతన్య, సాయి పల్లవి మధ్య అదిరిపోయిన కెమెస్ట్రీకి తోడు కాస్త దేశభక్తిని కూడా జోడించి డైరెక్టర్ చందూ మొండేటి ఈ సినిమాను భారీగా ప్లాన్ చేసినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ ఇద్దరి నోటా ఉత్తరాంధ్ర యాస బాగా పలికింది. తండేల్ అంటే లీడర్ అనే విషయాన్ని ఈ ట్రైలర్ ద్వారా తెలియజేశారు. 'రాజూ.. ఊళ్లో అందరూ మన గురించి ఏటేటో మాట్లాడుకుంటున్నారు రా' అనే సాయి పల్లవి డైలాగుతో ట్రైలర్ మొదలవుతుంది. వాళ్లు అనుకుంటున్నదే నిజం చేసేద్దామని ఆమె అనగానే ఇద్దరి లవ్ స్టోరీ మొదలవుతుంది. అయితే తరచూ చేపల వేటకు వెళ్లే అతడు.. ఆమెకు దూరమవుతూ ఉంటాడు. కానీ ఓసారి పాకిస్థాన్ సరిహద్దుకు వెళ్లి అక్కడే చిక్కుకుపోతాడు. అక్కడితో ట్రైలర్ కాస్తా లవ్ ట్రాక్ నుంచి దేశభక్తి వైపు వెళ్తుంది. మా దేశంలోని ఊరకుక్కలన్నీ ఉత్తరం వైపు తిరిగి పోస్తే.. ప్రపంచ పటంలో పాకిస్థాన్ లేకుండా పోతుంది.. మా యాసను మాత్రం ఎటకారం చేస్తే రాజులమ్మ జాతరే అని రెండు పవర్ ఫుల్ డైలాగులు చైతూ నోటి వెంట వినిపిస్తాయి. మొత్తం ట్రైలర్ ఒక పవర్ ప్యాక్డ్‌గా ప్రేక్షకులను తొలిరోజే థియేటర్లకు రప్పించేలా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన పోస్టర్స్, పాటలు అన్నీ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా విడుదలైన ట్రైలర్ అంచనాలను ఆకాశానికి పెంచేసింది. ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో హీరో నాగచైతన్య మాట్లాడుతూ, మన పుష్ప కా బాప్ అల్లు అరవింద్. ఏడాదిన్నర నుంచి నా లైఫ్‌లో నిజమైన తండేల్ ఆయనే. చివరికి వచ్చేసరికి ఆయన లేకుండా ఇంకో సినిమా నేను ఎలా చేయగలను అనే ఫీలింగ్ వచ్చేసింది. ఈ సినిమాలో ఆయన ఇన్వాల్వ్‌మెంట్ చాలా ఉంది. ఆయన గైడెన్స్ చాలా విలువైనది. నేను జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటా. వైజాగ్ విషయానికి వస్తే, ఏ సినిమా రిలీజ్ అయినా వైజాగ్ టాక్ ఏంటి అనేది కనుక్కుంటా. ఇక్కడ సినిమా ఆడిందంటే ప్రపంచంలో ఎక్కడైనా ఆడాల్సిందే. వైజాగ్ నాకు ఎంత క్లోజ్ అంటే నేను ఇక్కడి అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నా.


# 'బాపు' టీజర్ రిలీజ్

కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై సీనియర్ హాస్య నటుడు బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం 'బాపు'. ఏ ఫాదర్స్ సూసైడ్ స్టోరీ అనేది ట్యాగ్‌లైన్. బలగం సుధాకర్ రెడ్డి, ఆమని, అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ తదితరులు ప్రధాన పాత్రల్లో నిజ జీవిత ఘటనల ఆధారంగా దర్శకుడు దయా తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని రాజు, సీహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మూవీ టీమ్ ప్రమోషన్స్‌లో స్పీడ్ పెంచింది. ఈ సందర్భంగా స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న సోషల్ మీడియా వేదికగా 'బాపు' సినిమా టీజర్‌ను విడుదల చేశారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వక్ సేన్ మాట్లాడుతూ, నా ఫస్ట్ సినిమా కూడా ఇండిపెండెంట్ సినిమా. ఇండిపెండెంట్ సినిమా గెలవడం చాలా ముఖ్యం. ఇలాంటి సినిమా సక్సెస్ అయితేనే మేకర్స్‌కు ఉత్సాహం వస్తుంది. అలాగే ఇలాంటి సినిమాలు చేయాలనుకునే మిగతా వాళ్లకు కూడా ధైర్యం వస్తుంది. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ అని అన్నారు. నిర్మాత మధుర శ్రీధర్ మాట్లాడుతూ, మలయాళ సినిమాలు చూసి మన తెలుగులో నేటివిటీ సినిమాలు రావని అనుకుంటారు. కానీ బాపు సినిమా చూస్తే అది తప్పని అర్థమవుతుంది. పల్లెటూర్లలో మానవసంబంధాలు ఎలా ఉంటాయి? డబ్బు అవసరాలు వచ్చినప్పుడు ఎలా ఆలోచిస్తారు అనే విషయాలు చాలా ఆసక్తికరంగా ఇందులో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి సినిమాను సపోర్ట్ చేయాలనే ఉద్దేశంతో ఈ సినిమాను థియేటర్లలోకి తీసుకొస్తున్నాం. చిన్న సినిమాలకు ప్రేక్షకులు రావట్లేదని చాలా మంది అన్నారు. కానీ పెళ్లి చూపులు, కేరాఫ్ కంచెరపాలెం సినిమాలకు ఎలా వచ్చారో అలా సినిమాకు కూడా వస్తారనే గట్టినమ్మకంతో ఉన్నాం. అందుకే సినిమా 21న విడుదల చేస్తున్నా.. వారం ముందుగానే ఫిబ్రవరి 14 నుంచి ప్రీమియర్ షోలు వేయాలని డిసైడ్ అయ్యాం. మంచి సినిమాను అందరికీ తెలియజేయండి అని చెప్పారు. బ్రహ్మాజీ మాట్లాడుతూ, చాలా సినిమాలకు చిరంజీవి వచ్చి బ్లెస్సింగ్స్ ఇచ్చేవారు. అలాగే ఇప్పుడు చిన్న సినిమాలకు విశ్వక్ సపోర్ట్ చేస్తున్నారు. విశ్వక్ లాంటి వాళ్లు ఉండడం వల్ల ఇండస్ట్రీ చాలా బాగుంది. థ్యాంక్యూ వెరీ మచ్. సీనియర్ నటి ఆమని మాట్లాడుతూ, ఈ సినిమా గురించి చాలా చెప్పొచ్చు కానీ చెప్పకూడదు. చాలా మంచి సినిమా. ఇందులో కథే హీరో. మేమంతా చాలా ఇన్వాల్వ్ అయి చేశాం. మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. డైరెక్టర్ దయగారు చాలా బాగా తీశారు. డబ్బింగ్ చెప్పేటప్పుడు చూశాను. చాలా పెద్ద హిట్ అవుతుందనిపించింది అన్నారు. డైరెక్టర్ దయ మాట్లాడుతూ, విశ్వక్ అన్నకు థ్యాంక్యూ. నా నిర్మాతలకు థ్యాంక్యూ. టీజర్ చూశారు కదా.. సినిమా ఇంతకంటే చాలా బాగుంటుంది అన్నారు. బలగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఒక కుటుంబ సమస్యతో చాలా గొప్ప సినిమా తీశారు దర్శకుడు దయాకర్ రెడ్డి. బ్రహ్మాజీ, ఆమని లాంటి గొప్ప నటులతో యాక్ట్ చేయడం సంతోషంగా ఉంది. బలగంలో నటించినప్పుడు నాకు ఏమీ తెలీదు. ఈ సినిమాలో నేను ఒక ప్రధాన పాత్రలో కనిపిస్తా అన్నారు. సంగీత దర్శకుడు ధ్రువన్ మాట్లాడుతూ, బాపు సినిమా నా కెరీర్‌లో చాలా స్పెషల్ మూవీ. మధుర శ్రీధర్ అన్న నాకు 'మైల్స్ ఆఫ్ లవ్' సినిమాకు పని చేసే అవకాశం కల్పించారు.



# రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా 'సంహారం'

గతంలో దాసరి, మోహన్ బాబు, జగపతిబాబు, శ్రీకాంత్ తదితరుల వద్ద వందకుపైగా సినిమాలకు స్టిల్ ఫోటోగ్రాఫర్‌గా పనిచేసిన ధర్మ ఇప్పుడు మెగా ఫోన్ పట్టారు. రత్న మేఘన క్రియేషన్స్ పతాకంపై దర్శక, నిర్మాతగా ఆయన తెరకెక్కించిన చిత్రం సంహారం. ఆదిత్య, కవిత మహతో హీరో హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను సైతం పూర్తి చేసుకుని ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ హైదరాబాద్‌లోని ఫిలిం ఛాంబర్‌లో జరిగింది. చిత్రం పాటలను, ప్రోమోస్‌ను ప్రదర్శించారు. దీనికి అతిథిగా విచ్చేసిన ప్రముఖ



దర్శకుడు రాజా వన్నెం రెడ్డి మాట్లాడుతూ, గురువు దాసరి కాంపౌండ్‌లో పలు చిత్రాలకు ధర్మ పనిచేయడం వల్ల నాకు పరిచయం ఉంది. చిత్రపరిశ్రమలోని ఆటుపోట్లను సుదీర్ఘ అనుభవంలో అర్థం చేసుకుని, అవగాహన చేసుకున్న టెక్నీషియన్ ధర్మ ఈ చిత్రం ద్వారా దర్శక, నిర్మాతగా మారడం అభినందనీయం. పాటలు, ప్రోమోస్ చాలా బావున్నా యన్నారు. దర్శక, నిర్మాత ధర్మ మాట్లాడుతూ, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. ఒక అమ్మాయి తనకు, తన అక్కకు అనుకోని ఘటనలు ఎదురైనపుడు తను నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్‌తో దుష్టులను ఎలా ఎదుర్కొంది అన్న పాయింట్‌తో ఈ సినిమాను మలిచాం. తమను తాము కాపాడుకునేందుకు అమ్మాయిలకు మార్షల్ ఆర్ట్స్ అత్యంత ఆవశ్యకమని ఈ చిత్రంలో చూపించాం.

# 'ప్రేమిస్తావా' ట్రైలర్ లాంచ్



ఆకాష్ మురళి, అదితి శంకర్ (స్టార్ డైరెక్టర్ శంకర్ కుమార్తె) జంటగా 'పంజా'ఫేం విష్ణు వర్ధన్ తెరకెక్కించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ప్రేమిస్తావా'. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా తమిళంలో 'నేసిప్పాయా' పేరుతో విడుదలై బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో కంటెంట్ ఉన్న సినిమాలకు కేరాఫ్‌గా నిలిచిన మైత్రీమూవీ మేకర్స్ ఈ సినిమాను తెలుగులో విడుదల చేసేందుకు ముందుకొచ్చింది. గతంలోనూ ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను వేరే భాషల నుంచి తెలుగులో విడుదల చేసిన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగువారికి నచ్చేలా డబ్ చేసి, తెలుగు నేటివిటీ ఎక్కడా దెబ్బతినకుండా టైటిల్‌ను కూడా తెలుగులో ఉండేలా జాగ్రత్తలు తీసుకుని మరీ రిలీజ్ చేస్తోంది. 'ప్రేమిస్తావా' అనే చక్కటి తెలుగు టైటిల్‌తో జనవరి 30న ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్. ఈ నేపథ్యంలో తెలుగు ట్రైలర్ లాంచ్ వేడుకను మంగళవారం ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా నిర్వహించారు మేకర్స్. ట్రైలర్ విషయానికి వస్తే ప్రేమజంట మధ్య లవ్, రిలేషన్ షిప్, గొడవలు ఇలా ఎంతో ఆసక్తికరంగా ట్రైలర్‌ను డిజైన్ చేశారు. ఇప్పటి వరకు వచ్చిన లవ్ స్టోరీస్‌కు డిఫరెంట్‌గా ఈ సినిమా ఉందని చెప్పేలా ట్రైలర్‌ఉంది. ఆకాష్ మురళి ఎంతో అనుభవం ఉన్న నటుడిగా తొలి సినిమాతోనే అదరగొట్టాడని ట్రైలర్ చూస్తే అర్థమవు తోంది. ఇక అదితి శంకర్ విషయానికి ప్రేమికురాలిగా తనలోని కొత్త కోణాన్ని చూపించారు. శరత్ కుమార్, ఖుష్బూ ఎమోషనల్ సీన్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. మొత్తంగా సినిమాపై అంచనాలు పెంచేలా ట్రైలర్‌ను కట్ చేశారని తెలుస్తోంది. ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ శశి మాట్లాడుతూ మేము ఒకప్పుడు చిరంజీవి ఫ్యాన్స్. పవన్ కల్యాణ్‌తో పంజా సినిమా చేసిన డైరెక్టర్‌తో ఇప్పుడు పని చేయడం సంతోషంగా ఉంది. మురళి నటించిన 'హృదయం' సినిమా మాథియేటర్‌లో అప్పట్లో 50డేస్ ఆడింది. ఆయన కుమారుడు ఆకాష్ ఇప్పుడు ఈ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. నిర్మాత స్నేహ బ్రిట్టో మాట్లాడుతూ, ప్రేమిస్తావా మూవీకి అందరూ సపోర్ట్ చేయండి. విష్ణువర్ధన్ గారి స్టైలిష్ మేకింగ్ ఇందులో చూస్తారు. అదితి స్క్రీన్ మీద చాలా బబ్లీగా కనిపించి ఆకట్టు కుంది. ఆకాష్‌కి ఇది మంచి డెబ్యూ సినిమా. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్‌తో అసోసియేట్ అవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. డైరెక్టర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ, ఏడెనిమిదేళ్ల తర్వాత తెలుగువారిని కలుస్తున్నా. నేను తెలుగులో మాట్లాడితే మా అమ్మ సంతోషపడుతుంది. మా సినిమాను సపోర్ట్ చేసి రిలీజ్ చేస్తున్నందుకు మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్‌కు చాలా థ్యాంక్స్. ఈ సినిమా ఆకాష్ అదితి మధ్య ప్రేమ గురించి చెబుతుంది అన్నారు.





# 'పరాశక్తి' నుంచి టైటిల్ పోస్టర్

విభిన్న కథా చిత్రాలతో ఆకట్టుకుంటున్న విజయ్ ఆంటోనీ ఎప్పటికప్పుడు ఆడియన్స్ పల్స్ పట్టేస్తున్నారు. వినూత్న కథాంశాలతో వైవిధ్యభరితమైన పాత్రలతో అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు తన 25వ చిత్రాన్ని ఓ డిఫరెంట్ సబ్జెక్టుతో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. పరాశక్తి అనే పేరుతో ఈ సినిమా రాబోతోంది. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఈ సినిమా టైటిల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. అరువు, వాజిల్ వంటి ప్రసిద్ధ చిత్రాలను రూపొందించిన ప్రముఖ దర్శకుడు, రచయిత అరుణ్ ప్రభు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. విజయ్ ఆంటోనీ ఈ సినిమాలో అసాధారణమైన నటన, అంకితభావాన్ని ప్రదర్శించనున్నారట.



ఈ చిత్ర టైటిల్ పోస్టర్ మరింత ఆకట్టుకోవడమే గాక, ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచుతోంది. పరాశక్తి ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని అందించేందుకు మాస్ అప్పీల్, అత్యుత్తమ యాక్షన్, హృదయాన్ని హత్తుకునే కుటుంబ కథ ఎలిమెంట్స్ కలిగి ఉంది. విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ చిత్రాన్ని మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఈ సినిమా గ్రాండ్ ఎంటర్‌టైనర్‌గా నిలిచే అవకాశం ఉంది. ఈ సినిమాలో విజయ్ ఆంటోనితో పాటు వాగై చంద్రశేఖర్, సునిల్ కృష్ణ, సెల్ మురుగన్, త్రుప్తి రవీంద్ర, మాస్టర్ కేశవ్ వంటి ప్రతిభావంతమైన నటీనటులు భాగంగా ఉన్నారు. టెక్నికల్ విభాగంలోనూ అత్యుత్తమ బృందం పని చేస్తోంది. సినిమాటోగ్రఫీ షెల్లీ కాలిస్ట్, సంగీతం విజయ్ ఆంటోనీ, ఎడిటింగ్ రేమండ్ డెరిక్ క్రస్టా, యాక్షన్ కొరియోగ్రఫీ రాజశేఖర్ అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుపుకుంటున్న ఈ సినిమా 2025 వేసవిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. నటీనటులు: విజయ్ ఆంటోనీ, వాగై చంద్రశేఖర్, సునిల్ కృష్ణ, సెల్ మురుగన్, త్రుప్తి రవీంద్ర, మాస్టర్ కేశవ్, టెక్నికల్ టీం: రచయితదర్శకుడు: అరుణ్ ప్రభు, సినిమాటోగ్రఫీ: షెల్లీ కాలిస్ట్.

# 'తల' ట్రైలర్ విడుదల

అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో ఆయన తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా రూపొందిన చిత్రం తల. అంకిత నాన్సర్ హీరోన్ నటించింది. పి.శ్రీనివాస్ గౌడ్ నిర్మాతగా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ రాధ రాజశేఖర్ వ్యవవహరించారు. రోహిత్, ఎస్తేర్ నోరోన్హా, సత్యం రాజేష్, ముక్కు అవినాశ్, విజ్జి చంద్రశేఖర్, రాజీవ్ కనకాల, ఇంద్రజ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ గాండ్ ఈవెంట్ హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్లో జరిగింది. సోహైల్, హీరో అశ్విన్ చేతుల మీదుగా ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడిటర్ శివ సామి మాట్లాడుతూ, ట్రైలర్లో ఎంత గూస్ బంప్స్ ఉన్నాయో సినిమాలో అంతకు మించి ఉంటాయి. ప్రతి సీన్‌లో ఎలివేషన్స్ ఉంటాయి. ట్రైలర్తో చాలా తక్కువ చూపించాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఫిబ్రవరి 14న మీముందుకు వస్తున్నాం ఆశీర్వదించండి అన్నారు. డి వెంకట్ మాట్లాడుతూ, అమ్మ రాజశేఖర్ సినిమాలు ఇది వరకే చూసి ఉన్నారు. చాలా గ్యాప్ తీసుకుని మీ ముందుకు వస్తున్నారు. చాలా కసితో తల తాకట్టు పెట్టైనా హిట్ కొట్టాలనుకున్నారు. ఈ సినిమాను నిర్మించిన శ్రీనివాస్‌కి, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు. మీ బ్లెస్సింగ్స్ మాకు ఉండాలని కోరుకుంటున్నా అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ, ఈ సినిమా చాలా ఎఫర్ట్స్ పెట్టి చేశాం. ఈ సినిమా ట్రైలక్కు మించి ఉంటుంది. ఈ సినిమాని ఫిబ్రవరి 14న మీ ముందుకు తీసుకొస్తున్నందుకు దీపా ఆర్ట్స్ వారికి ధన్యవాదాలు. రాగిన్ రాజ్ చాలా బాగా యాక్ట్‌చేశాడు. సినిమా అంతా చాలా నాచురల్‌గా ఉంటాడు అన్నారు. సందీప్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. సెట్లో చాలా సౌకర్యకరమైన వర్క్ చేశాం. ఈ సినిమాతో చేయడంలో చాలా ఆనందంగా ఉంది. చాలా ఎంజాయ్ చేశాను. అమ్మ రాజశేఖర్‌కి కృతజ్ఞతలు, ప్రతి ఒక్కడూ ఈ సినిమాను ఇష్టపడతారు. రాగిన్ చాలా బాగా నటించారు అన్నాడు. ఎస్థర్ మాట్లాడుతూ, ఈ క్యారెక్టర్ మీరే చేయాలని చెప్పి నాతో నటింపజేశారు. ఫస్ట్ చూసినప్పుడు చాలా బాగా అనిపించింది. అంకితను కూడా చాలా బాగా చూపించారు. సినిమా బాగా రావాలి అనుకున్నప్పుడు ఒక్కరు పని చేస్తే చాలదు. ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించిన సినిమా. ఈ సినిమా మా మమ్మీని హైదరాబాద్‌కు తీసుకొచ్చి ఆమెతో కలిసి చూడాలని ఉంది. ప్రతి ఒక్కరూ సినిమా చూడండి. మీ బ్లెస్సింగ్స్ వల్ల ఈ సినిమా కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి టర్నింగ్ పాయింట్ అవ్వాలి. అంతేకాక కెరియర్ గ్రాఫ్ డబుల్, త్రిబుల్ అవుతుందని నా కోరిక. ప్రొడ్యూసర్‌కి స్పెషల్ థ్యాంక్స్ అని తెలిపాడు. హీరోయిన్ అంకిత మాట్లాడుతూ, నాకు తెలుగు రాదు. నేను బెంగాలీ. ఇదినా ఫస్ట్ సినిమా. ఫస్ట్ ఎక్స్పీరియన్స్. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు అమ్మ రాజశేఖర్‌కి థాంక్యూ. ఫిబ్రవరి 14న మా సినిమా వస్తోంది వాలెంటైన్స్‌డే రోజున. ప్రతి ఒక్కరూ సినిమా చూసి మమ్మల్ని ఆదరించండి అన్నారు. హీరో అమ్మ రాగిణ్ రాజ్ మాట్లాడుతూ, మూవీలో అంతా చాలా కష్టపడ్డారు. వారందరికి ధన్యవాదాలు చెబుతున్నాను. క్లైమేట్ చేంజెస్ కారణంగా బాగా ఇబ్బంది పడ్డాం. మాఅమ్మ, నాన్న ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. సహాయం చేశారు. శ్రీనివాస్ గౌడ్ ఈ సినిమాను నిర్మించినంచుకు ధన్యవాదాలు. మీ డబ్బులకు ఈ మూవీ న్యాయం చేస్తుంది. ఫిబ్రవరి 14న తప్పక చూడండి వైలెంట్ వాలెంటైన్స్ థాంక్యూ అన్నారు. రాద రాజశేఖర్ మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చిన వారందరికి ధన్యవాదాలు. ఈ సినిమా ఫిబ్రవరి 14న విడుదల అవుతుంది.



వైలెంట్ వాలెంటైన్ ఈచిత్రం అనిపిస్తుందని కోరుకుంటున్నాం. ఈసినిమా మిమ్మల్ని ఎక్కడికో తీసుకెళుతుంది. యాక్షన్, సాంగ్స్ అన్నీ కంటెంట్‌లు ఉంటాయి. కథకు ఇచ్చి అమ్మ రాజశేఖర్ ఈ సినిమాను చెక్కాడు అన్నారు. నటుడు సత్యం రాజేష్ మాట్లాడుతూ, రాగిన్ రాజ్ నాకు చిన్నప్పటి నుంచి తెలును. అమ్మ రాజశేఖర్ ఫస్ట్ సినిమా రణం చేస్తున్నప్పుడు నుంచి వేషం ఉందని చెప్పారు. ఆ సినిమాలో వేషం ఇవ్వలేదు. అదే అడిగితే నెక్స్ట్ సినిమా అన్నారు. రెండు సినిమాల తర్వాత అవకాశం ఇచ్చారు. ఒకసారి అనుకోకుండా మేం కలిశాం. ఉదయం నుంచి సాయంత్రం వరకూ చెన్నై మొత్తం తిప్పి చూపించారు. రాగిన్ పుట్టినరోజుకి వెళ్లాను.

# 'ఎల్2ఇ ఎంపురాన్' టీజర్

ది కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ టైటిల్ పాత్రలో నటించి 2019లో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన చిత్రం 'లూసిఫర్'. ప్రస్తుతం ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'ఎల్2ఇ ఎంపురాన్' రూపొందుతోన్న సంగతి తెలిసిందే. మలయాళ, తెలుగు, హిందీ, కన్నడ, తమిళ భాషల్లో ఈ చిత్రం మార్చి 27న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. కంటెంట్ సినిమాలతో పాటు స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించే చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహిస్తున్నారు. లూసిఫర్, బ్రో డాడీ చిత్రాల తర్వాత మోహన్ లాల్, పృథ్వీరాజ్ కాంబినేషన్‌లో వస్తోన్న మూడో సినిమా ఇది. ఈ క్రేజీ మూవీతో జి.కె.ఎం.తమిళ్ కుమరన్ నేతృత్వంలో లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ మలయాళ సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. తొలి భాగం లూసిఫర్ హిట్ కావటంతో సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నారు. అనౌన్స్‌మెంట్ రోజు నుంచే సినిమా ఎలా ఉంటుందోనని అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఎల్2ఇ ఎంపురాన్' సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లేలా మేకర్స్ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ప్రియదర్శిని రాందాస్ పాత్రను పోషించిన మంజు వారియర్ మాట్లాడుతూ, 'ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్లో ఎన్ని చిత్రాలు చేశానో కూడా నాకు గుర్తులేదు. లూసిఫర్‌లో నా పాత్ర కెరీర్ బెస్ట్‌గా నిలిచింది. ఈ సీక్వెల్‌ని కూడా ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు. టోవినో థామస్ మాట్లాడుతూ, నా పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తుందని పృథ్వీరాజ్ నాతో చెప్పారు. ఆర్టిస్ట్‌గా జతిన్ రాందాస్ పాత్ర నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎంపురాన్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. లలెట్టాన్‌తో స్క్రీన్‌ను పంచుకునే అవకాశం రావడం ఎంతో అదృష్టం. ఈ ప్రయాణంలో ఆయన్నుంచి ఎంతో నేర్చుకున్నాను' అని అన్నారు. దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ, 'ఈ చిత్రంతో మాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న లైకా ప్రొడక్షన్స్‌కు స్వాగతం. వారికి ఈ ఎంపురాన్ సినిమా గొప్ప డెబ్యూ అవుతుందని ఆశిస్తున్నాను. మా సోదరుడు, మా నిర్మాత ఆంటోనీ పెరుంబవూర్ మొదటి నుంచీ ఈ ప్రాజెక్ట్‌కు మద్దతు ఇస్తూనే వచ్చారు. ఈ ప్రాజెక్ట్ ప్రయాణంలో ప్రతీ క్షణం ఆయన నాతోనే ఉన్నారు. మోహన్ లాల్ లేకపోతే ఇదంతా సాధ్యమయ్యేది కాదు. ఈ ప్రయాణంలో ఆయననాకెంతో సపోర్ట్ ఇచ్చారు. వాతావరణ పరిస్థితుల కారణంగా మోహన్ లాల్‌ని ఓ వారం మొత్తం ఖాళీగా కూర్చోబెట్టాను. అప్పుడు ఆయన పరిస్థితిని అర్థం చేసుకున్నారు అన్నారు.



# పిల్లల కోసం !

కేకు, పిజ్జాలు, చాక్లెట్లు, ఐస్క్రీమ్ అంటూ పిల్లలందరికీ ట్రీట్ ఇవ్వాలన్న అమ్మలు ఆలోచనలో చిన్న మార్పు చేస్తే మంచి దంటున్నారు.ఆహారనిపుణులు. 'గిల్ట్ ఫ్రీ కిడ్స్ పార్టీ' సరికొత్తగానూ ఉంటుందని చెబుతున్నారు.



◆ నేటితోకి ఇనిస్టాఫ్డ్స్‌కు అలవాటుపడిన పిల్లలకు పోషక విలువలపై ఆసక్తి కలిగించేలా చేస్తే ఈ 'గిల్ట్ ఫ్రీ కిడ్స్ పార్టీ'. కేకు కటింగ్ తప్పనిసరి అంటే పిల్లల మాటను పెద్దవాళ్లు అంగీకరించాల్సిందే. లేదంటే పిల్లలకు పుట్టినరోజు సంతోషం దూరమవుతుంది. అయితే ఆపై అందించే స్నాక్స్ పానీయాల విషయానికి వస్తే మాత్రం పుష్కలంగా పోషకాలుండేవాటిని ఎంచే బాధ్యతను మనమే తీసుకోవాలి.

◆ పిజ్జాలకు బదులుగా వేరుశనగ, తృణధాన్యాలతో చేసే స్నాక్స్‌గా అందించబడుతుంది. డిజర్ట్ పిల్లలకిష్టమైనా ఆకర్షితులవుతారు. అలా వాళ్ల నోటిని తీపి చేయడానికి రిఫైండ్ చక్కెరతో చేసిన పదార్థాలు కాకుండా కోకోనట్ షుగర్, కర్జూరం లేదా బెల్లం వంటి సహజసిద్ధమైన తీపితో చేసిన వంటకాలను, పండ్లతో చేసిన ఐస్క్రీమ్ అందిస్తే సరి. అలాగే ఓట్స్, నాన్స్, విత్తనాలు, డ్రైఫ్రూట్స్, చియా విత్తనాలతో తయారుచేసే ప్రొటీన్స్ అయితే పిల్లలకు పూర్తిగా పోషకాలను అందిస్తాయి.

◆ సోడా, తీయని శీతలపానీయాల్లో పోషకవిలువలు శూన్యం. పైగా పిల్లలకు పలురకాల అనారోగ్యాలు వచ్చే ప్రమాదమూ ఉంది. అందుకే వీటి స్థానంలో తాజా పండ్లు, మూలికలు, నిమ్మ, అల్లం, కీరదోసవంటివాటితో చేసే జ్యూస్‌లు ఆరోగ్యాన్నిస్తాయి. డీహైడ్రేట్ కాకుండా కాపాడతాయి. తక్షణశక్తినిచ్చే కొబ్బరినీళ్లు అయితే మరీ మంచిది.

◆ ఆహారపదార్థాలు ఆకర్షణీయంగా ఉంటే పిల్లలు ఇష్టపడతారు. కాబట్టి రంగు రంగుల పండ్ల రసాలు నింపిన సీసాలతో స్టాలు వేసివ్వండి. పండ్లు, కూరగాయలతో చేసిన వివిధ అయితే విభిన్నమైన వాళ్లకు అందు తాయి. అలాగే పార్టీ వినోదాత్మకంగా ఉండేలా డ్యాన్స్, యోగా, వంటి గేమ్స్ చిన్నారులను ఉత్సాహంగా ఉంచుతాయి. మరి మీ బుజ్జిగాడి పార్టీని ఇలా చేయడానికి మీరు సిద్ధమేనా? □



# మహిళా 'పద్మా'లు-2

## ప్రముఖ దర్శకుల చిత్రాల్లో.. - మమతా శంకర్ ...



మమతా శంకర్.... ప్రముఖ సంగీత దర్శకులు పండిట్ రవిశంకర్ మేనకోడలు. గొప్ప నృత్యకారులైన ఉదయ్ శంకర్, అమల శంకర్ బిడ్డ ఆమె. కళాకారుల ఇంట పుట్టడం వల్లనేమో ఆమె బాల్యమంతా నృత్యం, సంగీతం, నాటకాలతో సాగిపోయింది తల్లిదండ్రుల వారసత్వాన్ని అందుకున్న మమత చిన్నతనంలోనే నాట్యంలో అరంగేట్రం చేశారు. తన ప్రతిభతో పాటు అందంతోనూ ఆకట్టుకునే వారామె. దీంతో ప్రముఖ దర్శకులు మృణాల్ సేన్ బెంగాలీ చిత్రం 2 'మృగయా'లో నటించే అవకాశం ఇచ్చారు. ఇందులో మమత తన సహజ నటనతో మెప్పించారు. అప్పై సత్యజిత్ దృష్టిని ఆకర్షించి ఘనశత్రు అనే సినిమాలో మెరిశారు అది మొదలు బుద్ధదేవ్ దాస్ గుప్తా గౌతమ్ ఘోష్ రితుపర్ణోఘోష్... వంటి పేరున్న బెంగాలీ దర్శకుల సినిమాల్లో నటిగా గుర్తింపు పొందారు. మరోవక్క ఉదయన్ మమతా శంకర్ డ్యాన్స్ కంపెనీ, మమతా శంకర్ బ్యాలే ట్రూప్‌లను ఏర్పాటు చేసి ప్రపంచవ్యాప్తంగా నృత్య ప్రదర్శనలెన్నో ఇచ్చారు. ఈ ప్రత్యేకతలే మమతకు పద్మశ్రీ దక్కేలా చేశాయి.

## వందేళ్ల యోధురాలు... - లిబియా లోబో సర్దేశాయ్ ...

ఓవైపు ఆల్ ఇండియా రేడియోలో ఉద్యోగం, చేతికొచ్చిన లా డిగ్రీ పట్టా, సీరియస్‌గా కెరియర్‌పై దృష్టి పెట్టాల్సిన సమయం కానీ ఎంతో మంది మాతృభూమి స్వతంత్రం కోసం పోరాడుతుంటే తాను తన స్వార్థం చూసుకోవడం న్యాయం కాదను కున్నారు. లిబియా లోబో సర్దేశాయ్. ఈమెది గోవా, 1950లో గోవా పోర్చుగీసువారి ఆధ్వర్యంలో ఉండేది. తినడానికి తిండి ఉండేది కాదు. వార్తలు, ఉత్తరాలు రానిచ్చే వారు కాదు.పెళ్లి పత్రికలు అచ్చు వేయించాలన్నా అధికారుల అనుమతి తప్పనిసరి ఈ బానిస సంకెళ్ల నుంచి పుట్టిన గడ్డకి విముక్తి కల్పించాలను కున్నారు లిబియా దీని కోసం అడవి బాట పట్టారు. 'వాయిస్ ఆఫ్ ఫ్రీడమ్' పేరుతో రహస్యంగా భూగర్భ రేడియో. వామన్ సర్దేశాయ్ తో కలిసి పోర్చుగీసు, కొంకణి భాషల్లో



స్వాతంత్రం కోసం భారత్ అహింసా మార్గంలో పోరాడిన తీరును వినిపించే వారు. రోజుకు 18 గంటల సమాచార సేకరణ, స్క్రిప్ట్ రాయడం, రేడియో లో వినిపించడం, పాంప్లెట్లు రాసి పంచడంలో గడిపేవారు ఇలా రోజులు కాదు ఏళ్లపాటు కొనసాగించారు. వీళ్ల కృషి ఫలించి ప్రజలంతా ఒక్కట య్యారు. దీంతో పోర్చుగీసు ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు. స్వాతంత్ర్యం లభించిందన్న సమాచారం అందక పోర్చుగీసు గాలి పేల్చేసే ప్రమాద ముందని విమానమెక్కి గోవా అంతటా చక్కర్లు కొట్టారామె. మైకు ద్వారా స్వాతంత్రం పొందామని చెప్పడమే కాదు... ఆ సందేశాన్నిచ్చే పేపర్లనీ గాల్లోకి విసిరారు. కొన్నాళ్ళు గోవాకి టూరిజం డైరెక్టర్‌గా చేసిన ఆమె లా ప్రాక్టీసు కొనసాగింది. గోవా సంస్కృతి, స్థానిక భాష సంప్రదాయాలు సజీవంగా ఉండటానికి కృషి చేశారు. మహిళా సాధికారతకి పాటుపడ్డారు. ఆమె సేవలకు గుర్తింపుగా తాజాగా వందేళ్ల వయసులో 'పద్మశ్రీ' అందుకున్నారు. లిబియా.

## రొమ్ము క్యాన్సర్ నిపుణురాలు .. - డాక్టర్ విజయలక్ష్మి

కలబురగికి చెందిన ప్రముఖ క్యాన్సర్ నిపుణురాలు, 70 ఏళ్ల విజయలక్ష్మి ౹్ర... నాలుగు దశాబ్దాలపాటు వైద్యసేవలు అందించారు. క్యాన్సర్పై అవగాహనను పెంచడంలో కీలకపాత్ర పోషించారు. దళిత కుటుంబానికి చెందిన ఈమె చదువుకునేరోజుల్లో ఎన్నో కష్టాల్ని ఎదుర్కొ న్నారు. తండ్రి ఒక మిల్లు కార్మికుడు. తల్లి కూరగాయల దుకాణం నడిపేవారు. ఎనిమిది మంది సంతానంలో విజయ లక్ష్మి పెద్ద. తండ్రి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. ఆయన ప్రోత్సా హంతో పిల్లలంతా చదువుకు న్నారు. చదువుతూనే కూర గాయల దుకాణం నడపడంలో తల్లిఖార్ "తా సాయపడేవారు.



కర్ణాటక మెడికల్ కాలేజీ హుబ్బళ్లి నుంచి 1980లో ఎంబీబీఎస్ పూర్తిచేశారు. వార విజయలక్ష్మి కూతురిని డాక్టర్ చేయడానికి ఈమె తల్లి మంగళసూత్రాన్ని సైతం అమ్మేశారు. ఆపై బరిలో ఎం.ఎస్. పూర్తిచేశారు. సర్జికల్ ఆంకాలజీలో పైచదువుల కోసం ముంబయిలోని టాటా మెమోరియల్ హాస్పిటల్, బెంగళూరులోని కిద్వాయి హాస్పిటల్లో పనిచేశారు. రొమ్ము క్యాన్సర్ నిపుణు రాలిగా రాణించారు. వ్యాధి నిర్ధారణ కోసం అనేక సులభమైన మార్గాలను కనుగొన్నారు. కిద్వాయి హాస్పిటల్లో అంకాలజీ విభాగాధిపతిగా పనిచేసిన మొదటి మహిళ. అనేక హోదాల్లో మొదటి మహిళగా నిలుస్తూ వచ్చారు. 2014 లో ఉద్యోగ విరమణ తర్వాత క్యాన్సర్ అవగాహన కార్య క్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. రొమ్ము క్యాన్సర్ శిక్షణపైనా ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేశారు. కెరియర్ కోసం అవివాహిత గా ఉన్న విజయలక్ష్మి ప్రస్తుతం బెంగళూరులో 'అబలాశ్రమం' అనే బాలికల హోంలో సేవలు అందిస్తున్నారు.

## ఆమె.. పర్వతాల 'గాంధీ '

రాధా బెహన్ భట్ 18 ఏళ్లకే ఉద్యమబాట... 21ఏళ్లకే జైలుకి వెళ్లడం... సర్వోదయ భూదాన్, చిస్కో, మద్యపాన వ్యతిరేకం లాంటి ఎన్నో ఉద్యమాల్లో తనదైన పాత్ర పోషించారు రాధా బెహన్ భట్, 91 ఏళ్ల వయసులోనూ గుజరాత్‌లోని గాంధీ ఆశ్రమంలో సేవలందిస్తున్నారీమె. ఆ సేవల్ని మెచ్చిన ప్రభుత్వం ఆమెను పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసింది.రాధ స్వస్థలం ఉత్తరాఖండ్‌లోని అల్మోర. చిన్నప్పట్నుంచీ గాంధీ అంటే ఇష్టం. తెల్ల టోపీలు పెట్టుకున్నవారంతా



మహాత్ముడి అనుచరులే అనుకునేవారట. పెద్దయ్యాక తానూ అలానే ఈ ఉద్యమాలు చేసి గ్రామంలో మహిళలకు విద్య, వైద్యం అందించాలను కున్నారు... ఆ రోజు రానే వచ్చింది. భూదాన్ ఉద్యమం జరుగుతున్న రోజులవి. అప్పటికి రాధకు 18 ఏళ్లే. ఇంటినుంచి ఒకరు పాల్గొనాలన్న పిలుపు విని బయలుదేరారీమె. అది మొదలు దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేశారు. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ప్రశ్నించే గొంతు కయ్యారు. ఏడు దశాబ్దాలుగా సామాజిక కార్యకర్త‌గా, రచయితగా కొన సాగుతున్నారు.రాధ ఉద్యమ జీవితమంతా లక్ష్మీ ఆశ్రమంలోనే గడిచింది. దీన్ని గాంధీ అనుచరురాలైన సరళా బెన్ స్థాపించారు. ఆమె మరణాంతరం ఆశ్రమ బాధ్యతల్ని రాధ తీసుకున్నారు. 1951లో సాధారణ ఉపాధ్యాయు లుగా ఉన్నప్పుడే... కూలిపనులకు వెళ్లే బాలబాలికలకు వన్ అవర్ స్కూల్ పద్ధతిని ప్రవేశపెట్టారు. ఆర్థిక స్వావలం బనే మహిళా సాధికారతకు ముఖ్య మని భావించే రాధ... ఆశ్రమంలో వృత్తివిద్యా నైపుణ్యాలను నేర్పించేవారు. ఆమె చేసిన పాదయాత్రలూ కెరి యర్ చెప్పుకోదగినవే ఉత్తరప్రదేశ్, అసోంల్లో పర్యావరణ పరిరక్షణకోసం వేల కి.మీ.నడిచాయి. హోమ పాఠశాలలేక పర్వత ప్రాంతాల పిల్లలు విద్యకు దూరమవుతున్నారని గమనించి, అక్కడ 25 బాల మందిరాల్ని ఏర్పాటు చేశారు. దీనిద్వారా 15వేల మంది చదువుకోగలిగారు. అందుకే ఆమెను 'పర్వాతాల గాంధీ' అని పిలుచుకుంటారంతా. పర్యావరణంపై ప్రేమతో 1,60,000 మొక్కల్ని నాటారు. ఆమె తీసుకొచ్చిన సంస్కరణలన్నీ నేటికీ కొనసాగుతున్నాయి. 'పోరాడటం, ప్రశ్నించడం తప్పు కాదు. అందుకు ఎలాంటి విధానాలను అనుసరిస్తున్నామనేది ముఖ్యం. మనం కావాలను కునేది అహింసా మార్గంలోనూ సాధించవచ్చు అంటారు రాధమ్మ.

## ఒడియా సాహిత్యంలో.. -ప్రతిభా శతపథి ....

నాలుగు దశాబ్దాలుగా తన రచనలతో విశిష్ట స్థానం అందుకున్నారు ప్రతిభా శతపతి. ఆమె ప్రముఖ ఒడియా రచయిత్రి, విద్యావేత్త, సామాజిక సమస్యలు, వ్యక్తిగత భావోద్వేగాలు, మహిళల జీవితంలో విభిన్న కోణాలను స్పృశిస్తూ సాహిత్య రంగంలో తనదైన ముద్ర వేశారు. ఉత్కళ్ విశ్వవిద్యాలయంలో ఎంఎ, పీహెచ్ చేశారీమె. త్రైమాసిక ఒడియా మ్యాగజీన్ ఉద్భాసకు



సంపాదకురాలు. పాతికేళ్లపాటు మరో మ్యాగజీన్ ఇస్తాహార్కు ఎడిటర్‌గా వ్యవహరించారు. ప్రతిభ రాసిన పుస్తకాలెన్నో హిందీలోకి తర్జుమా అయ్యాయి. పెరల్ ఎస్.బక్ వంటి రచయితల ప్రసిద్ధ ఆంగ్ల సాహిత్య రచనలను ఈమె ఒడియా భాషలోకి అనువదించారు. సాహిత్య అకాడమీ సహా మరెన్నో ప్రతిష్టాత్మకమైన అవార్డులు అందుకున్నారు..

## తండ్రి బాటలోనే... డాక్టర్ సోనియా నిత్యానంద్

'ఆర్థికంగా వెనకబడిన వాళ్లకే వైద్యం అందాలి. డబ్బు లేని కారణంగా ఎవరి ప్రాణమూ 'పోటానను' ఇంట్లో ఎప్పుడూ ఇవే మాటలు వినేదాన్ని. నాన్న డా. నిత్యానంద్ సెంట్రల్ డ్రగ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ మాజీ డైరెక్టర్, శాస్త్రవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత కూడా, ఆయన్ని చూసే కావాలను కున్నా అనే డాక్టర్ సోనియా నిత్యానంద్ స్వస్థలం లఖ్నవూ. ప్రస్తుతం కింగ్ జార్జ్ మెడికల్ కళాశాలలో (కెజీఎమ్సీ) హెమ టాలజీ విభాగంలో సేవలంది స్తున్నారు. దీనికామె వైస్‌ఆన్సర్ కూడా. దేశంలోని అతికొద్ది మంది బోన్ మ్యారో స్పెషలిస్ట్‌లో సోనియా ఒకరు. గతంలో రామ్ మనోహర్ లోహియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో డైరెక్టర్ గానూ విధులు నిర్వర్తిం చారు.



ఇప్పటిదాకా 25 బోన్‌మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీలను చేశారు. ఈమె కెజీఎమ్సి నుంచి ఎంబీబీఎస్, ఎండీ పూర్తిచేశారు. దీని తర్వాత స్వీడన్లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్టాక్‌హోమ్ నుంచి ఇమ్యు నాలజీలో పీహెచ్‌డి చేశారు. విదేశాల్లో ఎన్ని అవకాశాలు వచ్చినా వదులుకొని తండ్రి కోరిక మీద ఇక్కడే డాక్టర్‌గా స్థిరపడ్డారామె. పేదల కోసం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారీమె. □

# వ్యాయామం ఆరోగ్యం..

✦ రోజూ వ్యాయామం చేయాలి అన్నది మీ బకెట్ లిస్ట్‌లో ఉండమంటే ఇప్పట్నుంచే రోజూ ఓ పావు గంట చేయండి. తక్కువ సమయమే కాబట్టి, సరదాగా ఉంటుంది. అలా చేస్తూనే తెలియకుండానే



అలవాటుగా మారుతుంది. ఈ ఏడాదిలో కొనసాగి స్తాం. అనుకున్నది చేస్తున్నామన్న సంతృప్తి.

✦ కొత్త సంవత్సరం మాట దేవుడెరుగు కానీ ఎంత ఒత్తిడి? 'ఈ సంవత్సరంలో వాళ్లని ప్రయత్ని స్తున్నారు. వీళ్లివి చేస్తున్నారు అని తెగ కంగారుపడతాం మనమూ గలగల ఓ జాబితా సిద్ధం చేస్తాం. తీరా అవన్నీ చేయలేక ఇంకో ఇబ్బంది. అదే ముందే మొదలుపెట్టాం అనుకోండి. ఒక్కోటిగా ప్రయత్నించొచ్చు. ఉదాహరణకు రోజుకో పది పేజీలు చదవాలి అని అనుకున్నారనుకోండి. రెండు రోజులు చదివేసరికి అది అసాధ్యం అనిపించొచ్చు అయిదు పేజీలకు తగ్గించుకుని చూస్తే సులువుగా తోయొచ్చు. అదే కొనసాగిస్తే సరిపోతుంది. అంటే మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందన్నమాట.

✦ జంకుఫుడ్ దూరంగా ఉండాలి. పోనీ ఆరోగ్యకర మైనవే తినాలన్నది లక్ష్య మనుకుందాం. కొత్త ఏడాది చికెన్ వద్దు, నూనె వద్దు, కూరగాయలు పండ్లే తినాలి అను కుంటూ వెళితే నోరు చప్పబడి పోదూ? ఇంకేం కొనసాగి స్తాం? ఈ సమయంలో రుచిగా ఆరోగ్యంగా చేసుకునే రెసిపీలు వెతి కేయండి. ఒక్కొక్కటీ నెమ్మ దిగా వెళ్లండి. అప్పుడు కఠినం అనిపించ దుగా! □

# ప్రసవం తర్వాత ఆఫీసుకు !



నిపుణులు చెబుతు న్నారు.తల్లిగా కొత్త బాధ్యత లు, వాటితోపాటు తిరిగి ఆఫీసు పని... ఈ రెండిం టినీ సమన్వయం చేయడం ఒత్తిడితో కూడుకున్నది. దీనికితోడు భావోద్వేగాలనూ బ్యాలెన్స్ చేయాలి. వీటన్నింటినీ ప్రణాళికగా దాటాలి. ముందు ఆఫీసులో విధులు సాఫీగా సాగేలా అక్కడి వాతావరణం ఉందో లేదో తెలుసుకోవాలి. జాయిన్ అవ్వాల్సిన తేదీని కన్ఫమ్ చేసుకోవడం, అలాగే ప్రసూతి సెలవు మరి కొన్నాళ్ల పాటు కొనసాగించడానికి లేదా ఇంటి నుంచే కొద్ది రోజులు విధులు నిర్వహించే అవకాశం వంటివి ఉన్నాయేమో ప్రయత్నించాలి. అలా ఇంటి నుంచి చేయడానికి ఛాయిస్ ఉంటే గడువులోపల ఓ కార్యాచరణ ప్రణాళిక వేసుకోవాలి. రోజూవారీ చేసే పనుల సమయాలను మార్చడం, ఆఫీసు విధులకంటూ సమయాన్ని కేటాయించి చూడాలి. పాపాయి నిద్ర సమయాన్ని మార్చి చెక్ చేయాలి. తనకు ఆహారం అందించడంలో ఇతరుల సాయం

ఆఫీసులో తీసుకున్న ప్రతి సెలవులు మహిళకు పూర్తయ్యాయి. విధుల్లో చేరాల్సిన సమయం దగ్గరపడటంతో ఆమెకు ఒత్తిడి మొదలైంది. ఇలా ఆఫీసు పని పునః ప్రారంభించాల్సినప్పుడు ఆందోళన పడకుండా ప్రణాళికతో అడుగు ముందుకెలా వేయాలో

తీసుకోవడం వంటి ఏర్పాట్లు చేసుకోవాలి.

**ఆఫీసుకు వెళ్లాలంటే...** ఇంట్లో పెద్దవాళ్లుంటే పాపాయి అవసరాలు, సమయానికి అలవాటు చేయాలి. అలాకాకుండా డేకేర్ తప్పనిసరి అంటే వాటి వివరాలు సేకరించాలి. అక్కడి పరిస్థితిని నేరుగా వెళ్లి చూడాలి. విధులకు వెళ్లేలోపే రెండుమూడు రోజులు ముందుగా పాపాయిని డేకేర్‌లో ఉంచి చూడాలి. అక్కడి వాతావరణం పాపాయి కి సౌకర్యంగా ఉందోలేదో తెలుస్తుంది. బాగుం దంటే కొనసాగిం చొచ్చు. అయితే కేర్ సెంటర్లో దింపిన తర్వాత వేరొకరి సంరక్షణలో పాపాయిని వదిలినట్లుగా మనసుకు అనిపిస్తుంది. తన భద్రతపై అనుమానంతో అక్కడ వదిలి వచ్చాననే అపరాధ భావన మొదలవు తుంది. ఈ భావోద్వేగాలని సమన్వయం చేసుకోవాలంటే మీలాంటి తల్లులతో మాట్లాడాలి. అటువంటి గ్రూపుల్లో సభ్యు రాలిగా చేరి సలహాలు, సూచనలు పొందితే మంచిది. □

# అవిగో ! అడక్కడున్నాయిగా !!

కలకత్తాలో ఉంటున్నప్పుడు శ్యామసుందరుడు స్వప్నంలో సాక్షాత్కరించి నీవు నన్ను బంగారు నగలతో అలంక రించు అని అడిగాడు. విజయకృష్ణుడు నేను బంగారు నగలు చేయించేటంతటి ధనవంతుడిని కాను అన్నాడు ఆ సంగతి శ్యామసుందరునికి తెలియదా ! సరే! నీవు నీ అత్త దగ్గరకు పోయి బంగారు నాణేలు తీసుకుని, నాకు నగలు చేయించు అన్నాడు శ్యామసుందరుడు. విజయకృష్ణ అత్త దగ్గర బంగారు నాణేలు ఉన్నాయో లేదో అని సందేహం వెలిబుచ్చాడు. ఆ నాణేలు ఫలానా చోట ఉన్నాయి అని ఆ ప్రదేశం కూడా చెప్పాడు. అడుగు ఆమె ఇస్తుంది. నగలు చేయించు అన్నాడు శ్యామసుందరుడు. విజయకృష్ణ గోస్వామి అత్తను 'బంగారు నాణేలివ్వు, శ్యామ సుందరునికి నగలు చేయిస్తాను అనగా అత్త ' నా దగ్గర నాణేలు లేవు అన్నది. 'లేకేమి. ఉన్నాయి. ఆ నాణేలు ఎక్కడ ఉన్నాయో శ్యామసుందరుడు చెప్పాడు అని ఆ రహస్య స్థలం చెప్పాడు. ఆమె ఆశ్చర్యపడింది. తరువాత ఆ నాణేలను విజయకృష్ణకు ఇచ్చింది. అతడు నగలు చేయించాడు దైవానికి.

విజయకృష్ణ గోస్వామి ప్రభు అద్వైతాచార్యుని వంశంలోని వాడు. నామదేవుడు పాండురంగని తో చనువుగా ఉన్నట్లు, విజయకృష్ణ గోస్వామి శ్యామసుందరునితో చనువుగా ఉండేవాడు. ఒకసారి విజయకృష్ణ గోస్వామి

1914 జూన్‌లో సాయి శరనానంద షిరిడీ నుండి తన ఇంటికి తిరిగి వెళుతూ, రాధాకృష్ణమాయి ఇంటిలో కొంత డబ్బును ఒక కంపాస్ పెట్టెలో పెట్టి ' సాయి సర్వాంతర్యామి అయితే ఈ డబ్బును తాను స్వీకరించాలి' అని అనుకున్నారు. ఆ సంగతి రాధాకృష్ణ మాయికి కబురు చేసాడు. తన వద్ద ఎటువంటి డబ్బు లేదని జవాబు పంపింది. సాయి ఆ డబ్బు ఉన్న స్థలాన్ని చెప్పి మళ్ళీ కబురు పంపాడు. రాధాకృష్ణమాయి ఆ స్థలంలో చూడగా అక్కడ డబ్బులున్న కంపాస్ పెట్టె ఉన్నది. ఆమె సాయి సర్వాంతర్యామిత్వానికి అబ్బుర పడి, సాయి శరణానందకు ఈ వార్తను పంపింది. ఆ వార్తను విన్న సాయి శరణానంద బాబా సర్వాంత ర్యామిత్వాన్ని గ్రహించి సంతసించాడు.

-యం.పి. సాయినాథ్

ఆధ్యాత్మికం

# శనగపప్పు స్వీట్..

**కావలసిన పదార్థాలు:**
శనగపప్పు: ఒక కప్పు, పాలు: రెండున్నర కప్పులు, నెయ్యి: అర కప్పు, చక్కెర: ముప్పావు కప్పు, కోవా: పావు కప్పు, యాలకుల పొడి: ఒక టీస్పూన్, తరిగిన బాదం పప్పు: పావు కప్పు.

**తయారీ విధానం :**
శనగపప్పును బాగా కడిగి రెండు గంటలపాటు నానబెట్టాలి. స్టవ్‌మీద కుక్కర్ పెట్టి.. నానబెట్టిన శనగపప్పు, పాలు పోసి మూతపెట్టి నాలుగు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. ప్రెషర్ పోయాక శనగపప్పును మెత్తగా మెదపాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి పావు కప్పు నెయ్యి వేయాలి.వేడయ్యాక శనగపప్పు మిశ్రమం జోడించి సన్నని మంటపై కలుపుతూ వేయించాలి. ప్రతి ఐదు నిమిషాలకు రెండు టీస్పూన్ల నెయ్యి వేస్తూ బాగా వేయించాలి. నెయ్యి పైకి తేలేలా వేగిన మిశ్రమంలో కోవా, చక్కెర, యాలకుల పొడి వేసి దగ్గర పడేవరకు ఉడికించాలి. చివరగా తరిగిన బాదం చిలకరించి దించుకుంటే శనగపప్పు హల్వా సిద్ధం. □

# వివేకం కలిగితే వ్యామోహం తగ్గుతుంది !



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న : మా అమ్మాయి సోషియల్ మీడియాలో పరిచయమైన వ్యక్తితో ప్రేమలో పడింది. అతను ఎవరో ఏమిటో తెలుసు కోకుండా పెళ్ళి చేసుకుంటాను అంటోంది. బి.టెక్ ఫస్ట్ ఇయర్ చదువు తున్న ఆమె ఇప్పుడు చదువుపై దృష్టిపెట్టలేక పోతోంది. రోజంతా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, రీల్స్‌తో కాలం తడుపుతోంది. ఇంటర్ చదివే సమయంలో ఐఐటిలో బిటెక్ చదివి పెద్ద ఇంజనీర్ కావాలని కలలుకనేది. అయితే పెద్ద ర్యాంకులు రాకపోవడంతో హైదరా బాద్‌లోనే న పేరున్న ఇంజనీరింగ్ కాలేజీలో చేర్పించాము. అయితే ఇప్పుడు చదువు మీద ధ్యాస తగ్గించి ప్రేమపై దృష్టి పెట్టింది. కాలేజీవారు ఫోన్ చేసి అమ్మాయి చదువులో వెనుకబడుతుందని చెప్పారు. క్లాసులో కూడా పరధ్యానంగా ఉంటోందని తెలిపారు. రాత్రంతా నిద్ర మేలుకుని సోషియల్ మీడియాతో గడుపుతున్నదని, క్లాసులో నిద్రపోతోందని స్నేహితులు చెప్పారు. హాస్టల్ వార్డెన్ కళ్ళుగపి స్మార్ట్‌ఫోన్ వాడుతోందని చెప్పారు. కాలేజీలో చేరిన తరువాత ఇప్పటికి నాలుగైదు కిలోల బరువు తగ్గింది. అన్నం తినడంకూడా తగ్గిం చింది అడిగితే తలనొప్పి, మెడనొప్పి, గుండెలో భారం, చేతులు లాగుతుంటాయని చెప్పింది. ఒక్కోసారి గుండెదడ ఎక్కువగా ఉంటోందని కళ్ళు తిరిగి కింద పడిపోయేలా ఉంటోందని తెలిపింది. దీనితో నెలక్రితం హాస్టల్ నుంచి ఇంటికి తీసుకుని వచ్చాము. ఇక్కడ కూడా ఆమె ప్రవర్తన అలాగే ఉండటంతో అన్ని ఆరాలు తీసాము. తనకు చదువు పట్ల ఆసక్తి లేదని, ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం అయిన అబ్బాయిని పెళ్ళడ తానని చెప్పింది. అతనిది చిత్తూరు వద్ద ఒక మారు మూల గ్రామం పాలి టెక్నిక్ డిప్లొమా చదివి ఉద్యోగం కోసం ప్రయత్ని స్తున్నారు. వారి తల్లిదండ్రుల కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తుంటారు. వారిది మాది వేరు వేరు కులాలు. మా వారు తెలంగాణలో గెజిటెడ్ ఆఫీసరు. ఆ అబ్బాయి మాకు ఏ విధంగాను సరిపోడు. అయితే మా అమ్మాయి మొండిగా వాదిస్తోంది. ఈ దశలో ఆమె మనసు మార్చి, చదువుపై గురి కుదిరేలా చేయడానికి తగిన సలహా ఇవ్వండి. - సోదరి, హైదరాబాదు .

**జవాబు :** అమ్మా మీ అమ్మాయి సోషియల్ మీడియా వ్యసనానికి గురై వ్యామోహంతో తపిస్తోందని భావించాలి. ఆధునిక సమాజంలో కొందరు యువతీ యువకులు వ్యామోహాన్ని నియంత్రించుకోలేక ప్రవర్తనా లోపాలకు గురవుతుంటారు. దానికి అందమైన ప్రేమ ముసుగు వేస్తుంటారు. కొందరు తల్లి తండ్రులను ఎదిరించి పెళ్లి చేసుకోవడం, ప్రేమించిన వారితో వెళ్ళి పోవడం జరుగుతోంది. ఇలాంటి వారిలో ఎక్కువ మంది సమస్యల ఊబిలోకి నెట్టబడుతున్న సంఘటనలు వార్తలో చూస్తున్నాము. సహజంగా టీనేజి పిల్లల్లో లైంగిక కోర్కెలు కలుగుతుంటాయి. దీనికి హార్మోన్లు కారణంగా చెప్పవచ్చు. ఇది ప్రకృతి ధర్మం కూడ. అయితే ఎక్కువ శాతం మంది తమలో కలిగే కోర్కెలను నియంత్రించుకుని



లక్ష్యంపై దృష్టి పెడుతుంటారు. కుటుంబం సమాజం, ఆచారం, వ్యవహారం లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రవర్తిస్తుంటారు. అతి కొద్ది మందిలో హార్మోన్ల ప్రభావం ఎకునకవగా ఉంటుంది. దీనికి పరిసరాలు, పరిస్థితులు, సోషియల్ మీడియా తోడవడంతో నింత్రణ కోల్పోతాయి. విపరీత వ్యామో హానికి గురై దారి తప్పుతుం టారు. మీ అమ్మాయి కూడ అతి కొద్ది మంది జాబితాలో ఉందని భావించాలి. ఆమెలో వివేకం కల్పిస్తే వ్యామోహం తగ్గుతుంది. కాబట్టి సైకాల జిస్టును కలసి కౌన్సెలింగ్ ఇప్పించండి. అనవసర వాదనలు, మందలింపుల వల్ల పెద్ద ప్రయోజనం ఉండదు. సైకాలజిస్టు నెమనమదిగా ఆమె ప్రవర్తనలో మార్పు తీసుకుని వస్తారు. ఆయన సలహామేరకు మీరు కూడ జాగ్రత్తగా వ్యవహరించండి. □

వ్యథ



# బ్రేక్ కాని రికార్డులు

## వీటిని అధిగమించడం అసాధ్యం

### అద్భుతాలు చేసిన టీమిండియా స్టార్‌లు

**ఢిల్లీ:** క్రికెట్ చరిత్రలో రికార్డుల జాబితా చాలా పెద్దది. ఎన్నో రికార్డులు నమోదవుతూనే ఉన్నాయి. మరెన్నో బద్దలవుతున్నాయి. అయితే, కొన్ని మాత్రం ఎప్పటికీ బ్రేక్ కాకుండా అలానే ఉండిపోతున్నాయి. ఇది బద్దలు కొట్టడం అసాధ్యం అనిపిస్తోంది. ఇలాంటి వ్యక్తులను క్రికెట్‌లో అద్భుతాలుగా పేర్కొంటుంటారు. ఇలా ఎవరూ అధికమించలేని భారీ రికార్డులు కొట్టిన ప్లేయర్ల జాబితాలో టీమిండియా నుంచి ఐదుగురు ఆటగాళ్లు ఉన్నారు. వారిని గూర్చి తెలుసుకుంటే ఎంఎస్ ధోని కెప్టెన్ కూల్, ఫినిషర్ లేదా ఫాస్టెస్ట్ వికెట్ కీపర్ అని పిలుస్తుంటారు. క్రికెట్‌లో మహి సాధించిన విజయాలను ఎవరైనా లెక్కించవచ్చు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక స్టంపింగ్‌లు చేసిన ఆటగాడిగా ధోనీ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ కెరీర్‌లో స్టంపింగ్ ద్వారా 195 వికెట్లు పడగొట్టాడు. అలాగే లిటిల్ మాస్టర్‌గా ఫేమస్ అయిన సునీల్ గవాస్కర్ కూడా తన కెరీర్‌లో ఎన్నో రికార్డులు నెలకొల్పాడు. వాటిలో కొన్ని బద్దలు అయ్యాయి. కానీ, ఆ రికార్డును ఇంకా ఎవరూ సరిచేయలేకపోయారు. గవాస్కర్ టెస్టులో 4 ఇన్నింగ్స్‌ల్లోనూ డబుల్ సెంచరీలు సాధించిన ఘనత సాధించాడు. ఇప్పటి వరకు ఈ రికార్డును ఎవరూ పునరావృతం చేయలేకపోయారు. ఇక 60 ఏళ్ల క్రితం తన బౌలింగ్‌తో అద్భుతం చేసిన భారత బౌలర్. 1964లో బ్రిటిష్ వారి ముందు వరుసగా 21 మెయిడిన్ ఓవర్లు బౌలింగ్ చేసి అద్భుత రికార్డు సృష్టించాడు నాదకర్ణి. ఇది ఇప్పటికీ కొనసాగుతోంది. మరో ప్లేయర్ గాడ్ ఆఫ్ క్రికెట్ సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల గొప్ప రికార్డు గురించి అందరికీ తెలుసు. వన్డేల్లో సచిన్ సెంచరీల రికార్డును విరాట్ కోహ్లీ బద్దలు కొట్టాడు. అయితే, ఇప్పటి వరకు ఎవరూ 100 సెంచరీల సంఖ్యను అందుకోలేకపోయారు. కాగా ప్రస్తుత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను హిట్‌మ్యాన్ అని పిలుస్తుంటారు. రోహిత్ వన్డేల్లో ఎన్నో ఫీట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన రికార్డ్ ఒకటి ఉంది. మూడుసార్లు డబుల్ సెంచరీ చేసి రికార్డులు సృష్టించాడు. వన్డే ఇంటర్నేషనల్స్‌లో 264 పరుగులు చేసిన రోహిత్ రికార్డును ఇంకా ఎవరూ చేరుకోలేకపోయారు.

# ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో.. సత్తా చాటిన టీమిండియా ప్లేయర్లు



**ఢిల్లీ:** ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు సత్తా చాటారు. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఏకంగా 25 స్థానాలు మెరుగుపర్చుకుని తొలిసారి టాప్5లోకి చేరాడు. ఇంగ్లండ్ సిరీస్లో తొలి మూడు మ్యాచ్‌ల్లో 10 వికెట్లు తీసిన వరుణ్ 679 రేటింగ్ పాయింట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక వెటరన్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఈ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి ఎగబాకాడు. రషీద్ స్పిన్నర్ అకీల్ హుసేన్‌ను రెండోస్థానానికి దించి అగ్ర పీఠాన్ని అధిరోహించాడు. రషీద్ ఖాతాలో 718 రేటింగ్ పాయింట్లు ఉండగా, అకీల్ ఖాతాలో 707 పాయింట్లు ఉన్నాయి. అలాగే ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా గణనీయంగా తన ర్యాంక్‌ను మెరుగుపర్చుకున్నాడు. ఆర్చర్ 13 స్థానాలు ఎగబాకి 6వ స్థానానికి చేరాడు. భారత బౌలర్ అక్షర్ పటేల్ కూడా 5 స్థానాలు మెరుగుపర్చుకుని 11వ స్థానానికిచేరాడు. కాగా భారత్ నుంచి టాప్10లో వరుణ్ చక్రవర్తి (5), అర్షదీప్ సింగ్ (9), రవి భిష్ణోయ్ (10) ఉన్నారు. ఇంగ్లండ్ సిరీస్‌లో ఆశించి నంతగా రాణించ లేకపోయిన భిష్ణోయ్ 5 స్థానాలు కోల్పోయి ఐదో స్థానం నుంచి 10వ స్థానానికి పడిపోయాడు. ఇంగ్లండ్ మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడి భారత్‌ను గెలిపించిన తిలక్ ఈ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి ఎగబాకాడు. ఆసీస్ విధ్వంసకర ఆటగాడు ట్రవిస్ హెడ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. భారత్ నుంచి తిలక్‌తో పాటు, సూర్యకుమార్ యాదవ్ (4), యశస్వి జైస్వాల్ (9) టాప్10లో ఉన్నారు. ఇంగ్లండ్ సిరీస్‌లో తొలి మ్యాచ్లో చెలరేగిన అభిషేక్ శర్మ, ఆతర్వాత వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమైనప్పటికీ 59 స్థానాలు మెరుగుపర్చుకుని 40వ స్థానానికి చేరాడు. మరో భారత ఓపెనర్ సంజూ శాంసన్ వరుసగా మూడు వైఫల్యాల కారణంగా 12 స్థానాలు కోల్పోయి 29వ స్థానానికి పడిపోయాడు. ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే భారత ఆటగాడు హార్దిక్ పాండ్యా టాప్ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు.

ఆట



## క్రికెట్ చరిత్రలో అసాధారణ రనౌట్

**ఢిల్లీ:** క్రికెట్ చరిత్రలో ఓ విచిత్రమైన రనౌట్ నమోదైంది. సౌతాఫ్రికా అండర్19 జట్టుతో జరుగుతున్న అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఆటగాడు ఆర్యన్ సావంత్ అసాధారణ రీతిలో రనౌటయ్యాడు. మ్యాచ్ 3వ రోజు బుధవారం సావంత్ 11 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తూ జేసన్ రౌల్స్ వేసిన బంతిని స్లాగ్‌స్వీప్ చేశాడు. అయితే బంతి షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న జోరిచ్ వాన్ షాల్క్‌విక్ హెల్మెట్‌ను బలంగా తాకి, స్టంప్స్ పైకి తిరిగి వచ్చింది. ఆ సమయంలో సావంత్ క్రీజ్ బయట ఉన్నాడు. సెకెన్ల వ్యవధిలో జరిగిపోయిన ఈ తంతు చూసి కొందరు దక్షిణాఫ్రికా ఆటగాళ్లు రనౌట్‌కు అప్పీల్ చేయగా, మరి కొందరు బంతి హెల్మెట్‌కు తాకి గాయపడిన జోరిచ్‌ను పరామర్శించే పనిలో పడ్డారు. దక్షిణాఫ్రికా ఫీల్డర్ల అప్పీల్‌తో ఔటయ్యానన్న విషయాన్ని గ్రహించిన సావంత్ మెల్లగా పెవిలియన్ బాట పట్టగా, బంతి బలంగా తాకడంతో జోరిచ్ మైదానంలో అపస్మారక స్థితిలో పడిపోయాడు. గాయపడిన అతడిని హుటాహుటిన అసుపత్రికి తరలించారు. జోరిచ్‌కు ఎలాంటి అపాయం కలగలేదని తదనంతరం దకిణాఫ్రికా మేనేజ్మెంట్ వెల్లడించింది. కాగా ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌ను ఇంగ్లండ్ కొనసాగించింది. మూడోరోజు ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేసింది. ఇంగ్లండ్ ప్రస్తుతం 255 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో థామస్ ర్యూ (71) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అంతకు ముందు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్‌సలో 299 పరుగలకు ఆలౌట్ అయింది. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 319 పరుగులు చేసింది.

# సహజ, రష్మిక శుభారంభం

## వైదేహి, వైష్టవి, అంకిత, ప్రాంజల నిష్క్రమణ

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ 75 మహిళల టోర్నమెంట్లో భారత్ నంబర్ వన్, యామలపల్లి సహజ, భారత్ మూడో ర్యాంకర్, భమిడిపాటి శ్రీవల్లి రష్మిక శుభారంభం చేశారు. పూణేలో జరిగిన సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో సహజ 6-7 (4/7), 6-1, 6-3తో జపాన్‌కు చెందిన నహోసాటోపైన, శ్రీవల్లి రష్మిక 6-1, 6-2తో అలానా అమెరికాకు చెందిన స్మిత్‌పై గెలిచారు. క్వాలిఫయర్ నహోసాటోతో 2 గంటల 35 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో సహజ తొలి సెట్‌ను టైబ్రేక్‌లో కోల్పోయింది. తొలి సెట్ చేజార్చుకున్నా ఆందోళన చెందకుండా సంయమనంతో ఆడి పుంజుకుంది. ఆ తర్వాత కేవలం 4గేములు కోల్పోయిరెండు సెట్లు నెగ్గి విజయాన్ని ఖరా రు చేసుకుంది.



అలా నా స్మిత్‌తో 80 నిమి షాల్లో ముగిసిన మ్యా చ్‌లో రష్మిక కేవలం మూడు గేములు మాత్రమే చేజార్చుకుంది. భారత్‌కే చెందిన వైదేహి, వైష్ణవి, అంకిత రైనా తొలి రౌండ్లోనే నిష్క్రమించారు. వైదేహి 3-6, 3-6తో రష్యాకు చెందిన తాతియానా ప్రొజోరోవా చేతిలో, వైష్ణవి 3-6, 4-6తో చైనాకు చెందిన ఫాన్‌గ్రాన్ టియాన్ చేతిలో, అంకిత రైనా 7-6 (8/6), 4-6, 3-6తో రష్యాకు చెందిన ఎలీనా ప్రిదాన్కినా చేతిలో ఓడిపోయారు. ఇకడబుల్స్ తొలి రౌండ్లో రష్మిక-వైదేహి ద్వయం 2-6, 1-6తో రష్యాకు చెందిన మరియా కొజిరెవా-ఇరీనా శ్యామనోవిచ్ జోడీ చేతిలో ఓడిపోయింది. మరో ప్లేయర్ యడ్లపల్లి ప్రాంజలకు నిరాశ ఎదురైంది. క్వాలిఫయింగ్ సింగిల్స్ తొలిరౌండ్‌లో ప్రాంజల4-6, 4-6తో జపాన్‌కు చెందిన నహోసాటో చేతిలో ఓడిపోయింది. డబుల్స్ మెయిన్ డ్రా తొలిరౌండ్‌లో ప్రాంజల-జీల్‌దేశాయ్ 2-6,4-6తో దయానా మర్సినెకెవికా (లాత్వియా)-నహో సాటో (జపాన్) జంట చేతిలో పరాజయం పాలైంది.

# మహిళల అండర్19 వరల్డ్ కప్‌లో.. శ్రీలంక హ్యాట్రిక్



## అయినా లంకకు సెమీస్ ఆశలు గల్లంతు

**ఢిల్లీ:** ఐసీసీ అండర్19 మహిళల టీ20 వరల్డ్ కప్ 2025 చివరి సూపర్ సిక్స్ మ్యా చ్‌లో శ్రీలంక ఆస్ట్రేలియాకు షాకిచ్చింది. ఈ మెగా టోర్నీలో ఓటమి ఎరుగని ఆసీస్‌కు శ్రీలంక ఓటమి రుచి చూపించింది. మలేసియాలోని బంగి వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక ఆసీస్‌పై 12 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 99 పరుగులు చేసింది. లంక ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు సంజన కవిండి (19), సుముదు నిసంసల (18), కెప్టెన్ మనుడి ననయక్కార (15), హిరుని హన్సిక (14) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోర్ల కేపరిమితమయ్యారు. ఆసీస్ బౌలర్లలో లిల్లీ బాస్సింగ్‌వైత్ అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు పడగొట్టింది. హస్రత్స గిల్, టెగాన్ విలియమ్సన్ కూడా పొదుపుగా బౌలింగ్ చేసి చెరి 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా లంక బౌలర్ల మూకుమ్మడిగా అటాక్ చేయడంతో ఒక్కో పరుగు చేసేందుకు నానా ఇబ్బందులు పడింది. చమోది ప్రబోద, ప్రముది మెత్సర, అసేని తలగుణే తలో 2 వికెట్లు తీయడంతో పాటు, అత్యంత పొదుపుగా బౌలింగ్ చేశారు. లిమాంస తిలకరత్న ఓ వికెట్ పడగొట్టింది. లంక బౌలర్ల ధాటికి ఆస్ట్రేలియా 20 ఓవర్లు బ్యాటింగ్ చేసి కూడా 8 వికెట్ల నష్టానికి 87 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో బే (27) టాప్ స్కోరర్‌గా నిలువగా, మెక్కియోన్ (10), కెప్టెన్ హ్యామిల్టన్ (10), వికెట్ కీపర్ గ్రేస్ లయన్స్ (10) రెండంకెల స్కోర్లు చేశారు. కాగా ఈ మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండానే ఆసీస్ ఇదివరకే సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది. మరోవైపు శ్రీలంక సైతం ఈ ట ర్నీలో అద్భుతంగా రాణించినప్పటికీ, ఆ జట్టుకు అదృష్టం కలిసిరాలేదు. గ్రూప్ దశలో శ్రీలంక, మలేసియా, వెస్టిండీస్ జట్లపై విజయాలు సాధించినప్పటికీ, భారత్ చేతిలో ఘోరంగా ఓడి సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఆతర్వాత సూపర్6లో తప్పక గెలుస్తుందనుకున్న మ్యాచ్‌కు వరుణుడు అడ్డుతగిలాడు.

# కొత్త బడ్జెట్‌లో టాక్స్ శ్లాబ్‌ల సడలింపులు!

**న్యూఢిల్లీ, జనవరి 29:** మోడీ 3.0 ప్రభుత్వం తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌ను మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ ముందుకు తీసుకురానుంది. దీనిలో ఏదోరకంగా ఊరట లభిస్తుందని వేతనజీవి ఆశగా ఎదురు చూస్తున్నాడు. సంకీర్ణ ప్రభుత్వం కావడం, కీలక భాగస్వామి జెడియు పాలించే బీహార్‌లో ఎన్నికలు ఈ యేడాదే ఉండడంతో కచ్చితంగా ప్రజాకర్షక నిర్ణయాలు ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది ప్రజలను దీనివైపు మళ్లించే యత్నం జరగొచ్చన్న అంచనాలున్నాయి. ఈ క్రమంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను పెంచే అవకాశాలున్నాయి. కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని 2020-21లో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత దీనిలో చాలా మార్పులు చేర్పులు చేసి పన్ను చెల్లింపుదారులకు ఆకర్షించేలా చేశారు. 2024 బడ్జెట్‌లో స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.50వేల నుంచి రూ.75వేలకు పెంచారు. జాతీయ పింఛన్ స్కీమ్ లబ్ధిలను కూడా కల్పించారు. పాత పన్ను విధానంలో మాత్రం ఇది రూ.50వేలు గానే ఉంది. వేతన ఆదాయంపై పన్ను విధించడానికి ముందు స్టాండర్డ్ డిడక్షన్ మొత్తాన్ని తీసేస్తారు. దీంతో పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం తగ్గుతుంది. స్వల్ప మొత్తంతో అధిక ట్యాక్స్ శ్లాబ్‌లో చేరేవారికి ఇది బాగా ఉపయోగ పడుతుంది. 1974లో తొలిసారి ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 16 కింద దీనిని తొలి సారి పరిచయం చేశారు. పన్ను సంక్లిష్టతల ను తగ్గించి సరళతరం చేయడం దీని ఉద్దేశం. ఉద్యోగి ఆఫీసుకు వెళ్లి వచ్చేందుకు అయ్యే రవాణా ఖర్చులు, ఆరోగ్య వైద్య ఖర్చులను వారికి తిరిగి ఇవ్వడం కూడా దీనిలో మరోకోణం. కానీ 2005లో దీనిని పూర్తిగా తొలగించారు. దాదాపు దశబ్దానికి పైగా ఎటువంటి పన్ను లబ్ధి ఇవ్వలేదు. తిరిగి 2018లో రూ.40వేల స్టాండర్డ్ డిడక్షన్‌తో దీనిని ప్రవేశపెట్టారు. ప్రయాణ ఖర్చులు కింద రూ.19,200, మెడి కల్ రీఎంబర్స్ మెంట్ రూ.15 వేల నుంచి తొలగించారు. ఇక 2019లో తాత్కా లిక బడ్జెట్‌లో రూ.50 వేలకు పెంచారు. 2023లో దీనికి కొత్త పన్ను విధానంలోకి కూడా తీసుకొచ్చారు. ఆ తర్వాత యేడాదే దానిలో రూ.75 వేలకు పెంచారు. పాత విధానంలో మారలేదు.




# వాణిజ్యం

## అదానీ గ్రీన్ ఒప్పందంపై శ్రీలంక పునఃసమీక్ష

**ముంబై, జనవరి 29:** అదానీ గ్రీన్ ఎనర్జీతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని పున:సమీక్షించే యోచనలో ఉన్నట్లు శ్రీలంక ప్రభుత్వం ప్రకటించింది. 484 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు కోసం కిలోవాట్‌కు 8.2 యుఎస్ సెంట్ల చొప్పున గతంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఈ విద్యుత్ ధరను యూనిట్‌కు 6 సెంట్ల దిగువకు తీసుకురావాలి కొత్త యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. స్థానిక బిడ్డర్లు తక్కువ యూనిట్ ధరలకు ఆఫర్ చేయడం, 20 యేళ్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని అధిక రేటుకు కుదుర్చుకోవాలని గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విమర్శలకు దారితీసింది. అధ్యక్షుడు నురా కుమార దిస్సానాయకే నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం వారి ప్రస్తుత ప్రాధాన్యతలు, ఇంధన విధానాలకు అనుగుణంగా నిబంధనలను సమీక్షించాలని నిర్ణయించింది. అయితే అదానీ గ్రూప్, శ్రీలంక ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరి ప్రాజెక్ట్‌ను కొనసాగిస్తున్నట్లు ప్రకటన రావాల్సి ఉంది. మే 2024లో ఆమోదించిన టారిఫ్‌ను పున:సమీక్షించాలని శ్రీలంక కేబినెట్ తీసుకున్న నిర్ణయం ప్రామాణిక సమీక్షా ప్రక్రియలో భాగమని అధికారులు తెలిపారు. ప్రభుత్వం నియమించిన కమిటీ మొత్తం ప్రాజెక్టును సమీక్షించనుంది. అదానీ




గ్రూప్ శ్రీలంక గ్రీన్ ఎనర్జీ రంగంలో ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా చూడటానికి పునరాలోచనలో ఉన్నట్లు పేర్కొంది. శ్రీలంకలో పునరుత్పాదక ఇంధనం, ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి కంపెనీ సిద్ధంగా ఉందని తెలిపింది.

## పసిడిపై దిగుమతి సుంకాలు పెంచొద్దు!

**న్యూఢిల్లీ, జనవరి 29:** భారతీయులకు పసిడికి మధ్య సంబంధం విడదీయలేనిదని మనందరికీ తెలిసిందే. గత బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశంలోని పసిడి ప్రియుల కోసం పెద్ద ప్రకటన చేశారు. ఆ సమయంలో బంగారంపై ఉన్న దిగుమతి సుంకాన్ని ఏకంగా 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించిన విషయం విదితమే. వాస్తవానికి ఈ తగ్గింపు బంగారానికి డిమాండ్ పెంచేసింది. కొందరు తమ పెట్టుబడి అవసరాల కోసం బిస్కెట్లు, బార్లను కొనుగోలు చేస్తుండగా, చాలా మంది శుభకార్యాలు, ఇతర అవసరాల కోసం ఆభరణాల రూపంలో గోల్డ్ కూడబెట్టుకుంటున్నారు. ఈ క్రమంలో భారీగా దిగుమతులు పెరగడంతో మళ్లీ సుంకాలు పెంచుతారనే భయాలు తిరిగి మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలను కనిపెడుతూ ఉండే వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ రాబోయే బడ్జెట్‌లో బంగారంపై దిగుమతి సుంకాన్ని పెంచవద్దని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దిగుమతులపై పన్ను పెంపు ప్రతికూల ప్రభావాన్ని చూపి గోల్డ్ పరిశ్రమతో పాటు ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తుందని హెచ్చరించింది. వాస్తవానికి గత బడ్జెట్ సమయంలో దిగుమతులపై పన్నును భారీగా తగ్గించడం సానుకూల ప్రభావాన్నే చూపించిందని డబ్ల్యుజిసి ప్రాంతీయ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సచిన్ జైన్ పేర్కొన్నారు. వాస్తవానికి భారత జిడిపిలో బంగారు ఆభరణాల పరిశ్రమ 1.3 శాతం వాటాను కలిగి ఉంది. దేశంలో ఈ పరిశ్రమ దాదాపు 20-30 లక్షల మందికి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తోంది. జులైలో పన్ను తగ్గింపులు అధికారికంగా దిగుమతి చేసుకునే బంగారాన్ని భారీగానే పెంచింది. ఇది పరిశ్రమలో పారదర్శకతను పెంచుతుందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ పేర్కొంది. ఇది భారతదేశ ఆర్థిక వృద్ధి, శ్రేయస్సుకు గణనీయంగా దోహదపడుతుందని జైన్ పేర్కొన్నారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదేబాటలో పయనించాయి. ఇన్ఫోసిస్, జొమాటో, టిసిఎస్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీనికి తోడు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో పన్ను మినహాయింపు ఉంటుందనే అంచనాలు పెరగడంతో సూచీలు రాణించాయి. కనిష్టాల వద్ద ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగడం, ఐటి, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్లతో సూచీలు లాభాల బాటపట్టాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు మార్కెట్ల ర్యాలీకి ప్రధాన కారణమని విశ్లేషకుల అంచనా వేస్తున్నారు. అమెరికా ఫెడ్ రిజర్వ్ సమావేశం నేపథ్యంలో అక్కడి విధానపరమైన నిర్ణయాల కోసం ఇన్వెస్టర్లు ఎదురుచూస్తున్నారు. మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నప్పటికీ విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయాల పర్వం కొనసాగుతున్నందున కాస్త అప్రమత్తంగా ఉండాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. చివరికి సెన్సెక్స్ 631 పాయింట్లు పెరిగి 76,532 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 205 పాయింట్లు లాభపడి 23,163 పాయింట్ల వద్ద నిలిచింది. జొమాటో, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎంఅండ్ఎం, బజాజ్ ఫైనాన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకీ, ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## ఐదేళ్లలో రూ.1.73 లక్షల కోట్ల ఫ్రాడ్ క్లెయిమ్‌లు

**న్యూఢిల్లీ, జనవరి 29:** మోసపూరిత క్లెయిమ్‌ల వల్ల బీమా పరిశ్రమకు యేటా కోట్ల రూపాయలు నష్టం వాటిల్లుతుంది. ఈ సమస్యను నిత్యం ప్రత్యేక యంత్రాంగాల ద్వారా పర్యవేక్షిస్తున్నా, ఫ్రాడ్ క్లెయిమ్‌ల సంఖ్య పెరుగుతూనే ఉంది. గత ఐదేళ్లలో మొత్తం బీమా పరిశ్రమలో సుమారు 3.01 లక్షల మోసపూరిత కేసులను గుర్తించారు. వీటి విలువ రూ.1.73 లక్షల కోట్లని తేలింది. భారతీయ జనరల్ ఇన్సూరెన్స్ పరిశ్రమ ఈ మోసాల వల్ల యేటా సుమారు రూ.30వేల కోట్లు నష్టపోతున్నట్లు పరిశోధనలు చెబుతున్నాయి. బీమా సంస్థలు భారీ లాభాలను ఆర్జిస్తున్నాయని కొందరి అభిప్రాయం. ఇవి కేవలం లాభాల కోసమే ఉన్నాయని చాలా మంది అనుకుంటున్నారు. అయితే బీమా కంపెనీలకు లాభాలు వచ్చినా భవిష్యత్తులో క్లెయిమ్‌లకు భారీగానే చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు జనరల్ ఇన్సూరెన్స్ పరిశ్రమ సగటు క్లెయిమ్ నిష్పత్తి 80శాతం కంటే ఎక్కువ. కంపెనీల రాబడితో లెక్కిస్తే క్లెయిమ్ నిష్పత్తి 115శాతం వద్ద ఉంది. అంటే ప్రీమియంల ద్వారా సమకూరిన ప్రతి రూ.100కు పరిశ్రమ రూ.115 చెల్లిస్తుంది. సరళంగా చెప్పాలంటే బీమా సంస్థలు క్లెయిమ్ చెల్లింపులు, నిర్వహణ ఖర్చులపై డబ్బును కోల్పోతున్నాయి. ప్రత్యక్షంగా 10 లక్షల మందికి, పరోక్షంగా 50 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న బీమా పరిశ్రమ జీవనోపాధికి తోడ్పడుతోంది. ఈ పరిశ్రమలో లాభాపేక్ష లేదని చెప్పలేం. కానీ అదే సమయంలో కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. బ్రోకర్లు, టిపిఎలు, ఇన్సూరెన్స్ రంగంలోని నిపుణులు ఈ పరిశ్రమ విలువను పెంచుతూ ఆర్థిక, ఉపాధి వృద్ధికి మూలస్తంభంగా నిలుస్తున్నారు.




## 11% ప్రీమియంతో డెంటా వాటర్ లిస్టింగ్

**ముంబై, జనవరి 29:** ఐటిసి హోటళ్ల వ్యాపారమైన ఐటిసి హోటల్స్ లిమిటెడ్ షేర్లు బుధవారం స్టాక్ఎక్ఛేంజీల్లో లిస్టఅయ్యాయి. బిఎస్ఇలో రూ.188 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.180 వద్ద అరంగేట్రం చేశాయి. వేర్వేరు వ్యాపార కార్యకలాపాల్లో నిమగ్నమైన ఐటిసి లిమిటెడ్, ఆతిథ్య వ్యాపారాన్ని విడదీసి, 'ఐటిసి



హోటల్స్' పేరుతో పూర్తిస్థాయి అనుబంధ సంస్థగా నిర్వహించాలని గతేడాదిలోనే ప్రకటించింది. ప్రతీ 10 ఐటిసి షేర్లకు ఒక ఐటిసి హోటల్స్ షేర్‌ను కేటాయించింది. బుధ వారం ఆ షేర్లు స్టాక్‌మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. కొత్త సంస్థలో ఐటిసికి సుమారు 40శాతం వాటా ఉంటుందని, మిగతా 60శాతం వాటా కంపెనీ వాటాదార్ల వద్ద ఉంటుంది. వాటర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్ కంపెనీ డెంటా వాటర్ షేర్లు బుధవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. సబ్‌స్క్రిప్షన్‌లో మంచి ఆదరణ సొంతం చేసుకున్న ఈ కంపెనీ షేర్లు స్వలనప లాభంతో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర రూ.294తోపోలిస్తే రూ.10.54శాతం ప్రీమియంతో ఎన్ఎస్ఇ లో రూ.325 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఇక బిఎస్ఇలో 12.24శాతం ప్రీమియంతో రూ.330 వద్ద లిస్టయ్యాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.